ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

30-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 181 పేజీలు: 10+4 వెల: 6.50

కోచింగ్ సెంటర్లలో అంతా నరకమే 5లో
లోక్‌సభలో బిజెపి విప్‌గా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి 7లో

## నేడు రెండో విడత
# రుణ మాఫీ



### రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షల దాకా..
### అసెంబ్లీ ఆవరణలో ప్రారంభించనున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై29:** రెండో విడత రుణమాఫీ మంగళవారంనాడు ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. రూ.లక్షన్నర వరకు రుణాల మాఫీని అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరుకానున్నారు. రెండో విడతలో సుమారు 7లక్షల మంది రైతులకు దాదాపు రూ.7వేల కోట్ల రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధం చేసింది. మూడు విడతల్లో రుణమాఫీ పూర్తి చేసేలా ప్రభుత్వం ప్రణాళిక చేసింది. ఈనెల 19న మొదటి విడత ప్రారంభించింది. మొదటి విడతలో సుమారు 10.83లక్షల కుటుంబాలకు చెందిన 11.50 లక్షల ఖాతాల్లో రూ.6వేల కోట్లు జమ చేయడం ప్రారంభించారు. ఆధార్ నంబర్,ఇతర వివరాలు సరిగ్గా లేకపోవడం వంటి కారణాలతో సుమారు 17వేల మందికి రుణమాఫీ డబ్బులు జమ కాలేదు. >>2

## పదవుల కోసం మీరు బాబు, వైఎస్సార్ వద్ద
# ఊడిగం చేయలేదా?

బిఆర్ఎస్ నేతలు అబద్ధాలు మానేదాకా నేను నిజాలు చెప్పడం మానను..
అసెంబ్లీలో సిఎం రేవంత్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం
జైలుకు పంపినా భయపడలేదన్న సిఎం
మీరు సంచులు మోస్తున్నప్పుడు నేను ఇక్కడే ఉన్నానన్న జగదీశ్‌రెడ్డి
సభలో అరుపులు.. నిరసనలు



**హైదరాబాద్, జులై 29,ప్రభాతవార్త:** 'మంత్రి పదవుల ఇస్తే చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలకు ఊడిగం చేసింది మీరు కాదా? టిడిపిలో ఉండి కూడా తెలంగాణకు జరిగిన అన్యాయంపై మాట్లాడినాను గత పభుత్వం తనను జైలుకు పంపినా భయపడలేదని నిటారుగా నిలబడి కొట్లాడాను, ఇప్పటికైనా బిఆర్ఎస్ నేతలు అబద్దాలు మానకపోతే నేను నిజాలు చెప్పడం మానేయను అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై విరుచుకపడ్డారు. సోమవారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జగదీశ్‌రెడ్డితో వాగ్వాదంకు దిగారు. బాబు పక్కన చేరి 610జివో అవసరం లేదు అన్నది మీ నాయకుడు కాదా ? అని రేవంత్ ప్రశ్నించారు. పోతిరెడ్డి పాడు పొక్కపెంచినప్పుడు వైఎస్ కేబినెట్‌లో >>2

## 'ఢిల్లీ కోచింగ్' ఘటనలో
# ఐదుగురి అరెస్టు
### 13 సెంటర్లు మూసివేత

**న్యూఢిల్లీ, జులై 29:** సెంట్రల్ ఢిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్ ఐఎఎస్ స్టడీ సెంటర్‌లో వరదనీరు పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటనపై కేంద్రం సోమవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై




సమగ్ర విచారణకు ఒక కమిటీని కేంద్ర హోం శాఖ నియమించింది. ఈ ఘటనకు సంబంధించిన అయిదుగురు నిందితులను అరెస్టు చేసింది. కోర్టు వారికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. రావూస్ కోచింగ్ సెంటర్ నిర్లక్ష్యం ముగ్గురు విద్యార్థులను బలి తీసుకుంది. త తర్వాత కళ్లు తెరిచిన అధికారులు మిగతా కోచింగ్ సెంటర్లలో తనిఖీలు చేపట్టారు. పాత రాజిందర్‌నగర్ వద్ద సెంటర్లను పరిశీలించారు. 13 కోచింగ్ సెంటర్లు భద్రతా ప్రమాణాలు >>2



# అసెంబ్లీలో చర్చకు
# జిఎస్టీ స్కాం

## సిఐడి దర్యాప్తు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన వాణిజ్య పన్నుల శాఖలో 1400 కోట్ల రూపాయల జీఎస్‌టి స్కాంకు సంబంధించిన కేసును సిఐడికి బదిలీ చేస్తూ సర్కారు సోమవారం రాత్రి ఆదేశాలు జారీ చేసింది. వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ రవి కానూరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గత శుక్రవారం నాడు హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు ఐపిసి 406, 409, 120 (బి), ఐటి చట్టం కింద కేసు నమోదు చేయడం తెలిసిందే. ఇందులో మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరాంప్రసాద్, సంగారెడ్డి జిల్లా కందిలో గల హైదరాబాద్ ఐఐటిలో అసిస్టంట్ ప్రొఫెసర్‌గా వున్న శోభన్ బాబు సహా మరికొందరు నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఎ5గా మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ వుండడంతో >>2

### ఎ-5గా మాజీ సిఎస్ సోమేశ్ కుమార్
### రూ. 1400 కోట్ల కుంభకోణంపై అసెంబ్లీలో చర్చకు నిర్ణయం
### వాణిజ్య పన్నుల అదనపు కమిషనర్ విశేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరాం ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు సహా ఈ స్కాంలో మరికొందరు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలో వెలుగుచూసిన 1400 కోట్ల రూపాయల జీఎస్‌టి స్కాంపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని సర్కారు నిర్ణయించింది. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలోనే దీని గురించి చర్చించేందుకు సర్కారు నిర్ణయించగా ఈలోపే దీనిపై పోలీసుల విచారణ ఓ కొ లిక్కి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ కేసులో నిందితుల కుట్రలపై సిసిఎస్ పోలీసులకు కీలక ఆధారాలు లభించినట్లు సమాచారం. ఈ గోల్‌మాల్ వ్యవహారంలో మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ ఐదవ నిందితుడుగా వుండగా ఆయనతో పాటు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు, ఐఐటి హైదరాబాద్‌కు చెందిన అసిస్టంట్ ప్రొఫెసర్ సహా ఇంకొందరు నిందితులుగా వుండగా వీరిలో కొందరిని త్వరలోనే సిసిఎస్ పోలీసులు అరెస్టు చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలో రట్టయిన 1400 కోట్ల రూపాయల జీఎస్‌టి కుంభకోణంపై సిసిఎస్ పోలీసుల విచారణ వేగం పుంజుకుంది. నిబంధనల మేరకు సర్కారుకు రావాలసిన జీఎస్‌టి నిధుల్లో 1400 కోట్ల రూపాయలు పక్కదారి పట్టినట్లు వాణిజ్య శాఖ అంతర్గత పరిశీలనలో తేలిన సంగతి తెలిసిందే. ఇలా జరగడం వెనుక మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌తో పాటు వాణిజ్య పన్నుల >>2



సోమవారం శ్రీశైలం గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

## శ్రీశైలం 3 గేట్లు ఎత్తివేత
### భారీ వరదలతో 10 అడుగుల మేర గేట్లు ఎత్తి నీటి విడుదల
### పరీవాహక ప్రాంతంలో అప్రమత్తం చేసిన అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 29 ప్రభాతవార్త:** శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తింది. గతరెండు మూడు రోజులుగా 4లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు చేరడంతో డ్యామ్ నిండుకుండలా మారింది. దీంతో సోమవారం ఎట్టకేలకు శ్రీశైలం గేట్లుఎత్తి అధికారులు దిగువకు నీటినివిడుదల చేశారు. కర్నూలు చీఫ్ ఇంజనీర్ కబీర్‌భాష నేతృత్వంలో డ్యామ్ అధికారులు మూడు గేట్లు పది అడుగుల మేరఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఒక్కో గేటు నుంచి 27వేల క్యూసెక్కుల నీరు విడుదల అవుతున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా 6,7,8 గేట్ల ద్వారా 81 వేల క్యూసెక్కుల వరదను దిగువన నాగార్జునసాగర్‌కు విడుదల చేశారు. డ్యామ్ గేట్లు ఎత్తడంతో పరివాహక ప్రాంత ప్రజలను మత్స్యకారులను అధికార యంత్రాంగం అప్రమత్తం చేసింది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేసింది.



సోమవారం తమిళ రచయిత్రి శివశంకరికి సినారె అవార్డు ప్రదానం చేసిన సిఎం రేవంత్

### సినారె తెలుగు జాతికే గర్వకారణం
7లో

## సీతక్క X కౌశిక్‌రెడ్డి
# సభలో వాగ్వాదం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై29:** ఆటో డ్రైవర్ల సంక్షేమం గురించి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్... తాజా బడ్జెట్‌లో డబ్బులు కేటాయించలేదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆక్షేపించారు. బడ్జెట్‌పై చర్చలో భాగంగా అసెంబ్లీలో కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ... మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో ఇబ్బందులు వస్తున్నాయని,బస్సుల సంఖ్య పెంచాలని కోరారు. ఈ వ్యాఖ్యలతో విభేధించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క.. బిఆర్ఎస్ నేతలు ఓవైపు బస్సులు పెంచాలంటూనే... మరోవైపు ఆటో డ్రైవర్లపై మొసలి కన్నీరు కారుస్తున్నాని మండిపడ్డారు. ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టే రాజకీయం చేయొద్దని హితవు పలికారు. ఈ క్రమంలో మంత్రి సీతక్కకు ఏమీ తెలియదని, ఆమెకు నాలెడ్జ్ లేదన్న కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు >>2

## శాంతి భద్రతల్లో రేవంత్
# సర్కార్ విఫలం
### రోజూ మూడు హత్యలు
### అమాయకులపై లాఠీ జులుం
### అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఒవైసి



**హైదరాబాద్,జులై 29,ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధానిలో హైదరాబాద్‌లో శాంత్రిభద్రతలు పూర్తిగా విఫలమైనాయి. రోజుకు మూడు హత్యలు, దోపిడిలు అత్యాచారాలు నిరాటంకగా కొనసాగుతున్నాయని శాసనసభ పద్దులపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఎంఐఎం శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసి ఆవేదన వ్యక్తంచేశారు.కాచిగూడలో గంజాయి సేవించి బాలికపై అత్యాచారం చేసిన సంఘటనను ఉదహరించారు. ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థ పూర్తిగా మారిపోయిందని అమాయకులపై లాఠీలను ఝుళిపిస్తున్నారని ఫలితంగా పదిగంటలలోపే వ్యాపారాలు,హోటళ్ళు మూసివేస్తున్నారని దీనితో సాఫ్టవేర్ ఉద్యోగులకు రాత్రి పూట తినడానికి కూడా దొరకడంలేదని అంతేకాదు వారిపై కూడా పోలీసులు లాఠీలు ప్రయోగిస్తున్నారని ఇలాగే కొనసాగితే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పోతుందని ఆయన దుయ్యబట్టారు. అత్యవసర పరిస్థితుల్లో రాత్రి సమయాల్లో ఆసుపత్రులకు వెళ్తుతున్నవారిపై ,ఐటి ఉద్యోగలపై కనిపించిన ప్రతివారిపై లాఠీలతో కొడుతున్నారు,. హైదరాబాద్‌లో పోలీసులు రాత్రిపూట డ్యూటీలుచేసి పగటిపూట పండుకుంటున్నారని దీనితో పగటిపూట హత్యలు పెరిగాయని అక్బరోద్దిన్ ఓవైసి అన్నారు. క్రిమినల్స్‌ను మాత్రం పట్టుకోవడం లేదు, శిక్షించడంలేదు. గంజాయి,డ్రగ్స్ సట్టా నియంత్రించడని ఆయన కోరారు. గంజాయి,డ్రగ్స్ సరఫరాచేసే వారు పోలీసులకు తెలుసు వారు తలుసుకుంటే వాటిని పూర్తిగా కట్టడి చేయగలరు అని అక్బరుద్దీన్ అన్నారు. ఇలాగే పోలీసులు సామాన్యులపై జులుం ప్రదర్శిస్తే కోర్టులన నేను ప్రతిపక్షనేత హరీశ్‌రావుతో కలిసి ప్రజా ప్రయోజన వాజ్యం వేస్తామని హెచ్చరించారు.హైదరాబాద్‌లో జలవాయు కాలుష్యం ఢిల్లీ ముంబాయి తరహాలో ఇటీవల బాగా పెరిగిందని ఇటీవలే డయోరియా వంటి వ్యాధులు పెరిగి వాంతులు విరోచనాలుతో అనారోగ్యంకు గురవడమే కాకుండా ఒకటి రెండు రోజుల్లోనే కిడ్నీలు పాడై డయాలసిస్ చేయాల్సినపరిస్థితి తలెత్తుతుందని అన్నారు.లా అండ్ ఆర్డర్ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై >>2



## అవార్డు, రిజిస్ట్రేషన్,
# లీజు ఒప్పందాలు రద్దు
### ఎమ్మార్ ప్రాజెక్టు భూసేకరణపై హైకోర్టు కీలక తీర్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై29:** అవార్డు నోటీసు ఇవ్వకుండా అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా ప్రభుత్వం ఇద్దరు రైతులకు చెందిన భూమిని ఎమ్మార్ ప్రాపర్టీస్‌కు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. ఎమ్మార్ ప్రాజెక్టు భూసేకరణ వ్యవహారంలో అధికారులు అనుసరించిన తీరును సోమవారంనాడు హైకోర్టు వ్యతిరేకించింది. అవార్డు నోటీసు ఇవ్వకుండా అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం ఇద్దరు రైతులకు చెందిన భూమిని ఎమ్మార్ ప్రాపర్టీస్‌కు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం నానక్‌రాంగూడలోని సర్వే నెం.48,49లలో ఇద్దరు రైతులకు చెందిన సుమారు 14 ఎకరాలకు సంబంధించిన ప్రభుత్వం జారీ చేసిన అవార్డును,రిజిస్ట్రేషన్,లీజు ఒప్పందాలను రద్దు చేసింది. అవార్డు విచారణ తిరిగి జరిపి వారి అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని అవార్డును ప్రకటించాలని ఆదేశించింది. నానక్‌రాంగూడ గ్రామంలో సర్వే 49,48లలో 14 ఎకరాల భూమిని చట్టవిరుద్ధంగా తీసుకొని,ఎమ్మార్‌కు,ట్రాన్స్‌కోకు చేసిన లీజు రిజిస్ట్రేషన్, ఒప్పందాలను సవాలు చేస్తూ సదానందం,సూరారం ప్రతాప్‌రెడ్డిలు >>2

# ప్రమాద లోగిళ్లు వర్సిటీ హాస్టళ్లు!

### కెయులో ఫ్యాన్ ఊడిపడి 12 కుట్లుపడిన గాయం
### నాణ్యతలేని ఆహారం
### కిటికీలకు అద్దాలు లేని గదులు
### విద్యార్థినుల హాస్టళ్లలోనూ కరవైన సౌకర్యాలు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య కోసం విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశారు. యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అందిస్తున్నప్పటికీ.. వాటిలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను మాత్రం పూర్తిస్థాయిలో కల్పించలేకపోతున్నారు. చివరికి విద్యార్థులకి నాణ్యమైన భోజనాన్ని సైతం అందించడం లేదంటూ రాష్ట్రంలోని పలు యూనివర్సిటీల్లో విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న సంఘటనలను చూస్తున్నాము. కొన్ని యూనివర్సిటీల్లో అయితే హాస్టల్స్‌లో కనీస సౌకర్యాలను సైతం కల్పించడం లేదంటూ విద్యార్థులు ధర్నాలు చేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలోని మహిళా హాస్టల్‌లోని విద్యార్థినులకి రక్షణ కల్పించడంలో విఫలవుతున్న పరిస్థితులు బయటికొస్తున్నాయి. రాష్ట్రంలో విద్యా శాఖ పరిధిలో 12విశ్వవిద్యాలయాలు కొనసాగుతున్నాయి. ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, మహాత్మాగాంధీ, పాలమూరు, తెలంగాణ, జేఎన్‌టీయూ, జేఎన్ఏఎఫ్ఏయూ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్‌యూనివర్సిటీ, ఆర్‌జీయూకేటీ ఉన్నాయి. ఈ యూనివర్సిటీల్లో సాంప్రదాయక డిగ్రీ కోర్సులతోపాటు, సాంకేతిక, వృత్తిపరమైన విద్యకి సంబంధించిన కోర్సులు కొనసాగుతున్నాయి. ఇవి కాకుండా వ్యవసాయ శాఖ అనుబంధంగా అగ్రికల్చర్, హార్టికల్చర్, వెటర్నరీ యూనివర్సిటీలు కొనసాగుతుండగా.. వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలో >>7






సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ రాధాకృష్ణన్‌తో భేటీ అయిన సిఎం రేవంత్

## గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిసిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై29:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఉదయం రాజ్‌భవన్‌కు వెళ్లిన ఆయన ముందుగా గవర్నర్‌ను శాలువాతో సన్మానించారు. కాసేపు ఆయనతో ముచ్చటించారు. జర్కాండ్ గవర్నర్‌గా పనిచేసునతన్న సీపీ రాధాకృష్ణన్ ఇప్పటి వరకు తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా మహారాష్ట్రకు గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్‌ను నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు.ఆయన త్వరలో బాధ్యతలను స్వీకరించనున్నారు. సీపీ రాధాకృష్ణన్ స్థానంలో తెలంగాణ కొత్త గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ నియమితులయ్యారు. మరో రెండు రోజుల్లో జిష్ణుదేవ్ వర్మ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ క్రమంలో ప్రస్తుత గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం అసెంబ్లీ సమావేశాలకు బయలుదేరి వెళ్లారు. అంతకు ముందు రాజ్‌భవన్ కార్యదర్శి బుర్రా వెంకటేశం,అధికారులు సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. కాగా,రాధాకృష్ణన్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, డిజిపి జితేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## 'ఢిల్లీ కోచింగ్' ఘటనలో ఐదుగురి అరెస్టు

>> పాటించడంలేదని, ఆ సెంటర్లకు సీల్ వేశారు. కాగా, రావూస్ స్టడీ సెంటర్ ఘటనపై సమగ్ర విచారణకు ఒక కమిటీని కేంద్ర హోంశాఖ నియమించింది. ఘటనకు దారి తీసిన కారణాలు, బాధ్యులను గుర్తించడం, చర్యలు సూచించడం, పాలసీ మార్పులను సిఫారసు చేయడం వంటి బాధ్యతలను కమిటీకి అప్పగించినట్లు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఎంహెచ్ఎ ప్రతినిధి చెప్పారు. కేంద్ర కమిటీలో అడిషన్ సెక్రటరీ ఎంఓయూహెచ్ఎ, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఢిల్లీ గవర్నమెంట్, స్పెషల్ సిపి, ఢిల్లీ పోలీస్, ఫైర్ అడ్వయిజర్, జెఎస్, ఎఎంహెచ్ఓ కన్వీనర్‌గా ఉంటారు. 30రోజుల్లోగా కమిటీ నివేదిక అందిస్తుందని హోం మంత్రిత్వశాఖ తెలిపింది. దీనికి ముందు కేంద్ర హోం మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజ్యసభలో ఈ అంశంపై మాట్లాడుతూ, ఐఎఎస్ విద్యార్థుల దుర్మరణానికి నిర్లక్ష్యమే కారణమని అన్నారు. కాగా, ఢిల్లీ ఘటనకు సంబంధించి సోమవారంనాడు ఐదుగురు నిందితులను అరెస్టు చేయగా, కోర్టు వారిని 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.

## సీతక్క X కౌశిక్‌రెడ్డి, సభలో వాగ్వాదం

>> సభలో దుమారం రేపాయి. తనకు కౌశిక్‌రెడ్డిలా దురాలోచనలు,దురహంకారమైన నాలెడ్జ్ లేదని సీతక్క కౌంటర్ ఇచ్చారు. కౌశిక్‌రెడ్డి నీ దురంహకారాన్ని తగ్గించుకో తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దూర ప్రాంతాల్లో మాత్రమే బస్సులు నడుస్తున్నాయని,గ్రామీణ ప్రాంతాల్లో ఆటోలో బాగానే నడుస్తున్నాయని, బస్సులు పెంచి ఆటో కార్మికుల పొట్ట కొట్టాలా? అని ప్రశ్నించారు. ఉచిత బస్సు ప్రయాణంపై మీ వైఖరేంటో స్పష్టంగా చెప్పాలని బిఆర్ఎస్‌కు సూచించారు. మహిళలకు పథకాలు ఇవ్వద్దా? అని ప్రశ్నించారు. సభలో మహిళా మంత్రి సీతక్కపై కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తగవని,క్షమాపణ చెప్పాలని అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలను అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ తప్పుపట్టారు. మహిళా మంత్రిని అలా అనడం సరికాదని, వెంటనే క్షమాపణ చెప్పాలని సూచించగా... తనకు వేరే ఉద్దేశం లేదని,మంత్రి సీతక్కపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు కౌశిక్‌రెడ్డి తెలిపారు. ఆటో డ్రైవర్లను కాపాడుకోవాలన్న ఆయన... ఆర్టీసీలో ఆటోమెటిక్ టికెట్ యంత్రాలకు ఆన్‌లైన్‌లో కాకుండా ఆఫ్‌లైన్‌లో టెండర్లు ఎందుకు పిలిచారని బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ప్రశ్నించారు. ఫ్లై యాష్ వ్యవహారంలో అక్రమాలు జరుగుతున్నాయని,లారీలు ఓవర్‌లోడ్‌తో వెళ్తుంటే రవాణా మంత్రికి బాధ్యత లేదా అని కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు.

# అసెంబ్లీలో చర్చకు జిఎస్టీ స్కాం

>> శాఖ అదనపు కమిషనర్ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరాంప్రసాద్, సంగారెడ్డి జిల్లా కంది లో గల హైదరాబాద్ ఐఐటిలో అసిస్టంట్ ప్రొఫెసర్‌గా వున్న శోభన్ బాబు సహా మరికొందరు వున్నట్లు వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ కానూరి రవి గత శుక్రవారం నాడు సిటీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఐపిసి 406, 409, 120 (బి), ఐటి చట్టం కింద కేసు నమోదు చేశారు. వాణిజ్య పన్నుల శాఖలో వెలుగుచూసిన 1400 కోట్ల రూపాయల స్కాంపై సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేయగానే విచారణ మొదలు పెట్టారు. కాగా ఈ స్కాం వెలుగు చూసే సమయంలోనే అసెంబ్లీ స మావేశాలు జరుగుతుండడంతో దీనిపై ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని ప్రశ్నించే వీలుందని సర్కారు గుర్తించింది. అంతకన్నా ముందే ప్రభుత్వమే ఈ స్కాంపై అసెంబ్లీ లో చర్చించి ఇందులోని వాస్తవాలను సభ ముందు వుంచేందుకు రెడీ అవుతున్నట్లు తెలిసింది. వాణిజ్య పన్నుల శాఖలో గోల్‌మాల్ వ్యవహారాలు ఇది కొత్తేమి కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన కొత్తలో బోధన్‌లో వెలుగు చూసిన 231 కోట్ల రూపాయల వాణిజ్య పన్నుల శాఖ స్కాం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. నకిలీ చ లాన్లలో సర్కారు ఖజానాకు కొందరు తూట్లు పొడవడం ఈ స్కాంలో కీలకాంశం. ఈ కేసులో కొందరు నిందితులను అరెస్టు చేసి కోర్టులో ఛార్జిషీట్ కూడా దాఖలు చే శారు. దీనిపై కోర్టులో విచారణ సాగుతోంది. ఇక తాజాగా ఇదే విభాగంలో వెలుగుచూసిన స్కాం జీఎస్‌టి నిధులను కాజేయడం. 74 కంపెనీలు రాష్ట్ర సర్కారుకు చె ల్లించాల్సి న జీఎస్‌టి చెల్లించకుండానే 400 కోట్ల రూపాయలను ప్రభుత్వం నుంచి పొందడం ఇందులో ముఖ్యమైన అంశం. నిబంధనల మేరకు ఆయా సంస్థలు సర్కా రుకు జీఎస్‌టి చెల్లించిన తరువాత కొంతమేర రాయితీ పొందుతాయి. అయితే 75 కంపెనీలు ఎలాంటి పన్నులు చెల్లించకుండానే నకిలీ బిల్లులతో కనికట్టు చేసి సర్కా రు నుంచి 400 కోట్ల రూపాయలను రాయితీగా పొందాయి. దీంతో పాటు రాష్ట్ర బివరేజ్ కార్పొరేషన్ సైతం వెయ్యి కోట్ల రూపాయలు ఇలా పొందినట్లు తేలింది. ఈ స్కాంలో వాణిజ్య పన్నుల శాఖ, ఐఐటి హైదరాబాద్ మధ్య జరిగిన లావాదేవీలు కూడా పక్కదారి ప ట్టాయని పోలీసుల విచారణలో తేలింది. వాస్తవానికి ఈ లావా దేవీలన్నీ రహస్యంగా వుండాల్సి వుంది. వాణిజ్య పన్నుల శాఖకు సాంకేతికంగా సహకారం అందించిన ఐఐటి హైదరాబాద్ సాఫ్ట్‌వేర్‌లోని సమాచారం సైతం లీక్ అయి ందని తేలింది. మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ తనకు నమ్మకంగా వున్న వాణిజ్య పన్నుల శాఖ అధికారులు, ఐఐటి హైదరాబాద్ అధికారులతో కలిపి ఇనిషియే టీవ్ వాట్సాప్ గ్రూపు పేరిట ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకుని, పన్ను ఎగవేతదారుల వివరాలను తమకు అనుకూలంగా మలచుకున్నట్లు సిసిఎస్ పోలీసులు తేల్చారు. 75 ప్రైవేటు కంపెనీలు 400 కోట్ల రూపాయల వరకు పన్నులను ఎగవేయగా రాష్ట్ర బివరేజెస్ కార్పొరేషన్ సైతం ఇందులో నిందితుడి పాత్ర వహించడం పోలీసుల ను ఆశ్చర్యానికి గురిచేసింది. రాష్ట్ర బివరేజెస్ కార్పొరేషన్ ప్రభుత్వ సంస్థ. మద్యం తయారీదారులకు ఈ సంస్థ అనుమతులు ఇస్తుంటుంది. ప్రభుత్వ సంస్థ అయిన రా ష్ట్ర బివరేజెస్ కార్పొరేషన్ చెల్లించే పన్నులు సర్కారు ఖజానాకే చేరుతు ంటాయి. అలాంటిది ఈ సంస్థ ఏకంగా వెయ్యి కోట్ల రూపాయల పన్నులను ఎగ్గొట్టడం వెనుక వు న్న మర్మం ఏమిటనేదానిపై పోలీసులు ఆరా తీయసాగారు. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చెల్లింపుల్లో భాగంగా రాష్ట్ర బివరేజెస్ కార్పొరేషన్‌తో పాటు 75 ప్రైవేటు కంపె నీలు సర్కారు ఖజానాకు 1400 కోట్ల రూపాయల పన్నులను ఎగవేశాయని వాణిజ్య పన్నుల శాఖ ఇచ్చిన ఫిర్యాదులో వుంది. ఇం దులో నిజం వుందని పోలీసులు తేల్చారు. పన్ను చెల్లించకుండా అక్రమాలకు పాల్పడే వ్యక్తులు, కంపెనీలను గుర్తించేందుకు వాణిజ్య పన్నుల శాఖ ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్ మాడ్యూల్ సైత ం ఈ విషయంలో విఫలం అయిందని, ఇలా జరగడం వెనుక మాడ్యూల్‌లో మార్పులు జరిగాయని, ఇది సోమేష్ కుమార్ ఆదేశాల మేరకే జరిగిందని పోలీసుల వి చారణలో తేలింది. మరోవైపు ఈ స్కాంపై అసెంబ్లీలో చర్చించేందుకు సర్కారు రెడీ అవుతోంది. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి సభలో ప్రకటన చేసే వీలుందని సమాచా రం. ఈ గోల్‌మాల్ ఎలా జరిగింది...? దీని వెనుక వున్న వారు ఎవరు...? ప్రభుత్వ ఖజానాకు ఎంతమేర నష్టం వాటిల్లిందనే దానిపై ప్రభుత్వం ప్రకటన చేయనుంద ని తెలిసింది.

**అసెంబ్లీ సమావేశాల తరువాత అరెస్టులు...?**

ఇదిలావుండగా వాణిజ్య పన్నుల శాఖలో వెలుగుచూసిన స్కాంలో నిందితులుగా వున్న వారిలో కొందరిని అసెంబ్లీ సమావేశాల తరువాత అరెస్టు చేయనున్నట్లు స మాచారం. మొదట వీరికి నోటీసులు ఇచ్చి, వారి నుంచి వివరణ తీసుకున్న తరువాత అరెస్టు చేసే అవకాశాలున్నాయి.

## రిజిస్ట్రేషన్, లీజు ఒప్పందాలు రద్దు

>> వేర్వేరుగా 4 పిటీషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ సూరేపల్లి నంద విచారణ చేపట్టి తీర్పు వెలువరించారు. అవార్డు జారీ చేసిన 5 ఏళ్లలోగా భూమిని స్వాదీనం చేసుకొని పక్షంలో భూసేకరణ నోటిఫికేషన్ కాలం చెల్లిపోతుందని న్యాయమూర్తి తెలిపారు. ఇక్కడ పిటీషనర్లకు చెందిన భూమికి అవార్డు గురించికానీ,భూమిని స్వాధీనం చేసుకున్నట్లు నోటీసు,సమాచారం ఇవ్వడం కానీ చేయలేదన్నారు. అవార్డు విచారణ నోటీసు జారీ అవార్డు ప్రకటన వివరాలను అధికారులు చూపించడం లేదన్నారు. అత్యవసర నిబంధన కింద స్వాదీనాన్ని ఇదే హైకోర్టు కొట్టివేసిందని,తర్వాత స్వాధీనం చేసుకున్నట్లు ఎలాంటి ఆధారాలు చూపలేదన్నారు.భూమిని తీసుకునానమని చెప్పడమేగానీ పంచనామ తదితర ఆధారాలేవీ ఈ కోర్టుకు సమర్పించలేదని పేర్కొన్నారు. ఎపిఐఐసి కూడా ఈ విషయంలో స్పష్టత ఇవ్వలేదన్నారు. మరోవైపు ఇదే భూమికి సంబంధించి ప్రయోజనాలు కల్పిస్తే రోడ్డు వెడల్పు నిమిత్తం 1680చదరపు గజాలు ఇవ్వడానికి సిద్దమేనని జిహెచ్ఎంసీకి 2021 నవంబరులో పిటీషనర్ లేఖ రాశారన్నారు. అంటే పిటీషనర్ల భూమిని ముందే స్వాధీనం చేసుకున్నామన్న వాదన అవాస్తవమని తేలుతోందన్నారు. పిటీషనర్‌కు తెలియకుండా జారీ చేసిన అవార్డును ఎమ్మార్,ట్రాన్స్‌కోలతో టిఎస్‌ఐఐసి చేసుకున్న ఒప్పందాలను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తిరిగి అవార్డు విచారణ చేపట్టి,పిటిషనర్ల అభ్యంతరాలను స్వీకరించి చట్టప్రకారం భూసేకరణ చేపట్టాలని ఆదేశిస్తూ తీర్పు వెలువరించారు.

## శాతి భద్రతల్లో రేవంత్ సర్కార్ విఫలం

>> విమర్శలు చేసిన అక్బరుద్దీన్ వైద్యం,విద్య ఫీజు రియంబర్స్‌మెంట్ సంక్షేమపథకాల అమలులో వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి లాంటి పాలకులు ఇక దొరకరని ప్రశంసించారు. ఉర్దూమీడియంలో బోధనా సిబ్బంది నియామకాలు రిజర్వేషన్ రోస్టర్ కేటగిరిలో భర్తీ కాకుండా సుమారు ఆరువేల పోస్టులు ఉన్నాయని వాటిని గతంలో వైఎస్ఆర్ రోస్టర్ విధానం నుంచి తొలగించి ఓపెన్ కేటగిరిలో భర్తీచేశారని గుర్తుచేశారు. ఎస్సీ ఎస్టీలు ఉర్దూమీడియంలో చదువుకొని ఉండకపోవడతో ఆయా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఆయన అన్నారు. యునాని వైద్యవిద్య విషయంలో కూడా ఖాళీలు ఉన్నాయని ఆయన ఆవేదన చెందారు. తెలంగాణలో 50శాతంకు పైగా బిసిలు ఉండగా వారి సంక్షేమం కోసం అత్యల్పంగా కేటాయింపులు జరిపారని ఫీజు రియంబర్స్ మెంట్ ప్రతి బిసికి జరుగాలని ఆయన కోరారు. బిసిలకు జరుగుతున్న అన్యాయాలపై ఇక అక్బరుద్దీన్ గళం విప్పుతూనే ఉంటాని వారి చట్టసభల సాక్షిగా భరోసా ఇచ్చారు. తెలంగాణలో విద్యా వ్యవస్థ ప్రభుత్వంలో పూర్తిగా నిర్వీర్యం అయిందని అన్నారు. రాష్ట్రంలో 2375స్కూళ్ళకు ఒక్క టీచర్‌కూడాలేదని ఆయన గణాంకాలతో వివరించారు. ఏటా 16లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో డ్రాప్‌ఔట్స్ అవుతూ బాలకార్మికులుగా మారుతున్నారనని ఆవేదన చెందారు.దీనికి గత ప్రభత్వం కూడా కారణమని ఆయన అన్నారు. గాంధీయిజం సిద్దంతం ఉన్న ప్రభుత్వం కూడ తాగడం ప్రోత్సహించేలా చేస్తున్నది అన్నారు. పాతబస్తీవాసులను దొంగలుగాచిత్రీకరణ తగదని మేం కరెంటు బిల్లులు కడుతున్నామని తెలిపారు. మౌళిక వసతుల కల్పనలేక పంపిణీ నష్టాలు వస్తేదానికి ప్రజలపై దొంగతనం మోపద్దని అన్నారు.



సోమవారం బోనాలు వేడుకల సందర్భంగా పాతబస్తీలో ఘటాల ఊరేగింపు దృశ్యం

# ఊడిగం చేయలేదా?

>> మంత్రి ఎవరు కనీసం వార్డుమెంబర్‌కానీ ఆ పెద్దమనిషేకదా ? ఆనాటి కడప జిల్లా ఇంచార్జీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి కాదా అని ఆయన నిలదీశారు.కేంద్రంలో సర్కార్ ఉండి కూడా తెలంగాణకు కొట్లాడింది మా ఎంపిలు, బాబుకు వైఎస్‌కు వూడిగం చేసింది మీరు ముఖ్యమంత్రి దుయ్యబట్టారు.ఆత్మ బలిదానాల మీద అధికారంలోకి వచ్చింది మీరు. జర్నలిస్టుపై ప్రేమ ఒలకబోస్తున్న మీరు ఆ జర్నలిస్టు సిఇవో ఉంటే జైలుకు పంపింది మీరన్నారు. నేను మా అడ్వకేట్‌ని పెట్టి బెయిల్‌పైన విడుదల చేయించామని సిఎం గుర్తుచేసుకున్నారు.మంది ఆడబిడ్డలను జైలుకు పంపినందుకు ఇప్పుడు మీ బిడ్డ జైలుకు పోయారని దేవుడు చూస్తలేడా? ఫార్మ్‌హౌజ్‌లు కట్టుకుంది మీరు అన్యాయం బయట పెడితే జైళ్ళలో పెట్టింది మీరు. జగదీశ్‌రెడ్డి కోర్టు నిర్ణయాన్ని కూడా తప్పుదోవపట్టిస్తూ మాట్లాడుతున్న మిమ్మల్ని ప్రాసిక్యూట్ చేయాల్సి వస్తదని అని రేవంత్ హెచ్చరించారు. 81 కోట్ల అప్పుకు కారణమైంది వీళ్ళు నల్లగొండ సెంటిమెంట్ రెచ్చగొట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లోనే మీ సంగతి తెలిసిపోయిందన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో 10వేల కోట్లు వ్యయం పెంచడం వెనక మిగింది ఎవరో తేల్చాలి? అని ప్రశ్నించారు. అందుకే కమీషన్ వేశామన్నారు. కిషన్‌రెడ్డి జగదీష్‌రెడ్డి చుట్టాలు అయ్యారని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ఢిల్లీకి బావబమ్మర్దులు వెళ్ళి చీకటల్లో కాళ్ళు పట్టుకున్నారని రేవంత్ నిందించారు. ఆగస్టు 1,2న బిఆర్ఎస్ పాలనపై చర్చకు సిద్దమా అని జగదీష్‌రెడ్డికి సిఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టును రూ.7,290 కోట్ల అంచనా వ్యయంతో మొదలు పెట్టారని 2017లో పూర్తిచేస్తామన్నారు కానీ 2022లో పూర్తిచేశారు ప్రాజెక్టు వ్యయం రూ 10515 కోట్లకు పెంచారు. భద్రాద్రి ద్వారా ఒక మెగావాట్ ఉత్పత్తికి రూ. 9కోట్ల 73లక్షలు పడుతోందన్నారు. 25వేల కోట్ల అంచనా వ్యయంతో యాదాద్రి ప్రాజెక్టు ప్రారంభించారు2020లో పూర్తిచేస్తామని తెలిపారు 2014లో కూడా పూర్తిచేయలేదు కానీ అంచనా వ్యయం 34,548కోట్ల రూపాయలకు పెరిగిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఇది భవిష్యత్‌లో 40వేల కోట్లు పెరిగే అవకాశం కూడా ఉంది దాదాపు 10వేల కోట్లు యాదాద్రి అంచనా వ్యయాలు పెంచారు ఎవరి జేబుల్లోకి వెళ్ళాయో కక్కిస్తామని ఆయన అన్నారు. ఎన్టీపిసి ద్వారా మెగావాట్ ఉత్పత్తికి ఏడు కోట్ల 38లక్షలు వ్యయం అయితే యాదాద్రి పవర్ ప్రాజెక్టు ద్వారా ఉత్పత్తికి మెగావాట్‌కు 8కోట్ల 64లక్షలు అవుతుందా అని ఆయన ప్రశ్నించారు. బ్రహ్మంగారి వలే కాలజ్ఞానం వీళ్ళకు తెలుసోమే 2015లోచేసిన తప్పలను 2023 కేంద్రం నిబంధలను సాకుగా వాడుకొని బాధ్యత నుంబిబిఆర్ఎస్ తప్పుకోవాలని చూస్తున్నదని ఆరోపించారు. ఎన్‌టిపిసి కి అనుమతి ఇచ్చింది మేమే అని ఆయన తెలిపారు. ఎన్టీపిసి పవర్ ఉత్పత్తికి ఇంకా రెండు ఏళ్ళ సమయం పడుతుందని ఇవ్వాల ఒప్పందం కుదుర్చుకుంటే 8 రూపాయలకు యూనిట్ పడుతుందని అదే ఒప్పొందం చేసుకోకపోతే మార్కెట్‌లో ఆనాడు ఏరేటు ఉందో అంతకు కొనుగోలు చేయవచ్చని రోజురోజుకు విద్యుత్ ధరలు పడిపోతున్నాయని రేవంత్‌రెడ్డి అన్నారు. మనం కొనకపోయినా వాళ్ళు ఎక్కడైనా అమ్ముకోవచ్చని ఆయన తెలిపారు.

**డబ్బుసంచులు మోస్తూ పట్టుబడినప్పడు ఇక్కడే ఉన్నా : జగదీశ్‌రెడ్డి**

జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ మీరు సంచులు మోస్తున్నప్పుడు నేను ఇక్కడే ఉన్నా, తెలుగుదేశంలో ఉండి తెలంగాణ కోసం మీరు గొంతువిప్పినప్పుడు తెలంగాణ ఉద్యమంలో ఉన్నా అన్నారు.సిఎం దొరికిపోయాడు కాబట్టి ఆవేశపడుతున్నాడని ఎకసెక్కాలుచేశారు. దీనిపై అసెంబ్లీలో సభ్యుల నిరసనలతో అరిచారు. జగదీష్ వ్యాఖ్యలు రికార్డు నుంచితొలగిస్తున్నాని స్పీకర్ తెలిపారు. జగదీష్ మాట్లాడుతూ నాపై 3 హత్య కేసులు పెట్టారు. కోర్టు నన్ను నిర్ధోషిగా ప్రకటించిం దన్నారు. సిఎం కొమటిరెడ్డి చేసిన మిగిలిన ఆరోపణల్లో వాస్తవాలు బయట పెట్టాలని అన్నారు. హౌజ్ కమిటీ వేయండని తెలిపారు.మా నాయకుడు మచ్చలేని చంద్రుడుఅన్నారు ఇండియాబుల్స్ ఏంది అనేది మాకు తెలియదన్నారు. మాకు అలవాటు లేదని కెసిఆర్ కాలుగోటికి సరిపోతారా మీరు అని ప్రశ్నించారు. డమ్మి మంత్రి అంటున్నారు నన్ను, డమ్మీ మంత్రినే 20వేల కోట్లు సంపాదిస్తే ఒరిజినల్ మంత్రి ఎన్ని వేల కోట్లు సంపాదిస్తున్నాడు అని ప్రశ్నించారు. కమీషన్ చైర్మన్ భూకబ్జా దారుడని మీ నాయకుడు హనుమంతరావు అన్నారు. చైర్మన్ మీద నమ్మకంలేనప్పుడు కోర్టుకుపోవడం తప్పా అని ఆయన ప్రశ్నించారు.

## వారం - వర్జ్యం

తేది : 30-07-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
దశమి సా.4.45
కృత్తిక ఉ.10.22
వర్జ్యం రా.2.15-3.51
దు.ఉ.8.29-9.21, రా.12.00-12.52
శుభసమయం : ఉ.9.36-9.58,
సా.5.18-6.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** కుటుంబంలో ఏర్పడిన చికాకులు పరిష్కరించుకొంటారు. దూరప్రయాణాలు లాభిస్తాయి.

**వృషభం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**మిథునం:** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రముఖులతో పరిచయాలు.

**కర్కాటకం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**సింహం:** ఇంటా బయటా అనుకూలం. సంఘ సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**కన్య :** ఉద్యోగాలలో ఆటుపోట్లు ఎదురైన అధిగమిస్తారు. క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**తుల :** కొత్తమిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా వుండును.

**ధనుస్సు:** రుణవత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

**మకరం:** పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంతానం నూతన ప్రయత్నాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. పనులలో జాప్యం జరిగినా చివరకి పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## జూరాల 42 గేట్లు ఎత్తివేత

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 29 ప్రభాతవార్త:** కృష్ణ పరివాహక ప్రాజెక్టులకు జలకళ సంతరించుకున్నది. కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చుతుండడంతో ప్రాజెక్టులు నిండు కుండల్లా మారాయి. అటు కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులతో పాటు, జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులకు జలకళ సంతరించున్నది. ఆల్మట్టి డ్యాం నుంచి సోమవారం సాయంత్రం 6 గం.ల వరకు సమాచారం మేరకు మూడు లక్షల క్యూసెక్కులు ఇన్‌ఫ్లో నమోదు కాగా అదేస్థాయిలో అధికారులు నీటిని దిగువకు విడుదల చేశారు. జూరాల డ్యాంకు మూడు లక్షల 5 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా 42 గేట్ల ద్వారా 299762 క్యూసెక్కులన్నింటిని దిగువకు విడుదల చేశారు. జూరాలలో ప్రస్తుతం 7.933 టీఎంసిల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. జూరాల నుంచి నెట్టెంపాడు లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్‌నకు 1300, కోయిల్‌సాగర్‌కు 315, ఎడమ కాలువకు 820, కుడి కాలువకు 658, బీమా లిఫ్ట్‌కు 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## రుణ మాఫీ

>> మూడో విడుతలో లక్షన్నర నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఆగస్టు 15లోగా ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల్లోపు పంట రుణాలన్నీ మాఫీ చేస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ఓ సభలో తెలిపారు. హరీశ్‌రావు అగస్టులోపు రుణమాఫీ చేయాలన్న సవాల్‌ను స్వీకరించి మాఫీ చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతగా రైతుల ఖాతాల్లో రూ.6,093 కోట్లను జమ చేశామన్నారు. రెండో విడతలో రూ.లక్షన్నర వరకు రుణాలు మాఫీ చేస్తామని తెలిపారు. మూడో విడతలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసి మూడు విడతల్లో రూ.31వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. కేవలం పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ చేస్తున్నట్లు సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## సిఐడి దర్యాప్తు

>> ఈ స్కాం రాష్ట్ర వా ్యప్తంగా ప్రకంపనలు రేపుతోంది. బిఆర్ఎస్ సర్కారు హయాంలో సోమేష్ కుమార్ ఓ వెలుగు వెలిగారు. ఎపి కేడర్‌కు చెందిన సోమేష్‌కుమార్ సర్వీసులో చివరి దశలో వుండగా ఆ రాష్ట్రానికి బదిలీ అవగా అక్కడ రిపోర్టు చేసి, వెంటనే విఆర్ఎస్ తీసుకున్నారు. గత డిసెంబర్ నెలలో వాణిజ్య పన్నుల శాఖలో ఆడిటింగ్‌లో అనేక అను మానాలు రావడం, కొన్నింటిపై లెక్కలు తేడా వుండడంతో వాణిజ్య పన్నుల శాఖ ఫోరెన్సిక్ ఆడిట్ చేయించగా ఈ గోల్‌మాల్ రట్టయ్యింది.

**THE GOVERNMENT OF BODOLAND**
**Results of 29/07/2024**
**M.R.P. ₹.2/-**

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 918972
2nd Prize Rs.7000/- 69202
3rd Prize Rs.3500/-
00743 16314 17605 23345 39780
44257 46685 78770 83544 90883
4th Prize Rs.200/-
0085 1258 1987 4054 5789
6319 8468 8671 9522 9971
5th Prize Rs.100/-
1697 3768 4335 5364 6017
6887 7082 7570 7759 9305
6th Prize Rs.50/-
0021 1906 3664 5718 6976 8719
0282 1937 3902 5737 7268 8933
0349 1970 4009 5830 7280 9089
0469 2167 4074 5857 7381 9184
0501 2330 4080 5961 7397 9265
0569 2364 4150 5992 7453 9369
0701 2426 4854 6102 7479 9388
0770 2512 4972 6124 7811 9428
1013 3090 5023 6154 7962 9455
1189 3212 5123 6229 8079 9470
1260 3269 5164 6243 8148 9545
1310 3461 5278 6282 8346 9706
1507 3520 5315 6297 8504 9804
1584 3536 5351 6322 8531 9830
1739 3579 5439 6531 8629 9837
1783 3606 5507 6716 8661
1839 3614 5632 6719 8691

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 813091
2nd Prize Rs.7000/- 46740
3rd Prize Rs.3500/-
07261 24426 40584 45964 50888
62095 66057 87758 89651 90633
4th Prize Rs.200/-
0176 2121 2895 3160 3470
3660 3861 4710 6340 9431
5th Prize Rs.100/-
3478 3805 4279 5548 5934
6070 6285 6839 8917 8995
6th Prize Rs.50/-
0055 2090 3962 5747 7389 8884
0152 2115 4091 5760 7578 8899
0228 2169 4101 5763 7730 8942
0253 2248 4294 6038 7735 8967
0285 2366 4359 6123 7736 9141
0302 2435 4620 6281 7779 9157
0424 2623 4839 6287 7841 9186
0631 2635 4884 6376 7882 9200
0777 2779 4910 6606 7911 9387
0868 2904 5098 6627 7936 9415
0928 3015 5142 6666 8119 9540
0945 3179 5252 6746 8373 9580
1177 3452 5418 6755 8405 9603
1333 3464 5464 6777 8412 9696
1384 3494 5532 7201 8466 9719
2036 3767 5608 7293 8674
2067 3845 5701 7377 8714

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 398794
2nd Prize Rs.7000/- 34450
3rd Prize Rs.3500/-
20991 28309 32006 36940 44025
50493 71958 88939 91173 95722
4th Prize Rs.200/-
0322 1247 2470 2572 4070
4958 5818 6049 7844 9654
5th Prize Rs.100/-
1925 2394 3845 4630 6036
6440 7003 7703 7890 8247
6th Prize Rs.50/-
0030 1381 3746 5536 7727 9024
0062 1503 3801 5613 7805 9062
0086 1731 3879 5685 7818 9154
0152 1756 3916 5753 8044 9157
0426 1873 3921 5755 8093 9231
0503 1923 3977 5945 8113 9246
0694 1961 4051 6191 8168 9305
0734 1991 4257 6304 8257 9331
0738 2111 4427 6356 8265 9439
0860 2408 4581 6410 8282 9543
0868 2434 4835 6475 8289 9591
0904 2515 4841 6703 8391 9635
1130 2724 4947 6705 8405 9782
1160 2786 5017 6714 8440 9899
1309 2909 5113 6988 8448 9989
1316 3044 5298 7151 8926
1343 3219 5493 7331 8940

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 983822
2nd Prize Rs.7000/- 46227
3rd Prize Rs.3500/-
02783 04471 13754 14184 17550
18387 22913 67885 70912 82562
4th Prize Rs.200/-
1170 1376 2492 2787 5494
6741 6846 7338 9545 9727
5th Prize Rs.100/-
0882 3603 4695 5211 8031
8207 8707 9020 9125 9788
6th Prize Rs.50/-
0032 1782 3419 5115 6957 8539
0054 1786 3498 5337 7144 8948
0178 1991 3602 5785 7183 9044
0257 2181 3709 5815 7237 9140
0287 2244 3716 5857 7387 9197
0604 2430 3756 5942 7404 9311
0766 2459 3796 6096 7636 9384
0784 2564 3951 6104 7719 9515
0806 2652 4171 6110 7740 9530
0826 2677 4175 6281 7799 9626
0874 2797 4573 6313 7879 9686
1068 2802 4616 6347 8057 9797
1122 2836 4723 6393 8106 9845
1357 3168 4755 6522 8112 9886
1470 3306 4898 6551 8267 9960
1753 3315 4900 6722 8436
1769 3360 5078 6948 8517

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 329325
2nd Prize Rs.7000/- 91747
3rd Prize Rs.3500/-
11863 31777 39235 39360 39539
58918 62442 74672 82842 88291
4th Prize Rs.200/-
0371 0497 0649 1926 6805
7413 8582 8691 8922 9898
5th Prize Rs.100/-
0013 0229 1193 2244 3858
4607 5143 5543 6289 6664

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 437841
2nd Prize Rs.7000/- 79259
3rd Prize Rs.3500/-
00939 09308 27412 40835 41702
43102 61749 62160 88121 94639
4th Prize Rs.200/-
0326 1163 1278 3658 4176
4201 4933 5414 8377 8657
5th Prize Rs.100/-
0268 0404 0892 1939 2386
2824 4048 5120 6150 7274

**THE GOVERNMENT OF BODOLAND**
**Results of 29/07/2024**
**M.R.P. ₹.2/-**

6th Prize Rs.50/-
0175 1485 3499 5824 7435 8782
0231 1505 3675 6005 7442 8838
0352 1631 3778 6055 7464 8989
0368 1730 3883 6099 7483 9018
0643 1782 4008 6185 7527 9035
0679 1892 4570 6551 7721 9109
0700 1925 4777 6563 7969 9242
0709 2222 4785 6626 8117 9452
0777 2329 4790 6655 8124 9466
0836 2388 4810 6692 8298 9531
1104 3118 4962 6723 8465 9643
1136 3132 5008 6881 8568 9892
1279 3228 5130 6948 8569 9902
1325 3241 5136 7040 8573 9930
1361 3292 5295 7225 8694 9956
1363 3348 5472 7254 8716
1371 3497 5587 7296 8780

6th Prize Rs.50/-
0067 1935 3138 4858 6817 8197
0215 2021 3470 4867 6880 8251
0330 2066 3728 4962 6897 8427
0365 2204 3831 5011 7072 8436
0425 2223 3962 5150 7188 8506
0449 2241 3965 5155 7361 8516
0479 2292 4093 5323 7408 8675
0526 2316 4110 5498 7503 8828
0542 2393 4331 5701 7679 8940
1006 2401 4407 6013 7699 9275
1007 2403 4418 6045 7885 9366
1083 2446 4501 6191 7963 9560
1170 2571 4571 6214 8030 9628
1340 2740 4661 6319 8053 9708
1524 2750 4700 6403 8084 9768
1529 2804 4732 6406 8106
1624 2918 4765 6464 8181

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 168250
2nd Prize Rs.7000/- 56843
3rd Prize Rs.3500/-
18759 26122 40841 43822 48772
73079 77178 82139 88633 88848
4th Prize Rs.200/-
0690 0814 2502 3029 4917
5052 7220 7615 8492 9386
5th Prize Rs.100/-
0515 1146 2517 2639 4383
6470 7128 7538 7893 9115
6th Prize Rs.50/-
0060 1940 3665 5018 6740 7891
0110 2248 3687 5166 6806 7917
0203 2249 3704 5221 6894 8093
0287 2297 3718 5237 6966 8460
0466 2463 3866 5373 6976 8516
0478 2533 4072 5461 7040 8551
0572 2593 4167 5671 7045 8655
0577 2983 4282 5693 7058 8946
0613 2992 4408 5734 7134 9004
0698 3198 4441 5783 7177 9018
0754 3281 4515 5898 7217 9381
0786 3291 4687 5941 7323 9508
0852 3306 4751 6026 7479 9518
1137 3408 4777 6127 7566 9630
1607 3451 4820 6154 7581 9702
1734 3490 4827 6323 7797
1930 3505 4885 6564 7845

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 247913
2nd Prize Rs.7000/- 37257
3rd Prize Rs.3500/-
19118 19850 39973 45443 50124
71089 86331 91436 93393 98695
4th Prize Rs.200/-
1539 2610 3046 3143 5159
5272 5856 6099 8922 9972
5th Prize Rs.100/-
0593 0724 0841 1045 1281
4213 5016 6406 7180 9313
6th Prize Rs.50/-
0037 2180 3522 5289 7395 8375
0047 2286 3635 5322 7470 8534
0213 2330 3636 5749 7483 8649
0230 2386 3666 5762 7501 8907
0535 2788 3738 5967 7525 8940
0699 2988 3821 5994 7558 8941
0781 3029 3851 6132 7825 9149
0801 3100 4049 6189 7858 9179
0803 3110 4055 6236 7902 9270
0873 3121 4267 6426 7946 9308
1012 3150 4367 6572 7953 9627
1161 3155 4600 6586 7964 9634
1269 3225 4606 6670 8049 9728
1537 3310 4782 6838 8131 9859
1738 3442 4895 6858 8156 9994
1914 3456 4942 7024 8204
2047 3460 5231 7269 8340

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 843881
2nd Prize Rs.7000/- 98494
3rd Prize Rs.3500/-
19439 19559 32865 43406 54550
65677 76277 76797 87267 98376
4th Prize Rs.200/-
0182 1032 1321 1403 2830
4099 6852 8418 9192 9506
5th Prize Rs.100/-
0101 1123 2745 3559 5072
6347 6361 7461 8077 8452
6th Prize Rs.50/-
0111 1892 3081 4653 6714 8389
0334 2023 3129 4798 6754 8408
0429 2078 3133 4931 6912 8542
0461 2141 3457 5175 6924 8647
0513 2295 3646 5360 6926 8744
0679 2367 3772 5431 6927 8749
0765 2444 3842 5450 6949 8866
1006 2487 3969 5638 7013 8879
1145 2546 4005 5818 7172 8972
1295 2692 4059 5836 7214 9190
1360 2697 4119 6092 7320 9221
1372 2814 4179 6118 7518 9250
1393 2827 4335 6180 7682 9276
1408 2957 4358 6196 7726 9755
1428 2975 4391 6306 7866 9775
1657 3020 4414 6648 7876
1828 3058 4446 6692 8206

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 218496
2nd Prize Rs.7000/- 64235
3rd Prize Rs.3500/-
18361 29407 29848 53448 53966
75659 86326 86588 86812 97974
4th Prize Rs.200/-
2773 3205 3745 4594 4695
7364 7605 7639 8010 9356
5th Prize Rs.100/-
2339 3407 3942 4961 5540
6184 6775 7343 8339 9612
6th Prize Rs.50/-
0022 1572 3332 5435 6695 8296
0495 1749 3533 5832 6776 8305
0532 1795 3673 5918 6906 8521
0631 2169 3683 5947 7012 8701
0636 2219 3747 5948 7013 8805
0684 2221 3983 6058 7062 9061
0755 2323 4126 6071 7071 9187
0791 2500 4147 6192 7136 9189
1062 2504 4592 6223 7221 9434
1293 2594 4707 6263 7258 9450
1328 2612 4766 6339 7390 9570
1342 2694 4780 6438 7394 9697
1384 2885 5106 6525 7693 9843
1409 3130 5226 6589 7694 9863
1461 3215 5309 6621 7861 9973
1500 3233 5391 6646 8005
1529 3272 5434 6647 8111

# విస్తృత ఆరోగ్య సంరక్షణకు మెరుగైన ప్రాధాన్యం

### మౌలిక సదుపాయాల కల్పనలో లోపాల గుర్తింపునకు సమర్థ ప్రణాళిక

### ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో వ్యయం తగ్గింపునకు చర్యలు

### ఆరోగ్య రంగంలో సాధించిన ప్రగతికి నీతిఆయోగ్ ప్రశంసలు

### వైద్య, ఆరోగ్య శాఖపై పద్దులో పేర్కొన్న ప్రభుత్వం

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు మెరుగైన ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ ఇదే లక్ష్యం పని చేస్తున్నదని స్పష్టం చేసింది. 2024-25 సంవత్సరానికి సంబంధించిన పద్దులను సోమవారం శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరఫున ఐటీ,పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు.

వైద్య, ఆరోగ్య శాఖలో మౌలిక సదుపాయాల కల్పనలో లోపాలను గుర్తించ దానికి సమర్థవంతమైన ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. అందరికీ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణలో భాగంగా గత కొద్ది సంవత్సరాలలో గణనీయమైన పురోగతిని సాధించామనీ, దీనిని నీతి ఆయోగ్ కూడా ప్రశంసించిందని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలో మాతృత్వ మరణాల రేటును 92 నుంచి 43కు తగ్గించడమైందనీ, గత దశాబ్ధి కాలంలో ఆరోగ్య రంగంలో ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు విశ్వసనీయత ఉందని స్పష్టం చేసింది. 2023 డిసెంబరులో ప్రభుత్వం పీఎంజెవై ఆయుష్మాన్ భారత్ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రతీ కుటుంబానికి కవరేజీని రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందనీ, తద్వారా నాణ్యమైన ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులు రెండింటిలో మెరుగుపరచి స్వంత వ్యయాన్ని తగ్గించుకోవడంలో సపలమైందని స్పష్టం చేసింది.

రాష్ట్రంలో ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందించాలంటే నాణ్యమైన వైద్య సిబ్బంది అవసరమనీ, ఇందుకోసం రాష్ట్రంలో ప్రస్తుతం 26 ప్రభుత్వ వైద్య కళాశాలలు, 21 ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, 6 పారా మెడికల్ కళాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. 2024 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వం 8 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటును ప్రతిపాదించడం జరిగిందనీ, వీటికి రూ.201 కోట్లు కేటాయించడం ద్వారా కొత్తగా 6 హాస్టల్ బ్లాక్‌లను మంజూరు చేయడం జరిగిందన్నారు. రూ.120 కోట్లు మంజూరు చేయడం ద్వారా దాదాపు 500 మంది జూనియర్ డాక్టర్లు, నర్సింగ్ విద్యార్థుల కోసం కాకతీయ వైద్య కళాశాల కోసం ఒక కొత్త హాస్టల్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

వైద్య సిబ్బందికి నిధులను సమయానుకూలంగా విడుదల చేయడానికి పూర్తి సంవత్సరానికి శాఖ స్టైపండ్ అవసరాలను తీర్చడానికి 2024 జూన్లో రూ.406.75 కోట్లను వైద్య విద్య డైరెక్టర్‌కు విడుదల చేయడం జరిగిందనీ, ప్రస్తుతం ఉన్న రాబోయే కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నర్సింగ్, పారా మెడికల్ ఇతర అనుబంధ ఆరోగ్య కోర్సులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందనీ, శాఖలో అవసరమైన పదవులను భర్తీ చేయడంపై దృష్టి సారించడానికి ఆరోగ్య శాకకు స్వంత బోర్డు ఉందని ఈ సందర్భంగా ప్రభుత్వం బడ్జెట్ పద్దులో పేర్కొంది.

# అభివృద్ధి విషయంలో రాజకీయం తగదు

### మూసీ అభివృద్ధిపై డిపిఆర్‌ను సభ ముందుంచాలి

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త :** అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేయడం తగదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని కొనసాగించాలని సూచించారు. మూసీ అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక ప్రణాళిక ఉందంటున్న ప్రభుత్వం దానికి సంబంధించిన డిపిఆర్‌ను సభ ముందుంచాలని డిమాండ్ చేశారు. సోమవారం అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా వివేకానంద మాట్లాడుతూ రూ.వేల కోట్లతో మూసీని అభివృద్ధి చేస్తామని గొప్పలకు పోతున్న ప్రభుత్వం నిధులు మాత్రం అందుకు విరుద్ధంగా కేవలం వందల కోట్లు కేటాయించిందని విమర్శించారు. మూసీ అభివృద్ధికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కూడా నిధులు కేటాయించలేదనీ, అలాంటప్పుడు తక్కువ నిధులతో ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. చిన్న వర్షం కురిస్తేనే హైదరాబాద్ నగరం అతలాకుతలం అవుతోందన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అప్పటి మంత్రి కేటీఆర్ నేతృత్వంలో రూ.747 కోట్లతో నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను రూపొందించి మొదటి దశను అమలు చేశామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అవుతున్నందున నాలాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగరంలో 36 ఫ్లై ఓవర్లు నిర్మించామనీ, దీంతో ట్రాఫిక్ సాఫీగా సాగిపోతోందన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన శేరిలింగంపల్లి నుంచి ఎయిర్‌పోర్టు వరకు మంజూరు చేసిన మెట్రోను రద్దు చేయడం తగదన్నారు. ఈ రూట్లో లక్షలాది మంది ఉద్యోగులతో పాటు వివిధ పనుల నిమిత్తం మెట్రోను ఉపయోగిస్తారనీ, కేవలం బీఆర్ఎస్ మంజూరు చేసిందన్న కారణంగా మెట్రోను రద్దు చేయడం సరికాదనీ, పాతబస్తీకి మెట్రోను కేటాయించడాన్ని తాను వ్యతిరేకించడం లేదనీ, కానీ, తన నియోజకవర్గానికి కేటాయించిన దానిని రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్‌లో ఓడిపోయిన రేవంత్ రెడ్డిని మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గ ప్రజలు ఆదరించి ఎంపీగా గెలిపించారనీ, అ నియోజకవర్గంలో ఉన్న శేరిలింగంపల్లిపై వివక్ష ప్రదర్శించడం సీఎంకు తగదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోయిందనీ, రియల్టర్లు, బిల్డర్లు ఆత్మహత్యలు చేసుకుని పరిస్థితి ప్రస్తుతం తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం ఒక్క ఐటీ సెక్టార్‌లోనే 6 లక్షల ఉద్యోగాలు వచ్చాయని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ అభివృద్ధి జరగ లేదని విమర్శించడం సరికాదనీ, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి ఏమిటో ప్రజలందరికీ తెలుసని ఈ సందర్భంగా వివేకానంద వ్యాఖ్యానించారు.

## తెలంగాణ అథ్లెట్లకు సిఎం రేవంత్‌రెడ్డి ఫోన్‌లో అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 29:** పారిస్ ఒలింపిక్స్ 2024లో ఆయా కేటగిరిల తొలి దశల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తోన్న తెలంగాణ అథ్లెట్స్ నిఖత్ జరీన్(బాక్సింగ్),శ్రీజ ఆకుల(టేబుల్ టెన్నిస్),పీవీ సింధు(బ్యాడ్మింటన్)లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. అలాగే, తన ఈవెంట్ కోసం సిద్ధమవుతోన్న ఇషాసింగ్ (షూటింగ్)కు కూడా సిఎం రేవంత్ బెస్ట్ విషెస్ చెప్పారు. వారంతా తర్వాతి దశల్లోనూ మంచి స్పూర్తిని కొనసాగించి విజయంతో దేశానికి మెడల్స్ సాధించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## సోమేశ్.. కల్వకుంట్ల ఫ్యామిలీకి నమ్మిన బంటు

### గడిచిన పదేళ్లూ 'స్కామిలీ' పాలన: టి కాంగ్రెస్ సెటైరికల్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 29:** మాజీ సిఎస్ సోమేశ్‌కుమార్‌పై టి.కాంగ్రెస్ సెటైరికల్ ట్వీట్ చేసింది. జిఎస్టీ స్కాంలో ఆయనపై కేసు నమోదైంది. వాణిజ్య పన్నుల శాఖ ఫిర్యాదుతో సీసీఎస్‌లో నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌లో ఐదో నిందితుడిగా పేరు అంటూ వచ్చిన కథనాన్ని పోస్ట్ చేస్తూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై పలు విమర్శలు చేసింది. సోమేశ్ ఆ నాటి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనే కంటే... కల్వకుంట్ల ఫ్యామిలీకి నమ్మిన బంటు అనడం కరెక్ట్. ప్రజాధనానికి కస్టోడియన్‌గా ఉండాల్సిన ఈయన ప్రజాధనం దోపిడీకి మార్గదర్శిగా మారాడు. జిఎస్టీ వసూళ్లలో ఏకంగా రూ.1000 కోట్ల గోల్‌మాల్ స్కాం తాజాగా బట్టబయలైంది. తెలంగాణలో గడిచిన పదేళ్లూ 'ఫ్యామిలీ' పాలన జరిగిందనడానికి ఇది మరో నిదర్శనం అని ఆరోపించింది.

## కేబినెట్ విస్తరణలో మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన మాదిగ ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 29:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల వేల కీలక పరిణామం చోటు చేసుకుంది. సిఎం రేవంత్‌రెడ్డితో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు శామ్యూల్,కవ్వంపల్లి సత్యనారాయణ,వేముల వీరేశం, లక్ష్మీకాంతరావు,అడ్లూరి లక్ష్మణ్ భేటీ అయ్యారు. త్వరలో తెలంగాణ కేబినెట్ విస్తరణ జరగనుందనే ఊహాగానాలు ఉండటంతో... మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలకు కేబినెట్ విస్తరణలో అవకాశం ఇవ్వాలని వారు సిఎం రేవంత్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. కాగా, ఎమ్మెల్యేల వినతికి సిఎం రేవంత్ కూడా సానుకూలంగా స్పందించి... ఢిల్లీ వెళ్లి సోనియా,రాహుల్‌ను కలవాలని సూచించినట్లు తెలుస్తుంది. ఒకవేళ అధిష్ఠానం సహకరిస్తే ఎవరికి మంత్రి పదవి దక్కుతుందనే ఉత్కంఠ కూడా ఎమ్మెల్యేలలో నెలకొంది.

# విద్యుత్‌పై అన్నీ దుష్ప్రచారాలే

### మాజీమంత్రి, బిఆర్ఎస్ సభ్యుడు జగదీశ్‌రెడ్డి



**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** విద్యుత్‌పై కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్నీ దుష్ప్రచారాలనే అని కాంగ్రెస్ దుష్ప్రచారాలేనని బిఆర్ఎస్ సభ్యులు జగదేశ్‌రెడ్డి విమర్శించారు. అసెంబ్లీలో సోమవారం విద్యుత్ పద్దుపై జరిగిన చర్చలో పాల్గొంటూ బావుల వద్ద మీటర్ల విషంలో సీఎం రేవంత్‌రెడ్డి రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్రం ఇచ్చే 30 వేల కోట్ల రూపాయలను వదులుకున్నామే కాని బోరు బావుల వద్ద మీటర్లు పెట్టేందుకు అంగీకరించ లేదని స్పష్టం చేశారు. కానీ సీఎం మాత్రం కేసీఆర్, మోదీ సంతకాలు పెట్టారని ఒక పత్రం పట్టుకొచ్చి చూపించారని, అందులో కొన్ని పదాలను వదలివేశారన్నారు. ఉదయ్ పథకంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ముందే చేరాయని, తర్వాతే తాము కూడా చేరామని పేర్కొన్నారు. అలాగే స్మార్ట్ మీటర్లతో డిస్కంలు చేరాయని, మీటర్ల విషయంలో ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని తేల్చిచెప్పారు. తమ హయంలో 24 గంటల విద్యుత్ అందించామ న్నారు. అయితే ప్రజలను, రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారని విమర్శించారు. 2014కు ముందు కరెంటు లైన్ల కింద ఇండ్లు కట్టుకున్నారని, చాలా వరకూ వాటిని తొలగించామని చెప్పారు. తెలంగాన ఏర్పాటు నాటికి 7 వేల మెగావాట్లు ఉండగా, 2024 నాటికి 19483 మెగావాట్ల సామర్ధ్యనికి పెంచామని వివరించారు. అంటే పదేళ్లలో 11 వేల మెగవాట్ల సామర్థ్యం పెరిగిందని తెలిపారు. 2014కు ముందు విద్యుత్ పీక్ డిమాండ్ 5661 మెగావాట్లు ఉండగా, తాము అధికారంలోకి వచ్చాక పీక్ డిమాండ్ 15497 మెగావాట్లకు చేరుకుందని పర్కొన్నారు. తాము తెలంగాణ కోసం ఎన్నో మంచి పనులు చేశామని తెలియచేశారు. కరెంటు తలసరి వినియోగంలో తెలంగాణ అగ్ర స్థానంలో ఉందని చెప్పారు.

# విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసిన బిఆర్ఎస్

### అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యులు రాజగోపాల్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** విద్యుత్ రంగాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని కాంగ్రెస్ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. రైతుల కోసం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ తెచ్చాన్నారు. అసెంబ్లీలో విద్యుత్ పద్దుపై సోమవారం జరిగిన చర్చలో మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలోనే విద్యుత్ రంగం అభివృద్ధి చెందిందన్నారు. యూపీఏ సర్కార్ ముందు చూపుతో కరెంట్ కష్టాలు తీర్చిందని తెలిపారు ముఖ్యమైన అంశంపై చర్చ జరిగే సమయంలో ప్రతిపక్ష నేత లేకపోవడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. సభకు రాని ప్రతిపక్ష నేత ఎందుకని ప్రశ్నించారు వెంటనే రాజీనామా చేసి బిఆర్ఎస్ సభ్యులలో ఒకరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఏమిటో అందరికీ తెలుసునన్నారు. విద్యుత్ కొనుగోళ్లపై కమిష్ విచారణ జరుపుతుందని వెల్లడించారు.



యాదాద్రి పవర్ ప్లాంట్ విషయంలో ఆలోచించాలని అప్పటి ప్రభుత్వాన్ని తాను కోరినట్లు చెప్పారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణం పనులను 7,090 కోట్ల రూపాయలతో ప్రారంభించి 10 వేల కోట్ల రూపాయలకు పెంచారని ఆరోపించారు. రామగుండం ప్లాంట్ ఏర్పాటు అంశం రాష్ట్ర ఏర్పాటు చట్టంలోనే ఉందని తెలిపారు. ఫ్రీగా వస్తుందన్నది తీసుకోక వేల కోట్ల రూపాయలు అప్పు చేసి కొత్తది కట్టడానికి అప్రూవల్ ఇచ్చారని విమర్శించారు. భద్రాద్రి పవర్ ప్లాంట్‌లో పాత పరికరాలు వాడారని చెప్పారు. దీంతో భద్రాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఎప్పుడూ రిపేర్లు వస్తున్నాయని పేర్కొన్నారు. బాధ్యతా రాహిత్యంగా పరిపాలించారని ధ్వజమెత్తారు. మిగులు బడ్జెట్‌తో వచ్చిన రాష్ట్రాన్ని అంతా అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. యాదాద్రి, కాళేశ్వరం కేసీఆర్ ఐడియానే అని విమర్శించారు. 100 మంది కౌరవులు లాగ అసెంబ్లీలో కొడతానికి వచ్చారని వ్యాఖ్యానించారు. ప్రతీ గ్రామంలో వైర్లు వేలాడుతున్నాయని చెప్పారు. దుర్మార్గపు పాలన చేస్తే ప్రజలు తిరగబడతారని పేర్కొన్నారు. దుర్మార్గపు పాలన చేస్తే ప్రజలు తిరగబడతారన్నారు. సారు కారు సర్కారు 16 అన్న కేసీఆర్ బిఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. రైతులతో పాటు, అన్ని వర్గాల అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విద్యుత్ విషయంలో తమ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉండబట్టే దానిపై విచారణ జరిపి మరిన్ని వాస్తవ విషయాలను ప్రజలకు తెలియచేస్తామని చెప్పారు.



వికారాబాద్-కృష్ణ రైల్వేలైన్ రూట్‌మ్యాప్‌ను సిఎంకు వివరిస్తున్న రైల్వే శాఖ అధికారులు

## వికారాబాద్-కృష్ణ రైల్వేలైన్‌పై సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

### రైల్వే రూట్‌మ్యాప్‌ను వివరించిన రైల్వేశాఖ అధికారులు

**కొడంగల్, జులై 29, ప్రభాతవార్త:** వికారాబాద్-కృష్ణ రైల్వే లైన్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైల్వేశాఖ అధికారులతో సమీక్షా నిర్వహించారు. సోమవారం అసెంబ్లీలో నిర్వహించిన సమీక్షలో ముఖ్యమ ంత్రి రేవంత్‌రెడ్డికి రైల్వే లైన్ రూట్ మ్యాప్ గురించి రైల్వేశాఖ చీఫ్ ఇంజనీర్ సుబ్రమణయన్ వివరించారు. వికారాబాద్, పరిగి, కొడంగల్, నారాయణ పేట్, మక్తల్ మీదుగా రూ.3500 కోట్లతో 145 కిలోమీటర్ల మేర ఏర్పాటు చేయనున్న రైల్వే లైన్ రూట్ మ్యాప్‌పై సీఎం రేవంత్‌రెడ్డి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పరిగి, నారాయణపేట్, మక్తల్ ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, పర్ణికరెడ్డి, వాకాటి శ్రీహరితోపాటు రైల్వేశాఖ అధికారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ఒక్కపైసా మంజూరు కాలేదు

### బిజెపి ఎమ్మెల్యే ధన్‌పాల్

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త :** నా నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని నిజామాబాద్ అర్బన్ బీజేపీ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా కనీసం 100 మీటర్ల కొత్త రోడ్లయినా వేయలేకపోయానని పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం కొడంగల్‌కు కేటాయించిన నిధులలో కనీసం పది శాతం నిధులు కేటాయించినా తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటానని చెప్పారు. నిజామాబాద్ అర్బన్‌లో గత ప్రభుత్వం నిర్మించిన ఐటీ టవర్‌లో ప్రతిష్టాత్మక సంస్థలు ఏవీ కార్యాలయాలు ఏర్పాటు చేయలేదనీ, దీంతో చాలా వరకు ఖాళీగా ఉందని చెప్పారు. పార్టీలకు అతీతంగా ఏ ప్రభుత్వం ఉన్నా ఎలాంటి పక్షపాతం లేకుండా నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని సూచించారు.

## పదోన్నతి పొందిన 30వేల మంది ఉపాధ్యాయులతో సీఎం మీటింగ్

### ఆగస్టు 2న ఎల్‌బి స్టేడియంలో సమావేశం

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత నెలలో పదోన్నతులు పొందిన 30వేల మంది ఉపాధ్యాయులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నారు. ఆగస్టు 2న మధ్యాహ్నం 3 గంటలకి హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఈ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన సమావేశం ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం సంబంధిత ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. డీజీపీ జితేందర్, ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్ర వెంకటేశం, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు పాల్గొన్నారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంత పెద్ద సంఖ్యలో రాష్ట్రంలోని ఉపాధ్యాయులకి పదోన్నతులు కల్పించడం జరిగిందని, ఈ పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులందరితో ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడేందుకు ఆగస్టు 2న సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఎల్‌బీ స్టేడియంలో సుమారు 30వేల మందికి రైన్ ప్రూఫ్ టెంట్ సౌకర్యం కల్పించాలని, వివిధ జిల్లాల నుంచి వచ్చే ఉపాధ్యాయులకి తగు పార్కింగ్ ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులను సీఎస్ ఆదేశించారు. సమావేశ ప్రాంగణంలో కావలసిన మంచినీరు పారిశుద్యం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్

**న్యూఢిల్లీ, జులై 29:** సిబిఐ దర్యాప్తు చేస్తున్న ఎక్సైజ్ పాలసీ కేసులో రెగ్యులర్ బెయిల్ కోరుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును ఢిల్లీ హైకోర్టు సోమవారం రిజర్వ్ చేసింది. విచారణ సందర్భంగా కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వరాదని సిబిఐ వాదించింది. తమ విచారణలో కొత్త విషయాలు వెలుగు చూశాయని, వాటిని కొత్త ఛార్జిషీటులో ప్రస్తావించామని, రౌస్ అవెన్యూ కోర్టులో సోమవారం ఉదయం దానికి దాఖలు చేసామని కోర్టుకు విన్నవించింది. తమ విచారణలో కేజ్రీవాల్‌పై మరికొన్ని సాక్ష్యాలు వెలుగు చూశాయని, దర్యాప్తు కొనసాగుతోందని తెలిపింది. కేజ్రీవాల్ సహా ఆరుగురు వ్యక్తుల పేర్లు ఛార్జిషీటులో నమోదు చేసినట్లు అడ్వకేట్ డిపి సింగ్ కోర్టు దృష్టికి తెచ్చారు. ఇందులో అయిదుగురిని ఇంకా అరెస్టు చేయలేదని అన్నారు. పి.శరద్‌చంద్రరెడ్డి, దుర్గేష్ పాఠక్, వినోద్ చౌహాన్, ఆశిష్ మాథుర్, అమిత్ అరోరా పేర్లు కొత్త చార్జిషీట్‌లో చోటు చేసుకున్నట్లు తెలిపారు. కంప్యూటర్‌లో సేవ్ చేసేందుకు ఎక్సైజ్ పాలసీ కాపీని విజయ్‌నాయకర్ తెచ్చినట్లు మనీష్ సిసోడియా కింద ఉండే ఐఎఎస్ అధికారి సి.అరవింద్ సాక్ష్యమిచ్చారని, ఆ సమయంలో అరవింద్ కేజ్రీవాల్ కూడా ఉన్నట్లు చెప్పారని, దానిని బట్టి ఈ కేసులో కేజ్రీవాల్ ప్రత్యక్ష ప్రమేయం ఉందనే విషయం తెలుస్తోందని సిబిఐ న్యాయవాదివాదించారు.

మంత్రివర్గం నేతగా ఎక్సైజ్ పాలసీపై కేజ్రీవాల్ సంతకం చేశారని, కేసులో ప్రధాన సూత్రధారి ఆయనేనని పేర్కొన్నారు. కాగా, సిబిఐ న్యాయవాది వాదనను కేజ్రీవాల్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి తోసిపుచ్చుతూ, ఢిల్లీ ముఖ్యమంత్రిపై ఎలాంటి ప్రత్యక్ష సాక్ష్యం లేదన్నారు. విజయ్ నాయకర్ ప్రధాన నిందితుడిగా సిబిఐ చెబుతోందని, అయితే సిబిఐ కేసులో ఆయనకు చాలాకాలం క్రితమే బెయిల్ వచ్చిందని వాదించారు. కేజ్రీవాల్‌ను కేసులో సూత్రధారిగా సిబిఐ వాదిస్తున్నప్పటికీ దానిపై మాట్లాడటం లేదని అన్నారు. 2021లో పాలసీని పబ్లిష్ చేశారని, ఎక్సైజ్ పాలసీ సంస్థాగత నిర్ణయమని చెప్పారు. ఈ కేసులో సిబిఐ వద్ద ఎలాంటి ప్రత్యక్ష సాక్షాలు లేవని, స్వాధీనం చేసుకున్నవి కూడా ఏమీ లేవన్నారు. ఇదొక రూమర్ మాత్రమేనని వాదించారు.

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ స్టేట్ లిమిటెడ్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రత్యేక వివరణ నం.eMZ-06/2024-25
టెండర్ ప్రకటన నం.7/24-25 (పత్రికా ప్రకటన)
హైదరాబాద్ సౌత్ సర్కిల్ యొక్క చార్మినార్ డివిజన్ ఫలక్‌నుమా సబ్-డివిజన్ యొక్క ఫలక్‌నుమా సెక్షన్‌లో ఫలక్‌నుమా ప్యాలెస్ వెనుకవైపు 2BHK ఫరూఖ్‌నగర్ క్వార్టర్స్ కొరకు క్యాపిటల్ పనుల క్రింద 10 No.100 KVA DTRs టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హౌసింగ్-1)తో వెంబడి ఫలక్‌నుమా సబ్‌స్టేషన్‌లో 11 KV VCB స్థాపించుటచే, 843+135= 978 KW యొక్క మొత్తం లోడ్ 5 KW ఒక్కొక్క మేకింగ్ యొక్క 27 నం.3-Ph కమర్షియల్ సర్వీసులు, మరియు ఒక్కొక్క 1 KW యొక్క 843 No. S-Ph డొమెస్టిక్ సర్వీసులు అనగా 870 నం. సర్వీసులకు LT సరఫరా యొక్క విస్తరణ పనుల కొరకు అర్హులైన ఏజెన్సీల నుండి ఇ-టెండర్ కొరకు టెండర్లు కోరబడుతున్నవి. ఈ విషయంలో ఏమైనా తదుపరి సమాచారానికి వెబ్‌సైట్ www.tender.telangana.gov.in మరియు www.tgsouthernpower.org నుండి చూడవచ్చును.
సం/- చీఫ్ ఇంజనీర్, ఆపరేషన్ మెట్రో జోన్, హైదరాబాద్
DIPR.No.2236-PP/CL/Advt/1/2024-25, తేది: 27.07.2024

# సిమ్‌కార్డుల మోసాలపై తెలంగాణ పోలీసుల అధ్యయనం

### టెలికాం శాఖతో పాటు వినియోగదారులకు కీలక సూచనలు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా పెరిగిపోతున్న సిం కార్డుల మోసాలపై తెలంగాణ పోలీసులు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి), డేటా సైన్స్ ఇన్‌స్టిట్యూట్, సెంటర్ ఫర్ సైబర్ ఎక్సలెన్స్ సెక్యూరిటీ సంయుక్తంగా ఓ అధ్యయనం చేబట్టింది. ఇందులో అనేక అంశా లను పరిశీలించిన తరువాత టెలికాం శాఖతో పాటు వినియోగదారులకు పోలీసులు కీలక సూచనలు చేశారు. టెలికాం సిం సబ్‌స్క్రిప్షన్ ఫ్రాడ్స్, గ్లోబల్ పాలసీ ట్రెండ్స్, రిస్క్ అసెస్ మెంట్స్ అండ్ రికమెం డేషన్స్ పేరిట చేబట్టిన ఈ అధ్యయనానికి సంబంధించి సోమవారం కమాండ్ కంట్రోల్‌లో గల సైబర్ సెక్యూరిటీ బ్యూరో కార్యాలయంలో ఒక బుక్‌లెట్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సైబర్ సెక్యూరిటీ బ్యూరో అదనపు డిజి శిఖా గోయల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిం కార్డుల మోసాలు రోజువారి సైబర్ నేరాలలో ముఖ్యమైనదిగా మారిందని అన్నారు. ఈ క్రమంలో సిం కార్డులు ఇచ్చే ముందు ఆయా కంపెనీలు సంబంధిత వ్యక్తులు లేదా సంస్థల గురించి అనేక అంశాలను పరిశీలన చేయాలని ఆమె కోరారు. దీనివల్ల ఈ తరహా మోసాలను నివారించ వచ్చని ఆమె తెలిపారు.




ప్రపంచ వ్యాప్తంగా అన్ని టె లికాం మోసాలలో 35 నుంచి 40 శాతం మోసాలు సిం కార్డుల ద్వారానే వుంటున్నాయని ఆమె తెలిపారు. దీనివల్ల టెలికాం రంగానికి ఏటా 3600 బిలియన్ల నష్టం వాటిల్లుతుందని శిఖా గోయల్ తెలిపారు. పోలీసులతో పాటు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి), డేటా సైన్స్ ఇన్‌స్టిట్యూట్, సెంటర్ ఫర్ సైబర్ ఎక్సలెన్స్ సె క్యూరిటీ చేబట్టిన అధ్యయనంలో ఐఎస్‌బి ప్రొఫెసర్ మనీష్ గంగవార్, డాక్టర్ శృతి మంత్రితో పాటు పోలీసు శాఖ తరపున గ్రే హౌండ్స్ అదనపు డిజి స్టీఫెన్ రవీంద్ర, నిజామాబాద్ పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ సింగన్వార్ తదితరులు పాల్గొన్నారని ఆమె తెలిపారు. ఈ అధ్యయనంలో అన్ని టెలికాం సర్వీస్ ప్రొవైడర్లలో నిలువవున్న సిఎఫ్‌లు, ఇతర డేటాను వాడినట్లు ఆమె తెలిపారు. తమ అధ్యయనంలో తప్పుడు పద్దతుల్లో సిం కార్డులు పొందుతున్న నేరగాళ్ల వల్ల టెలికాం రంగం నష్ట పోవడం తో పాటు సమాజానికి కూడా చేటు జరుగుతుందని శిఖా గోయల్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో సిమ్‌కార్డుల జారీ విషయంలో మరింత కఠిన నిబంధనలతో పాటు సురక్షిత పద్దతులను, భద్రతాపరంగా ఉన్నత విధానాలను అమలు చేయాలని టెలికాం కంపెనీలకు ఆమె సిఫార్సు చేశారు. ఇదే సమయంలో ప్రజలు కూడా తమ వ్య క్తిగత సమాచారాన్ని ఎవరితో షేర్ చేయకూడదని ఆమె కోరారు. ఈ విషయంలో అందరు జాగ్రత్తగా వుండాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

వార్త


వచ్చినవాడు మిత్రుడైనా, శత్రువైనా చిరునవ్వుతో స్వాగతం పలకడం ఉత్తమ లక్షణం.

-జాన్ సావంత్

# కాలుష్య కాసారాలు!

కాలకూట విషంగా మారుతున్న కాలుష్య విష వాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాలపైచట్టాలు చేస్తున్నారు.మరెన్నో చర్యలు తీసుకుంటున్నా కాలుష్యకాటుకు బలైపోతున్నవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్య పరిష్కరించడంలో పాలకులు ఇలానే జాప్యంచేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాక తప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు.జీవించే హక్కు కల్పించమని కోరుతూ ఎందరో కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల అభ్యర్థనలు ఆవేదన, అరణ్యరోదనలుగా మిగిలిపోతున్నాయి. కాలుష్యనియంత్రణ మండలిని ఏర్పాటు చేశారు. చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. అయినా అవేమీ ఈ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి.ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం దాదాపు అదుపు తప్పిపోయిందనే చెప్పొచ్చు. ఇప్పుడు ఆయా నగర పరిసర ప్రాంతాలతోపాటు గ్రామాలకు కూడా విస్తరిస్తున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడుదశాబ్దాల నాటికి నగరాల జనాభా మూడువందల కోట్లకుపైగా చేరుకుంటుందనిఅధికారుల అంచనాను బట్టి తెలుస్తున్నది. ప్రపంచ భూభాగంలో నగరాల వైశాల్యం కేవలం రెండు శాతానికి మించకపోయినా కాలుష్యం మాత్రం ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావంచూపేస్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా స్థూలదేశీయోత్పత్తిలో అరవైశాతం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పక్కర్లేదు. వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం గ్రామీణ ప్రాంతాన్ని అతలాకుతలం చేయడంలో వలసలు పెరిగిపోయాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాలు,నగరాల జనాభా యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. ముఖ్యంగా భారతదేశంలో పట్టణీకరణ అందుకోలేనంతగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా దాదాపు ఇరవైఎనిమిది కోట్లు ఉంటే ఇప్పుడది నలభై కోట్లకుపైగా పెరిగిపోయింది. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ కార్యక్రమం కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనం కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలు, జనాభాను అవి అందుకోలేకపోతున్నాయి. మురికివాడల నిర్మూలనకు ఒకపక్క భారీ ఎత్తున నిధులు వెచ్చించి ప్రయత్నాలు చేస్తున్నా మరొకపక్క అంతకు రెట్టింపు స్థాయిలో కొత్త కొత్త కాలనీలు, మురికివాడలు విస్తరించిపోతున్నాయి. దేశవ్యాప్తంగా నగరాల్లో ఉన్న వేలాది చిన్ననీటి వనరులు అదృశ్యమై వాటి స్థానంలో కాలనీలు ఏర్పడ్డాయి. మురికినీరు దారిలేకుండా పోతున్నది. కాలువలు ఆక్రమణకు గురయ్యాయి. ఫలితంగా జనావాసాలు నీటిలో మునిగిపోతున్నాయి. సాక్ష్యాత్తు దేశరాజధాని ఢిల్లీలోని రాజేంద్రనగర్‌లో శనివారం రాత్రి ఐఎఎస్ స్టడి సెంటర్‌లోకి వరదనీరు పోటెత్తడంతో సివిల్ శిక్షణ పొందుతున్న ముగ్గురు విద్యార్థులు అసువులు బాశారు. సాయంత్రం కురిసిన భారీవర్షానికి మురికికాలువల్లో నీరు పట్టక పొంగిపొర్లి సెల్లార్లో నిర్వహిస్తున్న సివిల్ సర్వీస్ కోచింగ్ సెంటర్ గ్రంథాలయంలోకి చొచ్చుకు వచ్చింది. గ్రంథాలయంలో చదువుకుంటున్న విద్యార్థులను ఒక్కసారిగా నీరు చుట్టుముట్టింది. ప్రమాద సమయంలో దాదాపు పద్దెనిమిది మందికిపైగా విద్యార్థులు ఉన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. మురికినీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో పరిస్థితి అదుపు తప్పింది. మిగిలినవారు ఎలాగో బయటపడగా ముగ్గురు మాత్రం అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. వర్షాకాలం వస్తుందంటే దేశంలో ఎన్నో నగరాలు ఎంతటి నీటి ముంపునకు గురవుతున్నాయో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని చెబుతున్నా యేడాదియేడాదికి ఈ నీటికష్టాలు పెరిగిపోతూనేఉన్నాయి.భారత్‌లోని ఆరు మెట్రోనగరాల్లో పర్యావరణ,గాలి,నీటినాణ్యత అటవీ విస్తీర్ణం, పచ్చదనం, వాతావరణ మార్పులు, చెత్త నిర్వహణ ప్రాతిపదికపై సర్వేనిర్వహిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి.విస్తరణ, తదితర అంశాలు ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడంవల్ల తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నది.ఢిల్లీ,కోల్‌కతా,ముంబాయి, చెన్నైలో వాయుకాలుష్యం తీవ్రంగా ఉండగా, తర్వాత స్థానంలో పారిశ్రామిక కాలుష్యం బెంగళూరులో పరిస్థితి మరో రకంగా ఉంది. నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో అధికశాతం దుమ్ముధూళి చేరుతుండడంతో రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఇక ఢిల్లీతోపాటు హైదరాబాద్, ముంబాయి,తదితర నగరాల్లో నీటికాలుష్యం వాయుకాలుష్యానికి తోడు కావడంతో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. వర్షపునీటికి ఏర్పాటు చేసిన పైప్‌లైన్లో మురికి నీరుతోపాటు చెత్తాచెదారం చేరుకోవడంతోపాటు వాటిని సకాలంలో ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసే విషయం విస్మరించడం వల్ల మురికినీరు వరదనీరు రెండు కలిసి జనావాసాలను ముంచేస్తున్నాయి.ప్రభుత్వాల విధానాలు, కొందరు అధికారుల అవినీతి,అసమర్థత, అంతులేని నిర్లక్ష్యం కారణంగా సమస్యరోజుకింత పెరిగిపోతున్నది. ముఖ్యంగా వర్షాకాలంలో దుర్గంధపూరితమైన వాసన వెదజల్లుతూ వరదనీరు, మురికినీరు కలిసి జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నా కాలుష్యనియంత్రణ మండలి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ముఖ్యంగా వర్షాకాలంలో నీటికాలుష్యంతోపాటు మురికినీరు, వరదనీరు జనజీవనాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు వీటి నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతోపాటు ప్రజల్లో కూడా అవగాహన పెంచాల్సి ఉంది.

మంచివాడు బానిసగా ఉన్నా స్వతంత్రుడే, చెడ్డవాడు రాజైనా బానిసే.



సెయింట్ అగస్టిన్

మనకుగల శక్తిని బట్టి మనలను మనం అంచనా వేసుకుంటాం. మనం చేసిన పనులను బట్టి ఇతరులు మనలను అంచనా వేస్తారు.



జేన్ పోర్టర్

# ప్రజావాక్కు



## కోవిడ్ సేవలకు గుర్తింపు లేదా?

రెండేళ్ల క్రితంరెండేళ్లపాటు ప్రపంచాన్నివణికించిన కరోనా మహమ్మారి గురించి ఎవరమూతేలిగ్గా మర్చిపోలేం. మన దేశంలో కూడా అత్యధిక మరణాలు, ఆర్థిక ఇబ్బందులు దశలవారీగా నమోదవుతున్నా, నిలిచిపోరాడి గెలిచాం. ఆ ఆపత్కాలంలో ముఖ్యంగా వైద్యసిబ్బంది, పోలీసు, శానిటేషన్ సిబ్బంది ముందు వరుసలో ప్రాణాలకు తెగించి సేవలందించారు. నాడుముఖ్యంగా ప్రభుత్వం, సమాజం 'మీ మేలు మరిచిపోమంటూ' పళ్లాలు మోగించి, చప్పట్లు కొట్టి,కొవ్వొత్తులు వెలిగించి కృతజ్ఞతలుతెలిపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొవిడ్ సేవల్నిఅందించిన వారిని వీరులుగా కీర్తించి తగు ప్రతిఫలం ఇస్తామని హామీ ఇచ్చాయి. వృత్తిధర్మంలో ఉండి మరణించిన వారి కుటుంబాలకు పెద్ద మొత్తంలో ఆర్థికసాయం,సేవలందించిన వారికి భవిష్యత్‌లో ఉద్యోగాలలో ప్రాధాన్యత ఇస్తామని చెప్పాయి. అయితే ఆమాటలెంతవరకూ కార్యరూపం దాల్చాయోతెలియదు.ప్రభుత్వాలు ఆ లెక్కల్ని ప్రజల ముందు ఉంచాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## నిరుద్యోగ భృతికన్నా ఉపాధి మిన్న

ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం ద్వారా నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు కృషిచేయాలి. ఐ.టిరంగాన్ని అభివృద్ధి చేయడంతోపాటు, వివిధ రకాలైన కొత్త పరిశ్రమలను నెలకొల్పటంద్వారాయువతకు ఉద్యోగఅవకాశాలను కల్పించి నట్లవుతుంది. మనదేశంలో నేడు లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉపాధి లేక అవస్థలు పడుతున్నారు. వీరికి నెలవారీ నిరుద్యోగ భృతి ఇవ్వచూపుతున్నారు. భృతి కన్నా ఉపాధి అవకాశాల కల్పనే శరణ్యం.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

## రాష్ట్ర అభివృద్ధి చేపట్టాలి

ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ హయాంలో ఎక్కువ అభివృద్ధి సాధించాలి. ఆంధ్రప్రదేశ్‌లో పరిష్కారం కాకుండా ఉన్న సమస్యలకు పరిష్కారంలభించాలి.యువతకు మెండుగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. బాగా ధ్వంసమైన రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలి. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పవలసిన అవసరం చాలా ఉంది. రాష్ట్ర అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరించాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## వరద నీటిని ఒడిసి పట్టాలి

ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి వరద ప్రవాహం కొనసాగుతుండగా,కృష్ణలోకి కూడా వరద ప్రవాహం పెరగడంతో శ్రీశైలం డ్యాం నిండి, కిందకు నీరు వదిలే పరిస్థితి వచ్చింది. జులై మాసంలోనే ఈ విధంగా వరద నీరు రావడంతో సంతోషదాయకం.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వస్తున్న నీటిని వస్తున్నట్లుగా వివిధ జలాశయాల్లోకి మళ్లించాలి. శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి చేసుకుంటూ దిగువన నాగార్జున సాగర్‌కి వరదనీటిని వదలవచ్చు. రుతుపవనాల ప్రభావం ఇంకా రెండు నెలలపాటు కొనసాగుతుంది. కనుక ప్రభుత్వం గరిష్ట స్థాయిలో నీటి వినియోగంపై దృష్టి పెట్టాలి. అలాగే పురుషోత్తపట్నం వద్ద నిర్మించిన గోదావరి ఎత్తిపోతల పథకం ద్వారా ఏలేశ్వరం జలాశయాన్ని నింపాలి.అందుకు కావలసిన అనుమతుల కోసం కృషి చేయాలి.ఇదే సందర్భంలో సాధ్యమైనంతవరకు అన్ని సాగునీటి వనరులు, వ్యవస్థను పటిష్టం చేసి నీరు వృథా పోకుండా జాగ్రత్తపడాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## రోడ్లపై గుంతలను పూడ్చాలి

గ్రామాల్లో, పట్టణాల్లో ఎక్కడ చూసినా రహదారులు గుంతలమయంగా ఉంటున్నాయి.గుంతలను పూడ్చేందుకు చాలా గ్రామాల్లో, పట్టణాల్లో తగిన చర్యలు తీసుకోవడం లేదు. గుంతలమయమైన రోడ్లపై వాహనాలను డ్రైవింగ్ చేయడం అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. వాహనాల విడిభాగాలు దెబ్బతింటున్నాయి. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా రహదారులపై గుంతలను పూడ్చేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

## పేదల కోసమే సంక్షేమ పథకాలు

బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పది ఎకరాలు అంతకన్నా ఎక్కువ వ్యవసాయ భూమి ఉన్న మోతుబరి రైతులకి రైతుబంధు, అపార్ట్‌మెంట్ ఓనర్లకి, మూడునాలుగు ఇళ్లు ఉన్నవారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారికి, వ్యాపారస్తులకి, ఏదోవిధంగా డబ్బులు సంపాదించుకుంటున్న వారికి ఆసరా పెన్షన్లు, పేదలు అందుకోవలసిన సంక్షేమ పథకాల ఫలాలను ధనవంతుల దోసిట్లో పోసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోను ఇలాంటి పొరపాట్లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ పొరపాట్లను ఆపటం కోసం పాలకులు అధికారులను నియమించి సర్వే చేయించాలి.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# వ్యవస్థలు రాజ్యాంగ పరిధులను అతిక్రమించకూడదు!

*గవర్నర్లు రాజ్యాంగం విధించిన పరిమితులను అధిగమించి స్వతంత్ర నిర్ణయాలు, ప్రజాప్రభుత్వాలకు వ్యతిరేకంగా తీసుకోవటం ఎంతవరకు సముచితం అన్నది ఇప్పుడు సుప్రీంకోర్టు నిర్ణయించాల్సిన అంశంగా మారటం ప్రజాస్వామ్యానికీ, ఫెడరల్ వ్యవస్థకూ మంచిది కానేకాదు. అధికారాల విభజన రాజ్యాంగం ప్రకారం జరిగినప్పుడు ప్రతిసారీ న్యాయం పేరిట న్యాయవ్యవస్థ తలుపులు తట్టడం అటు కేంద్రప్రభుత్వానికి ఇటు రాష్ట్రాలలోని ప్రభుత్వాలకూ తలవొంపులుగానే భావించక తప్పదు. భారతదేశంలోని అన్ని వ్యవస్థలూ ఇప్పటివరకూ రాజ్యాంగాన్ని అతిక్రమించకుండా ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం క్రమంతప్పకుండా ఎన్నికలు జరుపుకుంటూ ప్రజాస్వామ్యానికి తలమానికంగా నిలిచాయి. పొరపాట్లు ఏ వ్యవస్థకైనా సహజం. చిత్తశుద్ధితో సరిదిద్దుకొని ఎవరి పరిధులలో వారు వ్యవహరిస్తే ఫెడరలిజానికి వన్నెతెచ్చిన వారవుతారు.*



రావులపాటి సీతారాంరావు

కొన్ని రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తున్నవేళ గవర్నర్ల పాత్రను పునర్విచారణ చేసుకోవాల్సిన అవసరం మేధావులకే కాదు రాజకీయ నాయకులకూ,పౌరులకూ కూడా ఉంది. గవర్నర్లు, రాష్ట్రపతులు, రాజ్యాంగం ప్రకారం గౌరవస్థానాలకు పరిమితమై కొన్ని సందర్భాల్లోనే రాష్ట్రాల విషయాలలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం పాలన నిరాఘాటంగా సాగడానికి మాత్రమే ఏర్పడుతుంది. రాష్ట్రానికి హెడ్ గవర్నర్ అయితే కేంద్రానికి హెడ్ రాష్ట్రపతి. రాజ్యాంగంలో నిర్వచించిన విధులను మాత్రమే వారు నిర్వర్తించాలి. ముఖ్యమంత్రి రాష్ట్రంలో ప్రధాని కేంద్రంలో ప్రజల చేత ఎన్నుకోబడ్డ నాయకులుగా కేబినెట్‌ను ఏర్పరుచుకొని పాలన సాగించాలి. ప్రజల చేత ఎన్నుకోబడ్డ మెజార్టీ శాసనసభ్యులు, లోక్‌సభ సభ్యులు ముఖ్యమంత్రిని రాష్ట్రంలో, ప్రధానిని కేంద్రంలో ఎన్నుకోవటం చేత వారికి పాలనాధికారాలు సంపూర్ణంగా సంక్రమిస్తాయి. పేరుకు మాత్రమే గవర్నరు, రాష్ట్రపతి ప్రభుత్వాలకు పెద్దలుగా ఉంటారు. అన్నీ వారి పేరు మీద వారి రాజ్యాంగ ముద్ర మీదనే గవర్నమెంటు ఆదేశాలు వెలువడతాయి. కానీ ఆదేశాలు ప్రత్యక్షంగా ఇచ్చేది కేబినెట్‌తో కూడిన ముఖ్యమంత్రి, కేబినెట్‌తో కూడిన ప్రధానమంత్రి మాత్రమే. అధికారాలను ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్, జ్యుడిషియరీలకు విభజించటం వల్ల రాజ్యాంగం ఏర్పరిచిన హద్దులలోనే పాలన సాగుతుంది.కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన వ్యాజ్యం వల్ల మళ్లీ గవర్నర్ల అధికారాల మీద, వారు ఎంతవరకు రాష్ట్ర ప్రభుత్వాలు చేసే చట్టాలలో తలదూర్చవచ్చు అన్న సమస్య చర్చకు వచ్చింది. సుప్రీంకోర్టు, గవర్నర్లు లెజిస్లేచర్ పాస్ చేసిన బిల్లులకు ఆమోదం తెలపకుండా (ఏళ్ల తరబడి) రాష్ట్రపతికి పంపటంతోపాటు వాటి మీద రాష్ట్రపతి సెంటర్ సలహా మేరకే నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు సబబు అన్న విషయంలో నిర్ణయం వెల్లడించాల్సిన అవశ్యకత తెర మీదకు రావటం ఒక విధంగా ఫెడరల్ వ్యవస్థలో ఇలాంటి సున్నిత సమస్యలలో చట్టం ఏంచెబుతుంది. అన్నది ఖరాఖండిగా అత్యున్నత న్యాయస్థానం పరిష్కరించటంమంచిదే. కేరళ గవర్నర్ రెండేళ్ల నుంచీ ఆమోదం తెలపకుండా ఏడు బిల్లులను రాష్ట్రపతికి పంపడం జరిగింది. రాష్ట్రపతికి స్వయం నిర్ణయం తీసుకొనే అధికారం లేకపోవడంతో రాష్ట్రపతి కేంద్రప్రభుత్వ సలహా మీద ఆధారపడవల్సిందే. రాష్ట్రపతి కేంద్ర ప్రభుత్వ సలహా మీద ఆధారపడవల్సిందే. రాష్ట్రపతి ఈ బిల్లుల విషయంలో నాలుగిట్లో ఎటూ నిర్ణయించలేదు. ఈ బిల్లులు సెంటర్ - స్టేట్ విషయాలకు సంబంధించినవి కావు. నాలుగు బిల్లులను రాష్ట్రపతి కారణాలు చెప్పకుండా 'విత్‌హోల్డ్' చేయటంతో కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాల్సిన అగత్యం వచ్చింది.ప్రజల సంక్షేమం విషయంలో తలపెట్టిన చట్టాలను ఆపటం న్యాయమా అన్నది ఇప్పుడు సుప్రీంకోర్టు ముందువున్న ప్రశ్న! ఆగస్టు 20కి ఈ వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కేరళ తరపు లాయర్లు తమ వాదనలలో ఒక విషయం సుప్రీం



కోర్టు ముందు స్పష్టపరిచారు.సున్నితమైన బాలెన్సు రాజ్యాంగం ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రం-కేంద్రం మధ్య ఏర్పరిచింది. అధికార యంత్రాంగం (చీఫ్ ఎగ్జిక్యూటివ్) బిల్లులను డ్రాఫ్ట్ రూపంలో తయారు చేసి లెజిస్లేచర్ ముందు ఉంచింది. లెజిస్లేచర్ బిల్లులను పాస్ చేసింది. గవర్నర్ ఆమోదం తెలపకుండా రెండేళ్లు బిల్లులను అట్టిపెట్టి రాష్ట్రపతికి పంపటంతో లెజిస్లేచర్ పాస్‌చేసిన బిల్లులు చట్టాలుగా రూపుదిద్దుకోలేదు. ఇది చాలా విచారకరమైన విషయం. సుప్రీంకోర్టు ఈ విషయంలో న్యాయం చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. గవర్నర్ ఏ సందర్భాలలో బిల్లులను తిరస్కరించాలనో, అట్టిపెట్టి రాష్ట్రపతికి రిఫర్ చేయాలో స్పష్టంగా తేల్చాలి. అలాకాని పక్షంలో రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసినట్లే. కేరళ ప్రభుత్వం వాదనలమీద కేంద్రానికి నోటీసులుజారీ చేసింది. అదే విధంగా వెస్ట్ బెంగాల్ ప్రభుత్వంవేసిన వేరే వ్యాజ్యంలో కూడా సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు పంపటం జరిగింది. ప్రజాస్వామ్య పద్ధతులు ఈ విధంగా గవర్నర్లు చేయడంతో నీరుకారిపోతాయన్నది ఈరాష్ట్ర ప్రభుత్వాల వాదనగా గుర్తించక తప్పదు.సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి సంబంధిత లాయర్లకు న్యాయపరమైన సమస్యలు (ఈవిషయంలో) ఏమిటి? అన్నది ఒక పద్ధతి ప్రకారం సుప్రీంకోర్టు ముందు ప్రవేశపెట్టే సుప్రీం నిర్ణయిస్తుంది అని ఆదేశాలు ఇవ్వటం గమనార్హం. తమిళనాడు రాష్ట్రానికి సంబంధించిన కేసులో కూడా లాయర్లు సుప్రీంకోర్టు ముందుకు వచ్చినప్పుడే కొన్ని బిల్లులు క్లియర్ అవుతున్నాయి. సుప్రీంకోర్టు 'పుష్' చేస్తేనే గవర్నరు నిర్ణయాలుతీసుకోవటం జరుగుతున్నది అని వారు చెప్పారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 14 (రైట్‌లు ఈక్వాలిటీ)ఆర్టికల్ 201 (ప్రొసీజర్ ఫర్ గ్రాంటింగ్ ఎసెంట్ టు బిల్స్)లను రాష్ట్రపతి కారణాలు ఇవ్వకుండా, కేంద్రం సలహా మేర నాలుగు బిల్లులను (కేరళకు సంబంధించినవి) విత్‌హోల్డ్ చేయడం అనేది రాజ్యాంగ పరిధులను పాటించకపోవడమే అన్నవిషయాన్ని కూడా న్యాయవాదులు కోర్టు ముందు ఉంచారు.ఎన్.డి.ఏ ప్రభుత్వ పాలనలోని గవర్నర్లు ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో బిల్లులను ఆమోదించకపోవటం, కొన్నినెలలు, సంవత్సరాల తరబడి 'విత్‌హోల్డ్' చేసి రాష్ట్రపతికి పంపటం, రాష్ట్రపతి కేంద్రప్రభుత్వం సలహామేర రిఫర్ చేస్తుండటం,తరచూజరుగుతున్న విషయమే. ఇప్పటికే కేరళతోపాటు, వెస్ట్‌బెంగాల్, తమిళనాడు ప్రభుత్వాలు సుప్రీంకోర్టును న్యాయం కోసం ఆశ్రయించాయి. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన అధికారాలతోపాటు స్వతంత్ర కూడా రాజ్యాంగం ప్రకారం ఉంది. ప్రజలచేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలు రాష్ట్రాలలో ప్రజాస్వామ్య పద్ధతులలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి సంబంధిత చట్టాలు చేయక తప్పదు.అయిదేళ్ల పరిమితిలో ఈ ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చక తప్పదు. ఎన్నికల మేనిఫెస్టో పాటించకపోతే ప్రజలే కాదు, ప్రతిపక్షంలోనివారు కూడా తప్పుపడ్తారు. అలాంటి పరిస్థితులలో కావాలని కేంద్రం చేత నియమించబడ్డ గవర్నర్లు రాజ్యాంగం విధించిన పరిమితులను అధిగమించి స్వతంత్ర నిర్ణయాలు, ప్రజాప్రభుత్వాలకు వ్యతిరేకంగా తీసుకోవటం ఎంతవరకు సముచితం అన్నది ఇప్పుడు సుప్రీంకోర్టు నిర్ణయించాల్సిన అంశంగా మారటం ప్రజాస్వామ్యానికీ, ఫెడరల్ వ్యవస్థకూ మంచిది కానేకాదు. అధికారాల విభజన రాజ్యాంగం ప్రకారం జరిగినప్పుడుప్రతిసారీ న్యాయం పేరిట న్యాయవ్యవస్థ తలుపులు తట్టడం అటు కేంద్రప్రభుత్వానికి ఇటు రాష్ట్రాలలోని ప్రభుత్వాలకూ తలవొంపులుగానే భావించక తప్పదు. భారతదేశంలోని అన్ని వ్యవస్థలూ ఇప్పటివరకూ రాజ్యాంగాన్ని అతిక్రమించకుండా ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం క్రమంతప్పకుండా ఎన్నికలు జరుపుకుంటూ ప్రజాస్వామ్యానికి తలమానికంగా నిలిచాయి. పొరపాట్లు ఏ వ్యవస్థకైనా సహజం. చిత్తశుద్ధితో సరిదిద్దుకొని ఎవరి పరిధులలో వారు వ్యవహరిస్తే ఫెడరలిజానికి వన్నెతెచ్చిన వారవుతారు. •

# మిత్రదేశాలు శాంతి సుస్థిరత లక్ష్యాలను చేరుకుంటాయా?

డా.చిట్యాల రవీందర్


భారత్ -రష్యా సంబంధాలు అనేక దశాబ్దాల పాటు సమగ్ర సహకారం, సఖ్యత, పరస్పర విశ్వాసంతో కూడిన ప్రత్యేక సంబంధాలు. ఈ రెండు దేశాలు విభిన్న రంగాలలో సహకారం కొనసాగిస్తూ, ప్రపంచస్థాయిలో ప్రాముఖ్యతను పొందాయి. భారత్, రష్యా (ముందుగా సోవియట్ యూనియన్) సంబంధాలు 1950ల నుండి ప్రారంభమయ్యాయి.1955లో జవహర్‌లాల్‌నెహ్రూ నికితా క్రుష్చేవ్ సమావేశం,భారత్-సోవియట్ బంధానికి నూతన దశను అందించింది. 1971లో ఇండో-సోవియట్ శాంతి, సఖ్యత, సహకారం ఒప్పందం, రెండు దేశాల మధ్య స్నేహాన్ని బలపరిచింది. భారత్, రష్యా మధ్య సంబంధాలు ప్రధానంగా త్రిపాక్షిక విధానాలపై ఆధారపడి ఉంటాయి. ఈ భాగస్వామ్యం సైనిక, ఆర్థిక, శాస్త్రీయ, సాంస్కృతిక రంగాలలో వ్యాప్తి చెందింది. రష్యా భారతదేశానికి ప్రధాన రక్షణ సరఫరాదారు. సుఖోయ్ యుద్ధ విమానాలు, మిగ్ యుద్ధ విమానాలు, ట్యాంకులు, జలాంతర్గామి వంటి రష్యా ఉత్పత్తులు భారత రక్షణవ్యవస్థలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. 2023లో, భారత్ రష్యా నుండి ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థను కొనుగోలు చేసింది. ఇది భారత వాయుసేనకు గణనీయమైన బలం కలిగించింది. భారత్-రష్యా మధ్య వాణిజ్య సహకారం కొనసాగుతోంది. 2023లో రెండు దేశాల మధ్య వాణిజ్యం సుమారు 15బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇంధన, ఉక్కు, రసాయనాలు, ఔషధ రంగాలలో వాణిజ్యం ముఖ్యమైనది. రష్యా నుండి ముడి చమురు, సహజవాయువు వంటి ఇంధన వనరులు భారత ఆర్థిక వ్యవస్థకు కీలకం. అంతరిక్షం, అణుశక్తి ఐటి రంగాలలో భారత్ రష్యా సహకారం ఉంది. 2021లో గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం భారత్‌లోని సంబంధిత శాస్త్రవేత్తలు రష్యాలో శిక్షణ పొందడం, ఈ సహకారం ఉదాహరణ. భారత్, రష్యా మధ్యసాంస్కృతిక సంబంధాలు బలమైనవి. సాహిత్యం, సినిమా, సంగీతం, కళలపరంగా పరస్పర మార్పిడి కొనసాగుతుంది. రష్యాలో భారతీయ సంగీతం, నృత్యం, యోగాపై ఆసక్తి పెరుగుతోంది. అలాగే భారతదేశంలో రష్యన్ సాహిత్యం, కళలు ప్రజాదరణ పొందుతున్నాయి.ప్రస్తుత కాలంలో, భారత్ రష్యా సంబంధాలు కొత్త మలుపులు తీసుకుంటున్నాయి. 2023లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పలుసందర్భాల్లో సమావేశమై, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేశారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధం విషయంలో కూడా భారత్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలు చేసి,రెండు దేశాల మధ్య స్నేహాన్ని కొనసాగించింది. భారత్,రష్యాసంబంధాలు భవిష్యత్తులో మరింత బలపడే అవకాశం ఉంది. రష్యా నుండి ఇంధన వనరులను సరఫరా చేయడం ద్వారా భారత్ ఇంధన భద్రతను బలోపేతం చేసుకోగలదు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో రష్యా సహకారం, భారత రక్షణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చగలదు. విద్య, కళలు, పర్యాటకం రంగాలలో పరస్పర మార్పిడి, రెండు దేశాల ప్రజల మధ్య అనుబంధాన్ని పెంచగలదు. భారత్, రష్యా సంబంధాలు అనేక దశాబ్దాలు పాటు స్థిరంగా కొనసాగుతూ, విభిన్న రంగాలలో సహకారాన్ని అందిస్తున్నాయి. భవిష్యత్తులో ఈ సంబంధాలు మరింత బలపడే అవకాశంఉంది. ప్రపంచ స్థాయిలో భారత్, రష్యా సంబంధాలు సుస్థిరత, శాంతి, అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడానికి సహకరించగలవు.మోడీ, పుతిన్ సమావేశం ప్రపంచ రాజకీయాల్లో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సమావేశం,రష్యా,ఉక్రెయిన్ యుద్ధం, ఇతర అంతర్జాతీయ అంశాలకు సంబంధించి శాంతి ప్రయత్నాలను చర్చించడంలో కేంద్రీకృతమైంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది.ఈ సంక్షోభంలో, భారత్ వంటి ప్రధానదేశాలు మధ్యవర్తిత్వం ద్వారా శాంతి నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోడీ పుతిన్ సమావేశం జరిగింది. వ్యూహాత్మక భాగస్వామ్యం, ఆర్థిక సహకారంపై కూడా చర్చ జరిగింది. రక్షణ, వాణిజ్యం, శాస్త్రీయ రంగాలలో భవిష్యత్తులో మరింత సహకారం కోసం ఇద్దరునాయకులు సంకల్పించారు. ఇంధన భద్రత,ఆహార సరఫ రా సంక్షోభం, ఆర్థిక స్థిరత్వంపై కూడా చర్చ జరిగింది. పుతిన్, యూరోపియన్ దేశాలతో పాటు, ఆసియా దేశాలకు కూడా ఇంధన సరఫరా భద్రతను కల్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. భవిష్యత్తులో ఈ సమావేశంఫలితాలు ప్రపంచస్థాయిలో శాంతి,సుస్థిరత లక్ష్యాలను చేరుకోవడంలో సహాయపడతాయి. •

# బాలల భద్రతతోనే వికసిత భారత్!



భువన్ రిభు

ప్రపంచంలోనే అత్యధిక పిల్లల జనాభాకు భారతదేశంనిలయం. సుమారు 442 మిలియన్ల మంది పిల్లలు, మరో విధంగా చెప్పాలంటే దేశ మొత్తం జనాభాలో 37 శాతం మంది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్నవారే. తాజా బడ్జెట్, రాబోయే రెండు బడ్జెట్లు ఒకతరం కలలను, సామర్థ్యాన్ని సద్వినియోగపర్చుకుని భారత భవిష్యత్తును రూపొందించడానికి మనముందున్న అవకాశాలు. నేటి విద్యావంతులు, ఆరోగ్యకరమైన పిల్లలు రేపటి దేశ సంపద. భారతదేశం విశ్వగురువు అవడానికి పయనిస్తున్నప్పుడు ఈ మార్గంలో పిల్లలను తీసుకెళ్లడం ముఖ్యం. బడ్జెట్ కేటాయింపులలో పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వడం అనేది ఎన్నుకునే ప్రక్రియా కాదు.అభివృద్ధి చెందుతున్న దేశానికి ఇదిఅవశ్యం.కానీ మనదేశ అత్యవసర విషయాలైన పిల్లలసమగ్ర అభివృద్ధి, అక్రమరవాణా, వెట్టిచాకిరి, దోపిడీ నుండి రక్షణ కల్పించడంలో కేంద్ర బడ్జెట్ 2024-25ఒక చేజారిన అవకాశంగానే భావించాలి. భారత రాజ్యాంగం ఆర్టికల్ 23లోని ప్రాథమిక హక్కులలో ఒకటిగా మానవ అక్రమ రవాణా శిక్షార్హమైనదిగా నిర్దేశించబడినప్పటికీ ఇలాంటివి జరుగుతూనే ఉన్నాయి. అనధికారిక రంగంలో బాలల వెట్టిచాకిరి, అక్రమ రవాణా దుష్పలితాలు వంటివి మనముందున్న చేదునిజాలు. ఇలాంటి సందర్భాలు తరచుగా జరగకపోయినా, కొట్టి పారేయలేనివి. ఇటువంటి కేసులు వెలుగులోకి వచ్చినప్పుడు మేజిస్ట్రేట్ లేదా సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ఆ వ్యక్తి వాస్తవానికి వెట్టి, బానిసకార్మికుడా కాదా అని తెలుసుకోవడానికి విచారణ నిర్వహిస్తారు. ఈ ధృవీకరణ తరువాత, పిల్లవాడిని వెట్టి లేదా బానిస కార్మికుడిగా ప్రకటించి, అతనికి లేదా ఆమెకు 'విడుదల ధృవీకరణ పత్రాలు' జారీ చేయబడుతుంది. సెంట్రల్ సెక్టర్ స్కీమ్ ఫర్ రిహాబిలిటేషన్ ఆఫ్ బాండెడ్ లేబర్ ప్రకారం కోర్టు నిందితుడిని దోషిగా నిర్ధారించిన తర్వాత, వేశ్యగృహం, మసాజ్ పార్లర్, ప్లేస్మెంట్ ఏజెన్సీ లేదా అక్రమ రవాణా వంటి లైంగిక దోపిడీ నుండి అతన్ని లేదా ఆమెను రక్షించినట్లయితే, అటువంటి పిల్లలకు మూడు లక్షల రూపాయల వరకు పరిహారం లభిస్తుంది. 2017, 2024 మధ్య 151 మంది బాలలు వెట్టిచాకిరి చేస్తున్నట్లు గుర్తించి, వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'విడుదల ధృవీకరణ పత్రాలు' జారీచేసింది. ఈ పిల్లలకు రూ.4.53కోట్ల పరిహారం చెల్లించాల్సి ఉంది. ఈ పరిహారం కేంద్ర బడ్జెట్ నుండి రావాల్సి ఉంది. ఈ వెట్టి కార్మికులకు పరిహారం అందించే పథకానికి కేటాయించిన కేంద్ర బడ్జెట్ 2023-24లో 20కోట్ల రూపాయల నుండి 2024-25లో ఆరు కోట్ల రూపాయలకు



తగ్గించడం విచారకరమైన విషయం. దీని ఆధారంగా ఈ కేటాయించిన మొత్తం నిధులు దేశవ్యాప్తంగా కేవలం 200 మంది బాలవెట్టికార్మికులకు పునరావాస అవసరాలను తీర్చడానికి సరిపోతుంది. అదికూడా నేర నిర్ధారణ జరిగి, 200 మంది బాలల బానిస కార్మికులకు ప్రతి ఒక్కరికి మూడు లక్షల రూపాయలు ఇచ్చినట్లయితేనే. నీరజా చౌదరి వర్సెస్ మధ్యప్రదేశ్ రాష్ట్రం (1984) కేసులో సుప్రీంకోర్టు (భారత దేశ అత్యున్నత న్యాయస్థానం) విముక్తి పొందిన బాలల వెట్టికార్మికులకు పునరావాసం కల్పించడంలో వైఫల్యంచెంది, వారి ప్రాథమిక హక్కులను ఉల్లంఘించిందని, పునరావాసం లేని బానిసత్వ విముక్తి బాండెడ్ లేబర్ సిస్టమ్ (అబాలిషన్) యాక్ట్,1976 లక్ష్యాలను నెరవేర్చలేదని పేర్కొంది. లోక్‌సభ స్టాండింగ్ కమిటీ (2022-23) 41వ నివేదిక ప్రకారం కార్మిక, వస్త్ర,నైపుణ్య అభివృద్ధిపై కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు పదేపదే ఆదేశాలిచ్చినప్పటికీ, బానిస కార్మికులను నిర్మూలించే ప్రయత్నాలలో పురోగతి లేకపోవడాన్ని నొక్కి చెబుతుంది. 22వ శతాబ్దపు భారతదేశంలో ఈ విషవలయం కొనసాగడానికి చోటులేదు. బాలకార్మికులు, బానిస బాలకార్మికుల పునరావాసం, నిర్మూలన కోసం చేసే ఇతర ప్రయత్నాలన్నీ నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టు,సెంట్రల్ సెక్టార్ స్కీమ్ ( జాతీయ బాలకార్మిక ప్రాజెక్టు, కేంద్రరంగ పథకం) పరిధిలోకి వస్తాయి. ఈపథకాలలో కేంద్రబడ్జెట్లో భారీ కోత, బాలల సంరక్షణ, బాల కార్మికులు, బానిస బాల కార్మికుల నిర్మూలన దిశగా భారతదేశం చేసిన భారీ పురోగతిని వృథా చేసినట్టే.ఈ తగ్గించిన బడ్జెట్ వలన కేంద్రప్రభుత్వం 2030 లక్ష్యమైన దాదాపు 18.4మిలియన్ల బానిస బాలకార్మికులను గుర్తించడం, విడిపించడం,పునరావాసం కల్పించడంలో వైఫల్యానికి దారితీస్తుంది. పైన పేర్కొన్న లక్ష్యాన్ని సకాలంలో అమలు చేయడం కోసం,జాతీయ మానవ హక్కుల కమిషన్ బాలకార్మికులను గుర్తించి, విడిపించి, పునరావాసం కోసం రెండు సిఫార్సులను జారీచేసింది.పిల్లల వర్గీకరణ,పరిశ్రమల జాబితా, జరిమానాల విషయంలో బాలకార్మికుల నిర్మూలన కోసం భారతదేశం పాలసీ ఫ్రేమ్‌వర్క్ ప్రపంచంలోనే అత్యంత సమగ్రమైంది. దీని స్థానంలో విద్యాహక్కు చట్టం2009 ప్రవేశపెట్టబడింది. ఇది పిల్లలు పాఠశాలలకు హాజరయ్యేలా, ఏ విధమైన పనిలో నిమగ్నమవ్వకుండా ఉండేలా లక్ష్యంగా పెట్టుకుంది.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, బాలకార్మికుల కోసం,పిల్లల అక్రమరవాణాలో పాల్గొనేవారి హాట్స్పాట్ల గురించి తెలుసుకుని చట్టాన్నిఅమలుచేసే సంస్థలు, పోలీసు అధికారులు,న్యాయఅధికారులు ప్రాసిక్యూటర్ల కోసంప్రభుత్వ సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించి, వాటి నిర్మూలనకు సహాయపడడంతో అభివృద్ధి దిశగా పనిచేయవచ్చు. ఏదేమైనా ఈరాజ్యాంగ ఆదేశానికి చట్టాలు, విధానాల స్ఫూర్తినిక్షేత్రస్థాయిలో పనిచేయదగినవిగా మార్చడానికి ఖజానా నుండి అదనపు మద్దతుఅవసరం. అందువల్ల బానిస కార్మికుల పునరావాసంకోసం సెంట్రల్ సెక్టార్ స్కీమ్ కేటాయించిన కేటాయింపులను, అటువంటి అదనపు పథకాలను పున:పరిశీలించాలి. ఎందుకంటే ఇది విజన్ 2050 వైపు మన ప్రయాణాన్ని వేగవంతం చేస్తుంది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 2025 నాటికి అన్ని రకాల బాలకార్మికులను అంతమొందించడంలో సహాయపడుతుంది. •

# కోచింగ్ సెంటర్లలో అంతా నరకమే

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి సివిల్స్ విద్యార్థి లేఖ!



ఢిల్లీలో కోచింగ్ సెంటర్ ఘటనకు వ్యతిరేకంగా నిరసనలు తెలియజేస్తున్న విద్యార్థులు

**న్యూఢిల్లీ, జులై 29:** ఢిల్లీ కోచింగ్ సెంటర్‌లో వరద నీరు చేరడంతో ముగ్గురు విద్యార్థులు మృతిచెందారు. తాము నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్‌కి సివిల్స్ విద్యార్థి ఒకరు లేఖ రాశారు. వరదల కారణంగా ఢిల్లీలో ముగ్గురు సివిల్స్ విద్యార్థులు మృతి సంచలనంగా మారింది. నగర అధికారులు, యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగిందంటూ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వారి మరణాలకు బాధ్య లైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సివిల్స్ విద్యార్థి ఒకరు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్‌కి లేఖ రాశాడు. సివిల్స్ విద్యార్థి అవినాశ్ దూబే ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఎఎస్ స్టడీ సెంటర్‌లో ఉన్న లోపాలను లేఖలో వివరించారు. 'ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతూ విద్యనభ్యసించడమనేది. మా ప్రాథమిక హక్కు. నీటి ఎద్దడి, వరదల కారణంగా విద్యార్థుల భద్రతకు ముప్పు వాటిల్లితోంది. మాకు సురక్షితమైన వాతావరణం అవసరముంది. అప్పుడే నిర్భయంగా చదువుపై దృష్టి సారించగలం.
దేశ అభివృద్ధిలో భాగమవ్వగలం' అని పేర్కొన్నారు. తమతోపాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న పేలవమైన మౌలిక సదుపాయల గురించి వెల్లడించారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వర్షాలు పడినప్పుడల్లా నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించి బేస్‌మెంట్‌లను లైబ్రరీలుగా మార్చారని వారి నిర్లక్ష్యం వల్లే ఆ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించాడు. తామంతా నరకంలో జీవిస్తున్నట్లు లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల మరణాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించాడు. కాగా .. ఇటీవల ఢిల్లీలో రావూస్ స్టడీ సర్కిల్‌లోని బెస్‌మెంట్‌లోకి అకస్మాత్తుగా వరద నీరు ప్రవహించడంతో ముగ్గురు విద్యార్థులు మృతిచెందారు. విద్యార్థుల ఆందోళనతో కోచింగ్ సెంటర్ యజయానిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతోంది.

## కోచింగ్ వ్యాపారంగా మారిపోయింది

### రాజ్యసభ ఛైర్మన్ ధన్‌ఖడ్



**న్యూఢిల్లీ, జులై 29:** ఢిల్లీ కోచింగ్ సెంటర్ల వ్యవహారం రాజ్యసభలో నేడు ప్రస్తావనకు వచ్చింది. దీనిపై తనఛాంబర్‌లో అన్ని పక్షాలతో మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఢిల్లీలోని ఓ ఐఎఎస్ కోచింగ్ సెంటర్‌లో జరిగిన దుర్ఘటన నేడు రాజ్యసభలో స్వల్ప సమయం చర్చకు వచ్చింది. సభ ఛైర్మన్, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ నేడు మాట్లాడుతూ కోచింగ్ సెంటర్లు పూర్తిగా వ్యాపారమయంగా మారిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఎప్పుడు న్యూస్ పేపర్ చదువుదామని తెరచినా రెండు పేజీలు ఈ సంస్థల ప్రకటనలే ఉంటాయి' అని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సభలో స్వల్పకాలిక చర్చ సముచితమని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిపై అన్ని పక్షాలతో కలిపి ఇన్ ఛాంబర్ మీటింగ్ ఏర్పాటు చేయాలని ఆయన నిర్ణయించినట్లు వెల్లడించారు.


ఉత్తర కన్నడ జిల్లాలో కొండ చరియల పతనంతో అదృశ్యమైనవారికోసం గాలిస్తున్న భారతీయ నౌకాదళ సిబ్బంది

## వెనెజులా అధ్యక్షుడిగా మరోసారి
# నికోలస్ మదురో ఎన్నిక



**కరాకస్, జులై29:** వెనెజులా అధ్యక్షుడిగా నికోలస్ మదురో మరోసారి భారీ మెజారిటీ ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని ఆ దేశ నేషనల్ ఎలక్టోరల్ కౌన్సిల్ అధిపతి ఎల్విస్ అమోరోసో ప్రకటించారు. మొత్తం 80 శాతం ఓట్లను లెక్కించగా మదురోకు 51.20 శాతం పోలైనట్లు తేలింది. ఆయన ప్రధాన ప్రత్యర్థికి కేవలం 44.02 శాతమే లభించాయి. ఈ ఎన్నికల కౌంటింగ్‌లో భారీగా అవినీతి జరిగిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఫలితాలను న్యాయస్థానంలో సవాలు చేస్తామని పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ తమ అభ్యర్థి ఎడ్మండో గొంజాలెజ్‌కు మద్దతుగా ఏకమయ్యాయి. ప్రతిపక్షం ఇప్పటికే ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద వేల మంది మద్దతుదారులను పిలిపించాయి. వారు కౌంటింగ్‌ను ప్రత్యక్షంగా వీక్షించి ఫలితాలను ప్రకటించేందుకు ఇలా చేసింది. కానీ పోలీసులు చాలా కేంద్రాల వీరిని వెళ్లగొట్టారని గోంజాలెజ్ వర్గం వెల్లడించింది. అధ్యక్ష ఎన్నికల్లో ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు. వేతనాల్లో కోత, ఆకలికేకలు, వలసలు, చమురు పరిశ్రమలో సంక్షోభం వంటి సమస్యలతో కునారిల్లుతున్న వెనెజువెలాలో మొత్తం ఓటర్లు దాదాపు 1.70 కోట్లు.
ప్రజా వ్యతిరేకతను మదురో కూడగట్టుకొన్నట్లు ప్రతిపక్షాలు చెబుతున్నాయి. బరిలో ఎనిమిది మంది అభ్యర్థులున్నా మదురో, గొంజాలెజ్ మధ్యే ప్రధానంగా పోటీ నెలకొంది. ఎన్నికల ముందు జరిగిన ఒపీనియన్ పోల్స్‌లో మదురోపై గోంజాలెజ్‌కు స్పష్టమైన ఆధిక్యం లభించింది. అధికారిక సోషలిస్టు పిఎస్‌యువి పార్టీని మార్చాలని తాము భావిస్తున్నట్లు స్పష్టంగా చెప్పారు.



## జమ్మూకాశ్మీర్‌లో
# పేలుడు
## నలుగురు మృతి!

**శ్రీనగర్, జులై 29:** జమ్మూ కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో సోమవారం పేలుడు సంభవించింది. సోపోర్ పట్టణంలోని షేర్ కాలనీలో స్క్రాప్ డీలర్ దుకాణంలో జరిగిన ఈ పేలుడు ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతులు నజీర్ అహ్మద్ నద్రో(40), మహమ్మద్ అజర్ (25), ఆజిమ్ అష్రఫ్ మిర్(20), ఆదిల్ రషీద్ భట్(23)గా స్థానిక అధికారులు గుర్తించారు. పేలుడుకు గల కచ్చితమైన కారణాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అయితే షాప్ డీలర్, మరికొంతమంది ట్రక్కు ఉంచి కొన్ని పదార్థాలను దించుతున్న సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో ఇద్దరు సంఘటన స్థలంలోనే చనిపోగా మరో ఇద్దరుతీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు అధికారులు వెల్లడించారు.

## బీహార్‌లో రైలు ప్రమాదం విడిపోయిన బోగీలు

**పాట్నా, జులై 29:** బీహార్‌లో సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలుకు పెను ప్రమాదం తప్పింది. ట్రైన్ ఇంజిన్, రెండు బోగీల నుంచి ఇతర బోగీలు విడిపోయాయి. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సమస్తిపూర్ జిల్లాలోని ఖుదీరామ్ బోస్, కర్పూరి గ్రామ్ రైల్వే స్టేషన్ మధ్య సోమవారం ఉదయం10 గంటలకు ఈ ఘటన జరిగినట్లు అధికారులు తెలిపారు. రైలు ఇంజిన్, రెండు బోగీల నుంచి ఇతర బోగీలు విడిపోయినట్లు పేర్కొన్నారు. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదన్నారు. ప్రమాద సమయంలో రైలు తక్కువ వేగంతో వెళుతున్నట్లు చెప్పారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు సుమారు గంటపాటుశ్రమించి విడిపోయిన బోగీలను ఇంజిన్‌కు కనెక్ట్ చేసినట్లు తూర్పు మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ తెలిపారు.

## లెబనాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు

**బీరుట్, జులై 29:** ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడులతో గాజా నగరాలు సర్వనాశనమవుతున్నాయి. ఇప్పటివరకు గాజాకు పరిమితమైన ఈ యుద్ధం.. ఇప్పుడు లెబనాన్ కూడా పాకనుందన్న భయం పశ్చిమాసియాను వణికిస్తోంది. ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా దాడి చేయడమే ఇందుకు కారణం. ప్రతిస్పందనగా లెబనాన్‌పై ఏక్షణమైనా ఇజ్రాయెల్ దాడి చేయవచ్చన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో భారత్ అప్రమత్తమైంది. లెబనాన్‌లో ఉంటున్న భారతీయులు జాగ్రత్తగా ఉండాలని.. బీరుట్‌లోని రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని పేర్కొంటూ తాజా అడ్వైజరీ జారీ చేసింది. 'ఈ ప్రాంతంలో తాజాగా నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా.. లెబనాన్‌లోని, లెబనాన్‌కు ప్రయాణించాలనుకునే భారతీయులు జాగ్రత్తగా ఉండాలి. బీరుట్‌లోని రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలి' అని లెబనాన్‌లోని భారత్ ఎంబసీ అడ్వైజరీలో పేర్కొంది.

# బడ్జెట్‌పై రాహుల్ వ్యాఖ్యలతో దుమారం!



**న్యూఢిల్లీ, జులై 29:** బడ్జెట్‌పై ప్రసంగం వేళ రాహుల్‌గాంధీ చేసినవ్యాఖ్యలతో తీవ్ర దుమారం చెలరేగింది. లోక్‌సభ బడ్జెట్ సమావేశాలు వాడీవేడీగా కొనసాగుతున్నాయి. బడ్జెట్‌పై ప్రసంగం వేళ విపక్షనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలతో తీవ్ర దుమారం చెలరేగింది. ఇద్దరు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు దేశంలోని మౌలిక సదుపాయలను నియంత్రిస్తున్నారని రాహుల్ వ్యాఖ్యానించడం ఇందుకు కారణమయ్యింది. వ్యాపారవేత్త పేర్లను ప్రస్తావించడంపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అధికారిక, విపక్ష సభ్యుల వాదనలతో సభలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో జోక్యం చేసుకున్న పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు.. రాహుల్‌కు సభనియమాలు తెలియవంటూ విమర్శించారు. అందుకు బదులిచ్చిన రాహుల్ అధికార పక్షనేతల వ్యవహారశైలికి అనుగుణంగా స్పందిస్తామన్నారు. గుత్తాధిపత్యాన్ని మరింత బలోపేతం చేయడమే బడ్జెట్ ముఖ్య ఉద్దేశమని రాహుల్ గాంధీ ఆరోపించారు.
దేశంలో భయానకవాతావరణం నెలకొందన్నారు. చక్రవ్యూహం ద్వారా ఈభయం వ్యాపిస్తోం దన్న రాహుల్.. బిజెపి ఎంపీలతో సహా రైతులు, కార్మికులు, ప్రతి ఒక్కరూ అందులో చిక్కుకుంటున్నారని అన్నారు. అగ్నివీర్‌లను కేంద్రం మోసం చేస్తోందన్న రాహుల్. వీరి పింఛనుకోసం బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదన్నారు. పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతులు ఆందోళన చేసినప్పటికీ.. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించలేదన్నారు. 'వేల సంవత్సరాల క్రితం కురుక్షేత్రంలో అభిమన్యుడిని చక్రవ్యూహంలో బంధించి హతమార్చారు. చక్రవ్యూహంలో హింస, భయం ఉంటాయి. అభిమన్యుడు అందులో చిక్కుకుని బలైపోయాడు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం చక్రవ్యూహాన్ని నిర్మిస్తే.. కుల గణన చేపట్టి దాన్ని విచ్ఛిన్నం చేస్తామని ఉద్ఘాటించారు.

# అగ్నివీరులపై ప్రకటనలకు రెడీ

## రాహుల్ వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ అభ్యంతరం!



**న్యూఢిల్లీ, జులై 29:** అగ్నివీర్ చక్రాయుధంలో యువత చిక్కుకున్నారని, అగ్ని వీరుల పెన్షన్‌కు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు జరపలేదని విపక్షనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. విపక్ష నేత ఎప్పుడు కోరినా సభలో సమగ్ర ప్రకటనకు తాను సిద్ధమన్నారు. రాహుల్ ప్రసంగం ముగిసిన వెంటనే రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో స్పందిస్తూ, అగ్నివీర్ పథకంపై దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. విపక్ష నేత ఎప్పుడు కోరితే అప్పుడు సభ ముందు సమగ్ర ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 'జాతీయ భద్రత అంశం చాలా సున్నితమైనది. అగ్నివీర్ జవాన్లకు సంబంధించి దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మీరు (స్పీకర్) ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు అగ్నివీర్ అగ్నివీర్ సోల్జర్స్ అంశంపై సభలో ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నాను' అని రాజ్‌నాథ్ అన్నారు. ఆయన మాట్లాడుతుండగా మధ్యలో రాహుల్ గాంధీ అమరవీరుల నష్టపరిహారం అంశాన్ని లేవనెత్తారు. జమ్మూ కశ్మీర్‌లోని నౌషెరాలో మందుపాతర పేలి గత జనవరిలో మరణించిన అగ్నివీర్‌కు ఇన్స్యూరెన్స్ ఇచ్చారే కాని, ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. దీనికి ముందు, సభలో రాహుల్ మాట్లాడుతూ బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజానీకానికి ద్రోహం చేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వం ఆధునిక చక్రవ్యూహాన్ని నిర్మించిందని, అందులో రైతులు, మధ్యతరగతి ప్రజలు, సమాజంలోని ఇతర వర్గాల వారు కమలం పార్టీ దేశంలో అధికారంలో ఉందని, రైతులు భయపడుతున్నారని అన్నారు. కమలం పద్మవ్యూహాన్ని మోడీ, అమిత్‌షా, మోహన్‌భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదానీ వంటి వారు కంట్రోల్ చేస్తున్నారని అన్నారు. స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకోవడంతో రాహుల్ తిరిగి స్పందిస్తూ.. 'మీరు కోరితే ఎన్ఎస్ఏ, అంబానీ, అదానీ పేర్లు మినహాయించి, తక్కిన మూడు పేర్లు తీసుకుంటాను' అని అన్నారు.

# రిజర్వేషన్లపై నితీశ్‌కు 'సుప్రీం'లో ఎదురుదెబ్బ!



## హైకోర్టుపై బీహార్ పిటిషన్‌కు తిరస్కృతి

**పాట్నా, జులై 29:** ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ కోటా పెంపు విషయంలో బీహార్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో చుక్కెదురయింది. రిజర్వేషన్లను 65 శాతానికి పెంచుతూ నితీశ్‌కుమార్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని పాట్నా హైకోర్టు ఇటీవల రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై స్టే విధించాలన్న బీహార్ ప్రభుత్వం అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం సోమవారం తిరస్కరించింది. రిజర్వేషన్లను పెంచుతూ ప్రవేశపెట్టిన తీర్మానానికి గతేడాది నవంబరులో బీహార్ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అయితే, ఇది రాజ్యాంగ విరుద్ధమని పాట్నా హైకోర్టు జూన్ 20 తీర్పు వెలువరించింది. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని ఇందిరాసాహ్నీ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావించింది. ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వివిధ వర్గాల జనాభా నిష్పత్తిపై రాష్ట్రం ముందుకు సాగింది అని హైకోర్టు అభిప్రాయపడింది.
గత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా కుల గణన చేపట్టిన నితీశ్ సర్కార్ వాటిఆధారంగా ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, ఇబిసిల రిజర్వేషన్లనుపెంచాలని నిర్ణయించింది. దీంతో గత యేడాది నవంబరు 21న రిజర్వేషన్లను 50శాతం నుంచి 65 శాతానికి పెంచుతూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు 10 శాతంతో కలిపి రిజర్వేషన్లు 75 శాతానికి చేరాయి. ఇది, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,16లను రిజర్వేషన్ల పెంపు నిర్ణయం ఉల్లంఘిస్తోందని పలువురు హైకోర్టులో పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్లపై విచారణచేపట్టిన పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.వినోద్ చంద్రన్ నేతృత్వంలోని ధర్మాసనం ఇది చట్టంముందు అందరూ సమానులే, సమాన అవకాశాలు అనే రాజ్యాంగ నిబంధనలు ఉల్లంఘనేనని స్పష్టం చేసింది. అయితే, తాము కులగణన ఆధారంగారిజర్వేషన్ల పెంపుపై నిర్ణయం తీసుకున్నామనే వాదనను హైకోర్టు అంగీకరించలేదు.
జనాభాలో కులాల శాతాన్ని బట్టి రిజర్వేషన్ పెంచలేదని, తగినంత ప్రాతి నిధ్యం లభించని కులాలకు న్యాయంచేసేలా వాటిని పెంచా మని ప్రభుత్వంవాదించింది. అయితే దీనిని హైకోర్టు తిరస్కరించింది. పిటిషనర్ల వాదనలతో ఏకీభవించిన కోర్టు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది.

## బీహార్‌లో కూలిన వంతెనలపై ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు!

**పాట్నా, జులై 29:** బీహార్ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీచేసింది. ఇటీవల రాష్ట్రంలో అనేక బ్రిడ్జిలు ఒకదాని తర్వాత ఒకటి కూలిపోయిన విషయం తెలిసిందే. దీనిపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో తరచూ బ్రిడ్జి కూలిన ఘటనలపై కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీం కోర్టు నేడు విచారణ చేపట్టింది. బ్రిడ్జిలు కూలిన ఘటనలపైదాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సిజెఐ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఇవాళ విచారణ చేపట్టింది. ఈ మేరకు పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ బీహార్ ప్రభుత్వానికి నోటీసులు పంపింది. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న అన్ని వంతెనలు, నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలపై అత్యున్నత స్థాయి స్ట్రక్చరల్ ఆడిట్ నిర్వహించాలని సూచించింది. అదేవిధంగా సాధ్యాసాధ్యాలను బట్టి బలహీనమైన నిర్మాణాలను కూల్చివేయడం లేదా పునర్నిర్మించడం వంటి చర్యలు చేపట్టాలని నోటీసుల్లో పేర్కొంది. కాగా, సివాన్, సరన్, మధుబని, అరారియా, తూర్పు చంపారన్, కిషన్‌గంజ్ జిల్లాల్లో ఇటీవలే పదుల సంఖ్యలో వంతెనలు కుప్పకూలిన విషయం తెలిసిందే. వాటిలో కొన్ని వంతెనలు పాతవి కాగా, మరి కొన్ని నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలు. భారీ వర్షాల కారణంగా ఒకదాని తర్వాత ఒకటి కూలిపోయాయి. దీంతో బ్రిడ్జిల నాణ్యతపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది.

## చైనాతో సరిహద్దు వివాదంపై
# మూడో దేశం జోక్యం అక్కరలేదు
## విదేశాంగమంత్రి జైశంకర్ స్పష్టీకరణ



**టోక్యో, జులై 29:** భారత్-చైనా మధ్య సంబంధాలు మెరుగ్గా లేవని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. అయితే, ఈ సమస్యను తామే పరిష్కరించుకోగలమని, ఇందులో మూడో దేశం ప్రమేయం అక్కర్లేదని వెల్లడించారు. క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల స్థాయి సదస్సు నిమిత్తం జపాన్ పర్యటలో ఉన్న ఆయన.. టోక్యోలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా చైనాతో సరిహద్దు వివాదం అంశాన్ని జైశంకర్ ప్రస్తావించారు.
'అవును మాకు సమస్య ఉంది. ఇది మా దేశాల మధ్య వివాదం. దీన్ని చర్చించుకుని పరిష్కారం కనుగొనడం మా ఇద్దరి బాధ్యత. భారత్, చైనా రెండు పెద్ద దేశాలు. మా మధ్య సంబంధాలు.. ప్రపంచంలోని ఇతర ప్రాంతాలపై ఏదో ఒక రంగా ప్రభావం చూపుతాయి. అందువల్ల ఇతర దేశాలు ఈ అంశంపై ఆసక్తి చూపడం సహజమే. అయితే దీని పరిష్కారానికి ఇతర దేశాలవైపు చూడట్లేదు. ఇందులో మూడో దేశం ప్రమేయం అక్కర్లేదు' అని జైశంకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీతో తన భేటీని జైశంకర్ గుర్తు చేసుకున్నారు. సరిహద్దుల్లో బలగాల ఉపసంహారణ ప్రక్రియను పూర్తి చేయడంతోపాటు ప్రతిష్టంభన తొలగించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసేందుకు అంగీకారం తెలిపినట్లు చెప్పారు. సరిహద్దుల్లో శాంతి స్థాపన జరిగే వరకు చైనాతో సంబంధాలు సాధారణ స్థితికి రావని పునరుద్ఘాటించారు.

## నడుములోతు నీటిలోకి కిమ్ లగ్జరీ కారు
## వరదలతో ఉత్తర కొరియాలో ఎమర్జెన్సీ



**ప్యాంగ్యాంగ్, జులై 29:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తన ఖరీదైన బ్లాక్ లక్సెస్ కారుతో ఏకంగానడుములోతు నీటిలోకి వెళ్లారు. ఇదంతా ఎందుకనిఅంటారా? దేశంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వచ్చిన వరదల పరిస్థితిని అంచనా వేసేందుకు ఆయన అలా చేయాల్సి వచ్చింది. గత కొన్ని రోజులుగా ఉత్తర కొరియాలో కుంభవృష్టి కురిసింది. దీంతో వేల మంది నిరాశ్రయులయ్యారు. అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ ఎమర్జెన్సీ ప్రకటించారు.
చైనా సమీపంలోని సినాయ్జూ, యిజు అనే పట్టణాలు వరదలతో తీవ్రంగా దెబ్బతిన్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి 10 విమానాల్లో దాదాపు 4,200 మందిని తరలించినట్లు అక్కడి ప్రభుత్వ మీడియా చెబుతోంది. దీంతో కిమ్ ఆ ప్రాంతాల పర్యటనకు వెళ్లారని పేర్కొంటూ.. నడుములోతు నీటిలో ఉన్న బ్లాక్ లక్సెస్‌కారు, అందులోని కిమ్ చిత్రాలను స్థానిక మీడియాలో ప్రచురించారు. అధ్యక్షుడే నేరుగా ఈ ప్రకృతి విపత్తు సహాయక చర్యల్లో భాగస్వామి అయ్యారని ఆ కథనాల్లో పేర్కొన్నారు. విమానాలు, హెలికాప్టర్లు ఉండగా.. కిమ్ కారులోనే ఎందుకు నీటిలోకి వెళ్లాల్సి వచ్చిందని ఈ చిత్రాలను చూసిన వారు చర్చించుకుంటున్నారు. ఈ నెలలో కయిసాంగ్ నగరంలో 18.2 సెంటిమీటర్ల వర్షం ఒక్క రోజులో కురిసింది. 29 యేళ్లలో ఉత్తర కొరియాలో ఈ స్థాయి వర్షపాతం ఎప్పుడు చూడలేదని దక్షిణ కొరియా వాతావరణ శాఖ చెబుతోంది.

## ఈ యేడాదిలో రూ.185 లక్షల కోట్లకు కేంద్రం అప్పు!

**న్యూఢిల్లీ, జులై 29:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం అప్పు రూ.185 లక్షల కోట్లకు చేరనుంది. విదేశీ రుణాలతో కలుపుకుని ప్రస్తుత ధరల వద్ద ఈ మొత్తానికి చేరవచ్చని కేంద్రం అంచనా వేసింది. ఇది దేశ జిడిపిలో 56.8 శాతానికి సమానమని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడించారు. 2024 మార్చి చివరి నాటికి కేంద్రం అప్పు రూ.171.78 లక్షల కోట్లుగా ఉందని పంకజ్ చౌదరి వెల్లడించారు.
జిడిపిలో ఈ మొత్తం 58.2 శాతానికి సమానమని పేర్కొన్నారు. లోక్‌సభ సభ్యుడు అడిగిన ఓ ప్రశ్నకు లఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వరల్డ్ ఔట్ లుక్ ప్రచారం 2024 ఏప్రిల్ నాటికి స్థిర ధరల వద్ద దేశ జిడిపి 3.57 ట్రిలియన్ డాలర్లు దాటిందని చెప్పారు.
ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం, 2014ను అనుసరించి వెనుకబడిన ఏడు జిల్లాలకు రూ.2100 కోట్లు సాయం అందించాలని నీతి ఆయోగ్ సూచించిందని పంకజ్ చౌదరి మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఒక్కో జిల్లాకు రూ.300 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించిందని పేర్కొన్నారు.
నీతి అయోగ్ సిఫార్సుల మేరకు ఎపిలోని వెనుకబడిన జిల్లాలకు ఇప్పటి వరకు రూ.1750 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ప్రత్యేక సాయం కింద కొన్ని రాష్ట్రాలకు ఈ తరహాలో గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లను బడ్జెట్‌లో అందచేస్తుందని చెప్పారు.

# పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వం దృష్టి

## ఆగస్టు 2, 3 తేదీల్లో శిక్షణ

## ఏర్పాట్లపై కలెక్టర్లకు సిఎస్ శాంతికుమారి ఆదేశాలు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వం దృష్టి సారించింది. దీనికి సంబంధించిన కసరత్తు మొదలు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడంలో అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. తెలంగాణలో గ్రామపంచాయతీల పదవి కాలం ముగిసి దాదారు ఆరు నెలలు అయింది. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావించిన నేపథ్యంలో ఆగస్టు 2, 3 తేదీలలో ప్రతి జిల్లా నుంచి ఐదుగురు అధికారులకు ఎన్నికలపై ఎన్నికల అధికారులను శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. పంచాయతీల్లో వార్డు మ్యాపింగ్, వార్డుల వారీగా ఓటర్ల జాబితా తదితర వాటిపై శిక్షణ ఇవ్వనున్నారు. అదేవిధంగా డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఆగస్టు 3వ తేది నుంచి ఎంసిహెచ్ఆర్‌డిలో శిక్షణ ఇవ్వనున్నారు. కాగా అసెంబ్లీ ఓటర్ల జాబితా నుంచే పంచాయతీలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారు చేయనున్నట్లు సమాచారం.



డా. సినారె చిత్రపటం వద్ద పూలమాలలతో నివాళులర్పించిన గౌరీశంకర్, బాలాచారి, నాళేశ్వరం శంకరం, తిరుపాల్ తదితరులు

# పాటే ఆరో ప్రాణంగా గేయకావ్యాలు రాసిన సినారె

## తెలుగు వర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 29, ప్రభాతవార్త :** పల్లె నాకు పాటనేర్పితే పట్నం మాటనేర్పిందన్న డా. సి.నారాయణరెడ్డి భావకవిత్వపు ప్రభావం తగ్గి అభ్యుదయ సాహిత్య ప్రభావం వికసిస్తున్న వేళ తాను సాహిత్యరంగంలోకి ప్రవేశించి పాటను ఆరోప్రాణంగా చేసుకొని తొలిరోజుల్లో గేయకావ్యాలు ప్రసారని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్ అన్నారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహీత పద్మశ్రీ డా. సి.నారాయణరెడ్డి 93వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సాహిత్య అకాడమీ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఉదయం రవీంద్రభారతి ప్రాంగణం కళాభారతిలోని అకాడమీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరీశంకర్ సినారె నుండి ఈతరం పట్టుదల, స్వయంకృషి, క్రమశిక్షణ, సమయపాలనలు నేర్చుకోవాలని సూచించారు. డా. నాళేశ్వరంశంకరం విశిష్ట అతిథిగా సామాజిక సందర్భాలకు అనుకూలంగా అద్భుత కవిత్వం వ్రాసారని, గజల్స్, ప్రపంచపదులు, సినారె ప్రత్యేక ముద్రతో వెలువడ్డాయన్నారు. మూడు తరాలను ఆకర్షించిన సినారె వారిలో సహృదయత, ఓర్పు, సహనం ఉన్నాయన్నారని తన ప్రసంగంలో తెలిపారు. సినారెతో తనకున్న అనుబంధాన్ని తెలుపుతూ సినీపాటల ద్వారా సినారె సాహిత్యాన్ని పామరుల దరిచేర్చారని ఆత్మీయ అతిథి డా. యాకూబ్ అన్నారు. అకాడమీ కార్యదర్శి డా. ఎన్.బాలాచారి అధ్యక్షోపన్యాసంలో పాఠశాలల్లో తెలుగును విద్యార్థులు కష్టం నేర్చుకుంటున్నారని, దాన్ని ఇష్టంగా నేర్పే బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె నరసింహ, డా. రాపోలు సుదర్శన్, సోమశిల తిరుపాల్, డా. డబ్బికార్ రూప్‌కుమార్, డా. వేముల నారాయణ, డా. జయప్రకాష్, నాగభూషణం తదితర సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

# న్యాల్‌కల్‌లో కారును ఢీకొన్న టాటా ట్రక్కు

## ఇద్దరు మృతి.. ఒకరికి గాయాలు

**న్యాల్‌కల్, జులై 29, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్‌కల్ మండలంలోని హుసెల్లి శివారులో జహీరాబాద్-బీదర్ రోడ్డులో ఆదివారం ఆర్ధరాత్రి కారును ట్రక్కు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు మృతి చెందగా మరొకరు తీవ్రగాయాలకు గురయ్యాడు. ఎస్ఐ రాము నాయుడు కథనం ప్రకారం.. కర్ణాటకలోని బీదర్‌కు చెందిన షేఖ్ ముఖీమ్ తన అక్క షాహేరా బేగం, బంధువులతో కలిసి హైదరాబాద్ నుంచి బీదర్‌కు కారులో (కెఎ 37యం 5096)లో జహీరాబాద్ మీదుగా వెళుతుండగా సోమవారం తెల్లవారుజాము 2.45 గంటలకు హుసెల్లి శివారులో ఎదురుగా వస్తున్న ట్రక్కు (టిఎస్ 08టి 3198) కారును బలంగా ఢీకొనడంతో కారు పల్టీలు కొట్టి నుజ్జునుజ్జయింది. అందులోని షేక్ అమన్, డ్రైవర్ సిరాజుద్దీన్, షాహేరాబేగం తీవ్రగాయాలు కాగా బీదర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే కారు డ్రైవర్ సిరాజుద్దీన్, షాహేరా బేగం మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. గాయపడిన షేక్‌అమన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అజాగ్రత్తగా ట్రక్కు నడిపి ఇద్దరి మృతికి కారణమైన డ్రైవర్ నరేష్‌కుమార్‌పై మృతుల బంధువు షేక్‌ముఖీమ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# భార్యను కొట్టి చంపి.. ఉరేసుకుని భర్త ఆత్మహత్య

**సిరిసిల్ల బ్యూరో, జులై 29, ప్రభాతవార్త:** క్షణికావేశంలో భార్యను కొట్టి చంపి.. ఆ తరువాత ఇంట్లోనే భర్త ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. సిరిసిల్లలోని శాంతినగర్‌కు చెందిన దూస రాజేశం (54) భార్య లక్ష్మి(50)పై దాడిచేసి చంపేశాడు.

అనంతరం రాజేశం కూడ ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బలమైన ఆయుధంతో భార్య ముఖంపై దాడిచేయడంతో తీవ్రగాయాలై అక్కడిక్కడే చనిపోయింది. ఆ తరువాత రాజేశం ప్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయాడని పోలీసులు తెలిపారు. కుటుంబకలహాలే కారణమని స్థానికులు అనుకుంటున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ సంస్థల నుంచి రూ. 21వేల కోట్ల సింగరేణి బకాయి ఇప్పించండి

## సిపిఐ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** తెలంగాణ జన్కో విద్యుత్ సంస్థ నుంచి 21వేల కోట్ల సింగరేణి బకాయిలు ఇప్పించాలని సిపిఐ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. అసెంబ్లీలో పద్దులపై చర్చలో పాల్గొంటూ కొత్తగూడెంలో మూతపడిన విద్యుత్ కేంద్రం స్థలాలను ఉపయోగించుకొని విద్యుత్‌ఉత్పాదన చేపట్టాలని అక్కడ కిన్నరేసాని రిజర్వాయరు అందుకే కట్టారని నీరు బొగ్గు యాష్‌పాండ్ వంటి వనరులు ఉన్నాయని ఆయన తెలిపారు.సబ్‌క్రిటికల్ టెక్నాలోజి వాడిన మంత్రి ఎంత సమర్థించుకున్నా తగదని ఆ అంశంపై విచారణ జరిగి అవినీతి బయటకు తీయాల్సిందే అని అన్నారు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు స్థల ఎంపిక సరైనది కాదని అక్కడ బొగ్గు కూడా లేదన అన్నారు. కడపలో నీరు బొగ్గులేకున్నా థర్మల్ పవర్ ప్లాంట్ కట్టారని విజయవాడలో కట్టారని బిఆర్ఎస్ చేస్తున్న వాదన అర్థరహితమని ఆయన కొట్టివేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉండగా ఎస్ఇలుగా పదోన్నతు పొందిన వారిని డిఇలుగా డిమోషన్ ఇచ్చారని దీనివల్ల165 మందికి అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. ఆర్టిజన్‌లకు ఇపిఎఫ్ కాకుండా జిపిఎఫ్ ఇవ్వాలని ఆయన కోరారు. సింగరేణిలో 12వేల కోట్ల అవినీతి జరిగిందని కూనంనేని ఆరోపించారు. గతంలో తాను చెప్పానని విచారణ కమిటి కూడా వేయాలని ఆయన కోరారు. విద్యుత్,సింగరేణి కలిపి విచారణ చేయాలని కోరారు.సింగరేణిని కార్మికులను కాపాడుకోవడం మన బాధ్యత అని ఆయన అన్నారు.

# పట్టణాలకు మెరుగైన వసతులే ప్రభుత్వ లక్ష్యం

## అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పద్దులో పేర్కొన్న ప్రభుత్వం

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** పట్టణవాసులందరికి ఉత్తమైన జీవన పరిస్థి తులు కల్పించడమే ప్రభుత్వం లక్ష్యం. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం పేర్కొన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన పద్దులను సోమవారం శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరఫున ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో ఉన్న 142 పట్టణ స్థానిక సంస్థలు, పట్టణాభివృద్ధి అథారిటీలలోనూ అభివృద్ధి, మరిన్న సదుపాయాలు ఏర్పాటు చేయడం కోసం రూ.15533,21,44,000ని ప్రవేశపెట్టారు. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రహదారుల ఏర్పాటు, సురక్షిత తాగునీటి సరఫరా, మురుగు, వ్యర్థ జలాల ఘన వ్యర్థాల శాస్త్రీయ విధానంలో నిర్మూలించడం, శాఖాహార- మాంసాహార మార్కెట్‌లు, శ్మశానాల ఏర్పాటు, వీధి దీపాల నిర్వహణ, అం దరికి మరుగుదొడ్లు, అన్ని అవసరాలను తీర్చడమే ప్రభుత్వం లక్ష్యంగా పర్కొన్నారు.

ప్రభుత్వం, రాష్ట్ర ఆర్థిక సంఘం(పట్టణ ప్రగతి) కింద 142 యుఎల్‌బిలు, జిహెచ్ఎంసికి అభివృద్ధి పనుల కోసం, మున్సిపాలిటీలకు సహాయం కింద 2024-25లో రూ.1380 కోట్ల రూపాయలను కేటాయించింది. అంతే కాకుండా స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ రాష్ట్ర వాటాలో భాగంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రజామరుగుదొడ్లు, ఎస్‌టిపిల సంస్థాపన, రెండు క్లస్టర్‌లలో భాగంగా వరంగల్, కరీంనగర్‌కు సంబంధించి రాష్ట్ర వాటా కింద రూ.5కోట్ల రూపాయలను కేటాయించారు. అదేవిధంగా స్వచ్ఛ్ భారత్‌లో కేంద్ర వాటా కింద రూ.226కోట్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలో సమీకృత మార్కెట్లులను నిర్మాణం చేయడం కోసం రూ.100కోట్ల రూపాయలను ఖర్చు చేయనున్నారు. అదేవిధంగా 141 పట్టణ స్థానిక సంస్థలలో రూ.రూ.75కోట్లు ఖర్చు చేయనున్నారు. కొత్తగా ఏర్పాటు అయిన మున్సిపాలిటీలలో రహదారులు, డ్రైన్లు, పార్కులు, ప్లే గ్రౌండ్‌లు, జంక్షన్‌ల కోసం రూ.5కోట్ల రూపాయలు, జిహెచ్ఎంసి,



రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో ఆరోగ్య కార్యకలాపాల అమలు కోసం రూ.20కోట్ల ఖర్చు చేయనున్నారు. అదేవిధంగా కరీంనగర్, నిజామబాద్, రామగుండం కోసం రూ.50కోట్లు, ఖమ్మం మున్సిపాలిటీలకు రూ.30కోట్లు, వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కోసం రూ.50కోట్లు, ఈ సేవా కేంద్రాలు, కంప్యూటరైజేషన్ కోసం రూ.8కోట్లు, దీన్ దయాల్ యోజన, నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ కోసం రూ.9.5కోట్లు, వడ్డీలేని రుణాల కోసం రూ.142 కోట్లు కేటాయించారు.

ఇక హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా, మురుగునీటి బోర్డుకు రూ.3385కోట్లు కేటాయించగా, అందులో రుణాల కోసం రూ.635కోట్లు, అభివృద్ధి పనుల కోసం రూ.1450 కోట్లు, సుంకిశాల ప్రాజెక్టు కోసం రూ.1000కోట్లు, ఉచిత నీటి సరఫరా పథకంలో తిరిగి చెల్లింపుల కోసం రూ.300కోట్లు కేటాయించారు. ఖులీ కుతుబ్ షా పట్టణాభివృద్ధికి రూ.1337.51కోట్లు కేటాయించడగా, హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.500 కోట్లు, ఓఆర్ఆర్ ప్రాజెక్టు కోసం రూ.200కోట్లు, ల్యాండ్ పూలింగ్ కోసం రూ.10కోట్లు కేటాయింపులు చేశారు.

హైదరాబాద్ మహానగర పాలక సంస్థకు రూ.2693 కోట్లు కేటాయింపు చేశారు. మోటార్ వాహనాల పన్ను రూపంలో వచ్చే మొత్తం, వృత్తి పన్ను, భూసేకరణ గ్రాంట్లు, వేతనాలు, అభివృద్ధి మొత్తాలను కలిపి ఈ మొత్తాలను కేటాయించారు. మెట్రోరైల్ అభివృద్ధిలో భాగంగా రుణాల కింద రూ.500కోట్లు, ఎయిర్‌పోర్టు కనెక్టివిటీకి రూ.100కోట్లు, పాతనగరానికి కనెక్టివిటీ కోసం రూ.500కోట్లు, మల్టీమోడల్ సబర్బన్ రైల్ కోసం రూ.50 కోట్లు కేటాయింపులు జరిగాయి.

# విద్యుత్‌పై అవినీతిని నిగ్గు తేల్చేందుకు హౌస్ కమిటీ వేయండి

## సవాళ్లు.. ప్రతి సవాళ్లు కాదు

## స్మార్ట్ మీటర్ల పేరిట కేంద్రాన్ని బద్నాం చేయొద్దు

## అసెంబ్లీలో బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** విద్యుత్ అంశంలో అవినీతిపై కాంగ్రెస్, బిఆర్ఎస్ రాజీనామాలంటూ అసెంబ్లీలో విమర్శలు ప్రతి విమర్శలతోనే సరిపోతున్నదని ప్రజాసమస్యలు పక్కనబెట్టి వ్యక్తిగత దూషణలు చేసుకోవడం కంటే హౌజ్‌కమిటీ వేసి విచారణ చేస్తే నిజం తేలుతుందని కామారెడ్డి నియో జకవర్గం బిజెపి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. సోమ వారం



అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఉదయ్ స్కీమ్ స్మార్ట్ మీటర్లను ముందు పెట్టి కేంద్రప్రభుత్వాన్ని బద్నాం చేయడం తగదని ప్రస్తుతం అంతా ప్రీపెయిడ్ ద్వారానే సేవలు పొందుతున్నామని ఆయన గుర్తుచేశారు. స్మార్ట్ మీటర్లు పెట్టినా ఉచితంగా రైతుకు రాష్ట్రప్రభుత్వం ఇవ్వవచ్చని ఆయన అన్నారు. వ్యవసాయ కనెక్షన్‌లకు కొత్తలైన్ వేయడానికి రైతులు డబ్బులు చెల్లించు కోవాల్సి వస్తున్నదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో రైతుకు కావాల్సిన విద్యుత్ లభించడంలేదు అని ఆయన ఆరోపించారు.

విద్యుత్ కోసం ఎన్ని కోట్లు కేటా యించామనే లెక్కలు కాదు రైతుకు అవసరంకు నిరంతరం కరెంటు సరఫరా చేస్తున్నామా అనేది ముఖ్యం అని ఆయన అన్నారు. కొత్త జిల్లాలు ఏర్పాటైనా పాత జిల్లా కేంద్రంలోనే విద్యుత్ డిపోలు ఉండటంతో ట్రాన్స్ ఫార్మర్లు కొత్తజిల్లాకు సకాలంలో ఇవ్వడంలేదని కొత్తజిల్లాలో కూడా ఎలక్ట్రిక్ డిపోలు ఏర్పాటు చేయాలని కోరారు. డిడిలు కట్టినా ట్రాన్స్‌ఫార్మర్లు రావడంలేదని యేడాది నుంచి ఆరునెలుల పడుతున్నదని అన్నారు. దీనితో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఆర్టిజన్ మీటర్లు రీడింగ్ తీసేవారు చాలా శ్రమదోపిడికి గురువతున్నారని అన్నారు.

అన్‌మ్యాన్డ్ ఆర్టిజన్స్ పేరుతో ఎన్‌పిడిసిఎల్, ఎస్‌పిడిసిఎల్‌లో కొత్తరకం బానిసలుగా కార్మికులను మార్చినారని ఆవేదన చెందారు. మీటర్ రీడింగ్ తీసేవారి నుంచి మొదలు కొని చిరు ఉద్యోగలను పర్మనెంట్ ఉద్యోగులుగా వారి సేవలను క్రమబద్ధీకరణచేయాలని కోరారు. తెలంగాణలో అనేక పట్టణాలలో ఇళ్ల సమీ పం నుంచి పోతున్న హైటెన్షన్ వైర్లను తొలగించాలని సూచించారు.

రాజకీయాలకు కొత్తకాదు కానీ సభకు మాత్రమే కొత్తని అన్నారు. సభలో 50 మంది కొత్తగా వచ్చామని కొత్త సభ్యులు సీనియర్‌ల నుంచి నేర్చుకునేలా సభ ఉండాలని ఆయన కోరారు. సభ తీరుచూస్తే విమర్శలు ప్రతివిమర్శలకు మాత్రమే పరిమితమైందని ఆయన ఆవేదన చెందారు.

# పాఠశాల విద్యకు పెరిగిన బడ్జెట్

## జీతాలకు కాకుండా మిగిలేది రూ. 925 కోట్లే

## ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గుతున్న ఎన్‌రోల్‌మెంట్

## అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పద్దుల్లో పేర్కొన్న ప్రభుత్వం

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** గత మూడు రోజులుగా జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం వివిధ ప్రభుత్వ శాఖల పద్దుల గురించి చర్చ కోసం నివేదికలను ప్రవేశపెట్టారు. అందులో భాగంగా విద్యాశాఖకి సంబంధించిన పద్దును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరఫున ఐటీ,పరిశ్రమలు,అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు.రాష్ట్రంలో ఈ ఏడాది ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో పాఠశాల విద్యకి గత ఏడాది కంటే నిధుల రీత్యా అదనంగా కేటాయింపులు చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పాఠశాల విద్యకి రూ. 14,488.25 కోట్లను కేటాయించింది. ఈ ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 15591.29 కోట్లను కేటాయించింది. గత ఏడాది కంటే ఈ ఏడాది అదనంగా రూ. 1103 కోట్లను కేటాయించారు. గత ఏడాది పాఠశాల విద్యకి రూ. 14488.25 కేటాయించగా.. రూ. 14333.88 కోట్లను ఖర్చు చేశారు. అయితే ఈ ఏడాది రూ. 15591 కోట్లను కేటాయించారు. పాఠశాల విద్యకి కేటాయించిన నిధుల్లో 80 శాతానికిపైగా వేతనాలకే ఖర్చు కానుంది. వేతనాలకి రూ. 13,885 కోట్లు ఖర్చు కానుంది. వేతనాలు, నిర్వహణ ఖర్చులు పోనూ నికరంగా విద్యార్థుల కోసం ఉపయోగించేది కేవలం రూ. 925.73 కోట్లు మాత్రమే.

**గత మూడేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గుతున్న ఎన్‌రోల్‌మెంట్..**

రాష్ట్రంలో గత మూడేళ్లుగా ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. ప్రైవేటు స్కూల్స్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. 2021-22 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 30,78,189 మంది చేరగా.. ప్రైవేటు స్కూల్స్‌లో 28,67,895 మంది చేరారు. అదే 2022-23 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ స్కూల్స్‌లో 28,80,809 మంది చేరగా.. ప్రైవేటు పాఠశాలల్లో 30,17,877 మంది చేరారు. ఇక గత ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో 26,36,630 మంది చేరగా.. ప్రైవేటు స్కూల్స్‌లో 34,05,430 మంది చేరారు. గత ఏడాది రాష్ట్రంలో 60,42,060 మంది విద్యార్థులు చేరారు.

# 'గొర్రెల కాపరులకు 2 లక్షల బదలీ ఎప్పుడు చేస్తారో సిఎం ప్రకటించాలి'

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల కాపరులకు 2 లక్షల నగదు బదలీ ఎప్పుడు చేస్తారో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. లేని పక్షంలో ఆగస్టు 2 తేదీ తరువాత రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని, మంగళవారం నుంచి చైతన్య కార్యక్రమాలు చేపడతామని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఎండగడతామని సంఘం హెచ్చరించింది. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోచబొయిన శ్రీహరియాదవ్, మారం తిరుపతియాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో యాదవులు, కురుమల సంక్షేమానికి నిధులు కేటాయించలేదని ఆరోపించారు.



# బిఆర్ఎస్ పుట్టిందే అబద్ధాల పునాదులపై

## హరీశ్‌రావు అసత్యపు ప్రచారాలు మానుకోవాలి

## అసెంబ్లీ మీడియా పాయింట్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** మాజీ మంత్రి హరీశ్‌రావు అసత్యాలు ప్రచారం చేస్తున్నాడని ..బిఆర్ఎస్ పుట్టిందే అబద్దాల పునాదులపై అని పలువురు కాగ్రెస్ ఎమ్మెల్యేలు విమర్శించారు. ఈమేరకు సోమవారం అసెంబ్లీ మీడియా పాయిట్ వద్ద పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి, భూపాల్‌పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, వర్ధన్నపేట్ ఎమ్మెల్యే నాగరాజు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలు మాట్లాడారు. ఈసందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ అబద్దాల పునాధులపై పుట్టిందన్నారు. హరీశ్‌రావు పది అబద్దాలు చెప్పి ఒక నిజం చెప్తాడన్నారు. మోటార్లకు మీటర్లు పెడతామని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పందాలను సిఎం బటయ పెట్టాడన్నారు. మేడిగడ్డ కుంగిపోతే ప్రతిపక్షాలు, మీడియా వెళ్లకుండా పోలీస్ బందోబస్తు పెట్టిందన్నారు. మేడిగడ్డ బ్యారేజీ నీళ్ల నిల్వచేయొద్దని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ స్పష్టం చేసిందని పిక్నిక్‌లా కెటిఆర్, హరీష్‌రావు మేడిగడ్డకు పోయి వచ్చారని .మేడగడ్డ దుస్థితికి హరీష్‌రావు కారణం కాదా అని ప్రశ్నించారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కాంగ్రెష్ ప్రభుత్వం కట్టిందని, దిగువన ఉన్న బ్యారేజీలను నింపి రైతులకు నీళ్ల అందిస్తామన్నారు. అసెంబ్లీలో ఓడించినా లోక్‌సభలో డిపాజిట్స్ పోగొట్టినా సిగ్గురావడం లేదన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. పదేళ్ల కెసిఆర్ ప్రభుత్వ మోసాలను తమ సిఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో బయటకు తీసుకువస్తున్నారు. అసెంబ్లీలో మాట్లాడలేక హరీష్‌రావు మీడియాతో చిట్‌చాట్‌లు చేస్తున్నాడని మండిపడ్డారు. అబద్దాలకు హరీష్‌రావు కేరాఫ్ అడ్రస్‌గా తయారయాయడని..జైపాల్‌రెడ్డి గురించి మాట్లాడే స్థాయి ఆయనకు లేదన్నారు. తెలంగాణ ఏర్పాటులో ముఖ్యపాత్ర పోషించింది జైపాల్‌రెడ్డి అని గుర్తుచేశారు. భూపాల్‌పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ ..అబద్దాన్ని నిజం చేయడం కెసిఆర్ కుటుంబం దిట్ట అని విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్ట్‌కు లక్ష కోట్లు ఖర్చుచేసి ఒక్కక ఎకరానికి నీళ్ల ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు కట్టిన ప్రాజెక్ట్‌ల నీళ్లే ప్రజలకు ఉపయోగపడుతున్నాయన్నారు. తల కిందికి పెట్టి ,కాళ్లు పైకి పెట్టినా, తెలంగాణ,ప్రజలు బిఆర్ఎస్ నేతలను నమ్మరని నొక్కి చెప్పారు. వర్ధన్నపేట్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతిపక్ష హోదాను బిఆర్ఎస్ నిలబెట్టుకోవాలన్నారు. ఇక తెలంగాణ పోలీసులపై అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. పదేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. గత ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీస్ పేరుతో వ్యవస్థను పాడుచేసిందని వ్యక్తిగత విభేదాల కారణంగా అక్కడక్కడ హత్యలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో మంథనిలో నడిరోడ్డుపై న్యాయవాద దంపతులను దారుణంగా హత్య చేశారన్నారు. 2011లో అక్బరుద్దీన్‌పై దాడి జరిగినప్పుడు పోలీసులే కాపాడిన విషయాన్ని మర్చిపోవద్దన్నారు.

# హామీలు ఆకాశంలో.. కేటాయింపులు పాతాళంలో..

## బడ్జెట్‌పై బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆకాశం మీద, కేటాయింపులు పాతాళంగా కనిపిస్తున్నాయని బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ మండిపడ్డారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ గత పది సంవత్సరాలుగా ప్రవేశపెట్టినప్పుడు పేపర్‌పులి లాగా తీరా ఆర్థిక సంవత్సరాంతాల్లో లెక్కల తీస్తే పిల్లిలాగా మ్యావ్‌మంటోందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అప్పులు పెంచే బడ్జెట్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన విడుదల చేసిన సోషియో ఎకనామిక్ ఔట్‌లుక్ డాక్యుమెంట్ వివరాల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు తెలంగాణ ప్రజల తలసరి అప్పు రూ.1,76,000కోట్లు అన్నారు. ఈ సంవత్సరం 2024-25 బడ్జెట్‌లో బడ్జెట్ అప్పులు రూ.70,000 కోట్లుగా తెలంగాణ ప్రభుత్వం చూపించింది. బడ్జెటేతర అప్పులు, పన్నేతర



సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధికార ప్రతినిధి రాణిరుద్రమ

ఆదాయంలో భాగంగా వచ్చే ఆస్తుల తనఖా అప్పులతో కలుపుకుంటే ఇంకో రూ.30,000 కోట్లు అప్పులు తీసుకున్నారు. ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో పొందు పరిచిన లెక్కల ప్రకారం రూ. 1,00,000 కోట్లు అప్పులు చేయబోతు న్నారన్నారు. ఈ లెక్కల సంవత్సరం పూర్తయ్యేలోపు తలసరి అప్పు రూ.2,00,000కోట్లు దాట బోతుందన్నారు. ఎన్నికల హామీల్లో విద్యకు, మహిళలకు, ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తామని కేటాయించిన సొమ్ము హామీలను ఆకాశం మీద ఉందన్నారు. పన్నేతర ఆదాయం రూ.32,508 కోట్లుగా చూపించారని, ఆ సొమ్ము ఎక్కడి నుంచి వస్తుందని ప్రశ్నించారు. బడ్జెట్ దివాలా కోరు బడ్జెట్‌లా ఉందన్నారు.

# 'విభజన' హామీల అమలులో కేంద్రం విఫలం

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎన్.బాలమల్లేశ్

## మండలాల సిపిఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశం

**శామీర్‌పేట, జులై 29, ప్రభాతవార్త:** రాష్ట్ర విభజన హామీలను అమలు పర్చటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.బాలమల్లేశ్ విమర్శించారు. సోమవారం శామీర్‌పేటలోని మినీ స్టేడియం ప్రాంగణంలో శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల సిపిఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశం డిజి నరేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎన్.బాలమల్లేశ్ మాట్లాడుతూ రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలను అమలు చేయటంలో ప్రధాని నరేంద్రమోదీ ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట్‌లోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వెనకబడిన జిల్లాలకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ కింది ప్రత్యేక నిధులు కేటాయింపు, ప్రభుత్వ సంస్థల ఆస్తుల పంపిణీ ఇలాంటి ఏ ఒక్క హామీని కేంద్రం అమలు పర్చలేదని అన్నారు. గతంలో తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు



శామీర్‌పేటలో జరిగిన సిపిఐ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎన్.బాలమల్లేశ్, పాల్గొన్న జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ తదితరులు

డబుల్‌బెడ్ ఇళ్లు ఇవ్వటంలో, దళితులకు మూడు ఎకరాల భూపంపిణీలోనూ విఫలమైనట్లు ఆయన ఆరోపించారు. మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని, రైతాంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.

**రెండు మండలాలకు సిపిఐ కార్యదర్శులుగా డిజి నరేంద్రప్రసాద్, టి.రాములుగౌడ్ ఎన్నిక**

ఈ సిపిఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో శామీర్‌పేట మండల సిపిఐ కార్యదర్శిగా డిజి నరేంద్రప్రసాద్, మూడు చింతలపల్లి మండల సిపిఐ కార్యదర్శిగా టి. రాములుగౌడ్ ఎన్నిక య్యారు. సోమవారం శామీర్‌పేటలో జరిగిన ఈ సమావేశంలో మండల సిపిఐ కమిటీలను కూడ ఎన్నుకున్నారు.



ప్రముఖ తమిళ రచయిత్రి శివశంకరికి విశ్వంభర డా. సి.నారాయణరెడ్డి సాహిత్య పురస్కారంతో సత్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మురళీమోహన్, శ్రీనివాస్, వరప్రసాదరెడ్డి, గంగ, చెన్నయ్య తదితరులు

# డా. సినారె తెలుగుజాతికే గర్వకారణం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### సుప్రసిద్ధ తమిళ రచయిత్రి శివశంకరికి సినారె ప్రతిష్ఠాత్మక జాతీయ సాహిత్య పురస్కారం ప్రదానం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 29, ప్రభాతవార్త:** సినారె గొప్ప తెలుగుజాతి కవి, గేయరచయిత, అధ్యాపకుడు, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు, రాజ్య సభ సభ్యుడు, అన్నింటికంటే ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుతో సన్నిహిత సంబంధాలు, ప్రజా సమావేశాల్లో ప్రసంగాలతో వెలుగు ముద్రవేశారని, డా. సినారె తెలంగాణకే పరిమితంకాదు తెలుగుజాతికే గర్వకారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయనకెన్ని అవార్డులు రివార్డులిచ్చినా ప్రజల పట్ల నిబద్ధతను ఎప్పుడూ మరచిపోలేదన్నారు. సినారె రచనలు అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. ప్రభుత్వం రానున్న తరాలకు స్ఫూర్తిగా సినారె సంస్మరణార్థం జ్ఞాపకార్థం తీసుకోవాల్సిన చర్యలన్నీ తప్పక చేపడతామని, కాంస్య విగ్రహంతోపాటు ప్రముఖ సంస్థకు ఆయన పేరుపెట్టే విషయంలోనూ త్వరలో మంత్రివర్గంలో నిర్ణయం తీసుకుంటామని హామీనిచ్చారు. సినారె ప్రసంగాలను గ్రంథరూపం కల్పిస్తే దాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ఇక నంది అవార్డులతో సమానంగా ప్రజాయుద్ధనౌక గద్దర్ పేరుమీద ప్రభుత్వం ప్రతి సంవత్సరం డిసెంబరు 9న గద్దర్ అవార్డులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని ఇదే వేదికగా తాను ప్రతిపాదించిన విషయాన్ని గుర్తుచేస్తూ, సినీప్రముఖులు, బాధ్యులు ప్రభుత్వానికి ప్రతిపాదన తీసుకురావాలని కోరినా ముందుకురాలేదని, జరిగినా రావాలని సూచించారు. శివశంకరికి సినారె పురస్కారం అందించినందుకు నిర్వాహకులకు, గ్రహీత అభినందనలు తెలిపారు.

శ్రీమతి సుశీల నారాయణరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో సి.నారాయణరెడ్డి 93వ జయంతిని పురస్కరించుకొని సోమవారం రాత్రి రవీంద్రభారతిలో జరిగిన విశ్వంభర డా. సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కార ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశిష్ట అతిథులు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, గౌరవ అతిథులు ఎం.మురళీమోహన్, డా. కె.వి.వరప్రసాదరెడ్డి, సినారె కుటుంబ సభ్యులు తదితరులతో కలిసి సుప్రసిద్ధ తమిళ రచయిత్రి శివశంకరికి డా. సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారం, పురస్కారంకింద 5లక్షల రూపాయల నగదు, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించి ప్రదానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సి.నారాయణరెడ్డి రచించిన సమగ్రసాహిత్య పుస్తకాన్ని ఆవిష్కరించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య స్వాగతోపన్యాసంతో కార్యక్రమ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ విశ్వంభర డా. సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారానికి ఈ సంవత్సరం తమిళ రచయిత్రి శివశంకరిని ఎంపిక చేసినట్లు తెలిపారు. చెన్నైకి చెందిన శివశంకరి తమిళంలో 5 దశాబ్దాలుగా 36 నవలలు, 48 నవలికలు, 150 కథలు, 15 యాత్రా చరిత్రలు, 7 వ్యాస సంపుటాలు, 4 పరిశోధన గ్రంథాలు, 2 జీవిత చరిత్రలు రచించారని, అనేక ప్రతిష్టాత్మక జాతీయ రాష్ట్రస్థాయి పురస్కారాలను అందుకున్నారని వివరించారు. వివరిగా పురస్కార స్వీకర్త శివశంకరి తన స్పందనలో పురస్కారమందించినందుకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# విజయమ్మతో టిడిపి నేత జెసి ప్రభాకర్‌రెడ్డి భేటీ

## ఎపి రాజకీయాల్లో మరో సంచలనం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 29:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో సంచలనం నమోదైంది. వైఎస్సార్ అధినేత వైఎస్ జగన్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తల్లి విజయమ్మతో జేసీ బ్రదర్స్‌లో ఒకరైన టిడిపి సీనియర్ నేత ప్రభాకర్‌రెడ్డి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో విజయమ్మ ఇంట్లో ఈ సమావేశం జరిగింది. విజయమ్మను ఆప్యాయంగా పలకరించిన జేసీ... ఆమె యోగ క్షేమాలు అడిగడి తెలుసు కున్నారు. ఇద్దరూ మర్యాదపూర్వకంగా ఆప్యాయంగా మాట్లాడుకున్నట్లు బయటకు వచ్చిన ఫోటోలను బట్టి తెలుస్తోంది. విజయమ్మ,జేసీ కుటుంబం మధ్య బంధుత్వం కూడా ఉండటంతోనే ప్రభాకర్‌రెడ్డి ఆమెను కలిసినట్లు చెబుతున్నారు.

# బిసి సంక్షేమానికి నిధుల పెంపు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడి తరగతుల వారి అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్టు అర్థం అవుతోంది. బీసీ సంక్షేమ శాఖకి గతం కంటే ఎక్కువ నిధులను కేటాయించారు. బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ కులాలకి ఇవ్వాల్సిన రుణాలను ఈ ఏడాది ఇవ్వాలనే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో 390 ప్రీమెట్రిక్ హాస్టల్స్ ఉండగా.. మరో 310 పోస్టు మెట్రిక్‌న హాస్టల్స్ ఉన్నాయి. వాటిలో చదువుతున్న విద్యార్థులకి 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్వహణ పద్దుకింద రూ. 178.37 కోట్లను .. ప్రగతి పద్దు కింద రూ. 154.10 కోట్లను కేటాయించారు. రాష్ట్రంలో ఉన్న 7 లక్షల మంది బీసీ విద్యార్థులకి స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ కోసం రూ. 1909.32 కోట్లను కేటాయించారు.

**కళ్యాణలక్ష్మికి రూ. 2,175 కోట్ల కేటాయింపు**

వెనుకబడిన తరగతుల కుటుంబాలలో ఆర్థిక నిస్సహాయతను అధిగమించడానికి ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకంను కొనసాగిస్తోంది. బీసీ అమ్మాయిలకి పెళ్లి ఖర్చుల కోసం రూ. 1,00,116ను ఆర్థికసాయం చేస్తున్నారు. ఇందుకోసం బడ్జెట్‌లో రూ. 2,175 కోట్లను కేటాయించారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించడం కోసం కులాంతర వివాహం చేసుకునే వారికి ఆర్థికసాయం చేస్తారు.

# అసెంబ్లీలో 'పవర్ వార్'

## అసెంబ్లీలో మాటల మంటలు

## అధికార, ప్రతిపక్ష సభ్యుల రాజీనామా సవాళ్లు

## సీఎం, మంత్రులు, బిఆర్ఎస్ మధ్య వ్యక్తిగత విమర్శలు



**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** పవర్ వార్‌తో శాసనసభ హోరెత్తింది. బడ్జెట్ పద్దుల్లో భాగంగా విద్యుత్ రంగంపై సోమవారం అసెంబ్లీలో వాడీవేడీ చర్చ జరిగింది. ఈ చర్చలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ సభ్యుల మధ్య మాటల మంటలు రాజుకున్నాయి. కరెంట్ మీటర్లు,విచారణ కమిషన్,విద్యుత్ కేంద్రాల నిర్మాణం, తదితర అంశాలపై అధికార,విపక్షాలు పరస్పరం విమర్శలు గుప్పించుకున్నారు. బిఆర్ఎస్ నేతల కోరిక మేరకే విచారణ కమిషన్ వేశామన్న సిఎం రేవంత్‌రెడ్డి... దోపిడీ బయటపడుతుందని కోర్టుకు వెళ్లారని ధ్వజమెత్తారు. చర్చ ప్రారంభంలో అధికార కాంగ్రెస్ సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి, ప్రతిపక్ష బిఆర్ఎస్ సభ్యుడు జగదీశ్వర్ రెడ్డి ఒకరినొకరు మాటల బాణాలు విసురుకున్నారు. ఒక దశలో ఇరువురు రాజీనామాలు చేసేందుకు సవాళ్లు కూడా విసురుకున్నారు. చివరకు విద్యుత్ రంగంపై జరగాల్సిన చర్చ కాస్తా వ్యక్తిగత విమర్శలకు దారితీశాయి. ఇదే సందర్భంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు, చివరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం జోక్యం చేసుకోవడంతో విద్యుత్ అంశం పక్కదారి పట్టి జైళ్లు, కేసుల విషయమై విమర్శలు, ఆరోపణలు చేసుకోవడం వరకూ వెళ్లాయి. విద్యుత్ రంగంపై చర్చను అధికార పక్ష సభ్యుడు రాజగోపాల్‌రెడ్డి మొదలుపెట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. గత ప్రభుత్వ హయంలో విద్యుత్ రంగం అస్తవ్యస్థం అయిందని మండిపడ్డారు. అనంతరం బిఆర్ఎస్ సభ్యుడు, విద్యుత్ శాఖ మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకూ డిమాండ్స్ బుక్స్ ఇవ్వలేదని, దీనిపై ఏం మాట్లాడాలో అర్థం కావడం లేదన్నారు. మీటర్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి సభను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. అంతకు ముందు స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పందిస్తూ డిమాండ్ బుక్స్ ఆదివారం (నిన్న) పంపించామని చెప్పారు. శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు కలుగచేసుకుని డిమాండ్ బుక్స్ ఇప్పటికే పంపించామన్నారు. ఇదే సమయంలో మరో బిఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు మాట్లడటంతో శ్రీధర్‌బాబు ఫైర్ అయ్యారు. హరీష్‌రావు బుల్డోజ్ చేసే పని పెట్టుకున్నాడన్నారు. ఇదే సమయంలో విద్యుత్ వివాదంపై సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని పదేళ్లు ఎవరితో కలిసి పని చేసిన సహచరులను అగౌరపరి చారని ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. నేను మిత్రును మిత్రులుగా, సహచరులను సహచరులుగా చూస్తానని, పెద్దలను గౌరవిస్తానని పేర్కొన్నారు. బిఆర్ఎస్ డీఎన్ఏనే తిన్నింటి వాసాలు లెక్కపెట్టడమని ఎద్దేవా చేశారు.



వీటికి జగదీశ్వర్‌రెడ్డి స్పందిస్తూ చర్లపల్లి జీవితం రేవంతరెడ్డికి అనుభవం ఉందన్నారు. మళ్లీ చర్లపల్లి జైలుకే వెళ్తామని అంటున్నారని, ఉద్యమంలో చంచల్‌గూడ జైలుకు వెళ్లిన అనుభవం తనకు ఉందని పేర్కొన్నారు. వీటిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలుగచేసుకుని జగదీశ్వరెడ్డి గతంలో హత్య కేసులో నిందితుడని మండిపడ్డారు. జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కోమటిరెడ్డి మాట్లాడిన ప్రతీ అక్షరం రికార్డుల నుండి తొలగించాలన్నారు. కోమటరెడ్డి చేసిన ఆరోపణల్లో ఏ ఒక్కటి నిరూపించినా సభలో ముక్కు నేలకు రాసి రాజీనామా చేసి వెళిపోతానని సవాల్ చేశారు. రాజీనామా చేసిన తర్వాత మళ్లీ రాజకీయాల్లోకి రానని స్పష్టం చేశారు. నాపై ఆరోపణలు నిరూపించకపోతే కోమటిరెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి ఇద్దరూ ముక్కు నేలకు రాయాలని, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి కోమటిరెడ్డి సమాధానమిస్తూ జగదీశ్వర్‌రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. జగదీశ్వర్‌రెడ్డిపై చేసిన ఆరోపణలు నిరూపిస్తానని, ఆయనపై చేసిన ఆరోపణలు నిరూపించపకపోతే మంత్రి, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తానని తెలిపారు. మళ్లీ జగదీశ్వరెడ్డి కౌంటర్ ఇస్తూ తనపై ఒకటి కాదు మూడు హత్య కేసులు పెట్టారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పెట్టిన మూడు కేసుల్లో కోర్టులు తనను నిర్దోషిగా తేల్చాయని వెల్లడించారు. పెట్రోల్ బంకులు, మిర్యాల గూడ కేసులు ఉన్నాయని కోమటిరెడ్డి అన్నారని, వాళ్లు చెప్పిన కేసులపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. తను మాట్లాడితే సీఎం భుజాలు ఎందుకు తడుముతున్నారని ప్రశ్నించారు. మా నాయకుడు కేసీఆర్ హరిశ్చంద్రుడేనని, వాళ్లలా సంచులు మోసే చంద్రుడు కాదని విమర్శించారు. చంద్రుడి సంచులు మోసి జైలుకు వెళ్లింది ఆయనేనని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేస్తూ మంత్రి పదవులు ఇస్తే చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డికి ఊడిగం చేసింది మీరు కాదా అని నిలదీశారు. తనను జైలుకు పంపించినా భయపడ లేదని, నిలబడి కొట్లాడానని పేర్కొన్నారు. వీటిపై స్పీకర్ స్పందిస్తూ జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడిన మాటలను రికార్డుల నుండి తొలగిస్తున్నట్లు ప్రకటించారు.



# మదనపల్లె సబ్‌కలెక్టరేట్ దగ్ధంపై ముమ్మర దర్యాప్తు



ఆర్డీఓ మురళి



ఆర్డీఓ హరిప్రసాద్



సీనియర్ అసిస్టెంట్ గౌతం

**ఇద్దరు ఆర్డీఓలు, ఓ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్**

**వైఎస్సార్సీ నాయకుల ఇళ్ల సోదాలతో బిగుస్తున్న ఉచ్చు**

**మదనపల్లె, జులై 29 ప్రభాతవార్త :** మదనపల్లె సబ్‌కలెక్టరేట్ అగ్ని ఘటనలో దస్త్రాల దహన కేసుకు సంబంధించి గత వారం రోజులుగా సిఐడి పోలీసులు ముమ్మరంగా దర్యాప్తుచేస్తున్నారు. ఈ ఘటనకు కారకులుగా ఆరోపణలు ఎదు ర్కొంటున్న ఇద్దరు ఆర్డీఓలు ఎంఎస్.మురళి, హరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ గౌతం తేజలను ప్రభుత్వం సస్పెండ్‌చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ రెవెన్యూ చీఫ్ సెక్రటరీ ఆర్‌పి.సిసోడియా సస్పెండ్ ఉత్తర్వులు అందజేశారు. ఇప్పటికే ఈ అగ్నిఘటనకు సంబంధించి వన్‌టౌన్ సిఐ వల్లీబాషాను విఆర్‌కు పంపి, ఇద్దరు కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో దగ్ధమైన రెవెన్యూ రికార్డులు, డాక్యుమెంట్ల వివరాలు, అగ్నిప్రమాద సంఘటనకు సంబంధించి ఘటన రోజే డిజిపి ద్వారక తిరుమలరావు, సిఐడి చీఫ్ రవిశంకర్ అయిన్నర్, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఆర్‌పి.సిసోడియా, అగ్నిమాపకశాఖ డైరెక్టర్ వెంకటరమణలు మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌కు విచ్చేసి ప్రమాద సంఘటనా స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. వారం రోజుల తరువాత ఈ ప్రమాదానికి కారకులుగా పేర్కొంటున్న ఇద్దరు ఆర్డీఓలు, ఓ సీనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయడం జరిగింది. ఓ వైపు ఈ ఘటనకు కారకులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచర వర్గం, వైఎస్సార్సీ నేతల ఇళ్లల్లో పోలీసులు గత నాలుగు రోజులుగా సోదాలు చేస్తున్నారు. మంత్రి అనుచరునిగా పేర్కొంటున్న రైస్‌మిల్ మాధవరెడ్డి, పిఎ శశికాంత్, మాజీ ఎమ్మెల్యే నవాజ్‌బాషా, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా వెంకటాచలపతి, సర్పంచ్ భర్త అక్కులప్ప, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఇళ్లల్లో సోదాలు నిర్వహించి కీలకమైన డాక్యుమెంట్లును కూడా పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈకేసులో క్లూ లభిస్తే వైఎస్సార్సీ నేతలకు ఉచ్చు బిగిస్తుందని ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలోనే మదనపల్లె సబ్‌కలెక్టరేట్ అగ్నిప్రమాదం సంచలనం రేపింది. స్వయాన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్పందించి ఈ ఘటనపై నిగ్గు తేల్చాలని ఆదేశాలు జారీ చేశారు. తప్పు చేసిన వారు ఎంతటివారైనా ఉపేక్షించవద్దంటూ ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. భూ బాధితులు కూడా సబ్‌కలెక్టరేట్‌లోని అధికారులకు ఫిర్యాదులు చేసుకోవడం జరుగుతోంది. ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కూడా భూ బాధితుల నుంచి అర్జీలు స్వీకరించి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సస్పెండ్‌కు గురైన ఇద్దరు ఆర్డీఓలు, ఓ సీనియర్ అసిస్టెంట్‌న కూడా అరెస్టు చేయనున్నట్లు తెలిసింది. కర్నూల్ రేయింజ్ డిఐజి కొయాప్రవీణ్, జిల్లా ఎస్పి విద్యాసాగర్‌నాయుడులు మదనపల్లెకు విచ్చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# లోక్‌సభలో బిజెపి విప్‌గా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 29:** చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి బిజెపి పార్టీ అధినాయకత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని లోక్‌సభలో బిజెపి విప్‌గా నియమించారు. సోమవారం బిజెపి అధిష్ఠానం లోక్‌సభలో చీఫ్ విప్‌ను, 16 మంది విప్‌లను నియమించింది. లోక్‌సభలో చీఫ్‌విప్‌గా సంజయ్ జైస్వాల్ నియమితుల య్యారు. విప్‌లుగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో పాటు మరో 15 మందిని నియమించారు. ఈ మేరకు బిజెపి పార్లమెంటరీ పార్టీ కార్యా లయం నుంచి ఓ ప్రకటన వెలువడింది. విప్‌లుగా విశ్వేశ్వర్‌రెడ్డితో పాటు స్మిత ఉదయ్ వాఘ్, ఖగెన్ ముర్ము, దిలీపన సైకియా,శశాంక్ మణి, గోపాల్ జీ ఠాకూర్, సతీశ్‌కుమార్ గౌతమ్, సంతోష్‌పాండే, దామోదర్ అగర్వాల్, కమల్జీత్ షెరావత్,అనంత నాయక్,ధావల్ లక్ష్మణ్‌భాయి పటేల్, సుధీర్ గుప్తా,కోట శ్రీనివాస్ పూజారి,దేవుసిన్హ్ చౌహాన్,జుగల్ కిశోర్‌శర్మ నియిమితులయ్యారు.

# విద్యుత్ ప్రాజెక్టుల్లో భారీగా అవినీతి

## సివిల్ వర్క్స్ అన్నీ గులాబీ బినామీలకే

## అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ పాలనలో విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంలో భారీగా అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. విద్యుత్ అంశంపై న్యాయ విచారణ కోరింది బిఆర్ఎస్ సభ్యులేనని స్పష్టం చేశారు. తద్వారా నిజా నిజాలు బయటకు వస్తాయని అన్నారని, ఇప్పుడు వద్దంటున్నది వాళ్లేనని వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో సోమవారం విద్యుత్ పద్దుపై జరిగిన చర్చలో బిఆర్ఎస్ సభ్యులు చేసిన విమర్శలకు స్పందించిన సీఎం ఛత్తీస్‌ఘడ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్‌పై న్యాయ విచారణ అంశంపై మాట్లాడారు. బిఆర్ఎస్ పాలనలో విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంలో సివిల్ వర్క్‌లన్నీ గూలబీ నేతల బినామీకే ఇచ్చారని ఆరోపించారు. విద్యుత్ అంశంలో న్యాయ విచారణ కోరింది వారేనన్నారు. విద్యుత్ కమిషన్ ఎదుట కేసీఆర్ ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. విచారణ కమిషన్ ముందు వాదనలు వినిపిస్తే బిఆర్ఎస్ సభ్యుల నిజాయితీ బయటకు వచ్చేదని వ్యాఖ్యానించారు. కానీ కమిషన్ విచారణే రద్దు చేయాలని హైకోర్టుకు వెళ్లారని, కోర్టు దాన్ని కొట్టేసిందని చెప్పారు. దానిపై సుప్రీంకోర్టుకు కూడా వెళ్లారని పేర్కొన్నారు. విద్యుత్‌పై విచారణ కొనసాగించాలని సుప్రీం కోర్టు చెప్పిందని గుర్తు చేశారు. అయితే విచారణ కమిషన్ ఛైర్మన్‌ను మార్చాలని సుప్రీం చెప్పిందన్నారు. విచారణ కమిషన్‌కు కొత్త ఛైర్మన్‌ను సాయంత్రానికల్లా నియమిస్తామని స్పష్టం చేశారు. జైలుకు వెళ్లాల్సి వస్తుందనే కమిషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లారని తెలిపారు. విద్యుత్ అంశంలో విచారణ వద్దని కోర్టుని అడిగారని పేర్కొన్నారు. కాగా బిఆర్ఎస్ పాలనలో కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటికే ఆ టెక్నాలజీని నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. అప్పటి బిఆర్ఎస్ నేతలు కమీషన్లకు ఆశపడ్డి ఇండియా బుల్స్ అనే గుజరాత్ కంపెనీతో కూడబలుక్కుని, బిహెచ్ఈఎల్ నుండి నామినేషన్ ప్రాతిపదికన సబ్ క్రిటికల్ టెక్నాలజీ మెషీన్లు కొనుగోలు చేశారని పేర్కొన్నారు. ఇండియా బుల్స్ నుండి 1,000 కోట్ల రూపాయలు దండుకున్నారని ఆరోపణలు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను రెండేళ్లలో పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకున్నారని వివరించారు. రెండేళ్లలో పూర్తి చేస్తామన్న ప్రాజెక్టుకు ఏడేళ్లు పట్టిందని పేర్కొన్నారు. యాదాద్రి పవర్ ప్రాజెక్టు 2021లో లోపు పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకున్నారని, ఇప్పడికి పూర్తి కాలేదని మండిపడ్డారు. యాదాద్రి పవర్ ప్లాంట్ పూర్తి కావడానికి మరో రెండేళులన పడుతుందని వెల్లడించారు. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టుల్లో అవినీతిని తేల్చడానికి విచారణ కమిషన్ వేశామని సీఎం తేల్చిచెప్పారు. తెలుగు దేశంలో ఉండి కూడా తెలంగాణకు జరిగిన అన్యాయం గురించి సభలో వాస్తవాలు మాట్లాడానని తెలిపారు. దీంతో మార్షల్స్‌ను పెట్టి తనను సభ నుండి బయటకు ఈడ్చుకెళ్లారని చెప్పారు. తెలంగాణను సంక్షోభం నుండి కాపాడింది సోనియా గాంధీ, జైపాల్‌రెడ్డి మాత్రమే అన్నారు. సోనియా గాంధీ దయవల్ల తెలంగాణ రాష్ట్రం కరెంట్ సమస్య నుండి గట్టెక్కిందని వెల్లడించారు. లేని పక్షంలో తెలంగాణచీకటి మయమయం అయ్యేదని సీఎం వ్యాఖ్యానించారు. సోలార్ పవర్‌లో ప్రైవేటు పెట్టుబడులు వచ్చాయని, దీంతో కరెంట్ ఉత్పత్తి పెరిగిందని తెలియచేశారు. సిగ్గు లేకుండా ఇంకా మేము విద్యుత్ ఉత్పత్తి చేశామని చెప్పుకుంటున్నారన ఎద్దేవా చేశారు. బీహెచ్ఈఎల్ నుండి సివిల్ పనుల వరకూ వాళ్లకు కావాల్సిన వారికి ఇచ్చారని ఆరోపించారు. చివరకు అటెండరు పోస్టులు కూడా వాళ్ల బినామీలకే ఇచ్చారన్నారు. ఇదే సమయంలో వాళ్లకు కావాల్సిన వారికి అనుమతులు కూడా ఇచ్చారని మండిపడ్డారు. ఇక్కడే న్యాయ విచార అంటే భయపడి కోర్టులకు వెళ్లారని వ్యాఖ్యానించారు. టెండర్లు ఇచ్చి తొమ్మిదేళ్లు అయినా థర్మల్ ప్రాజెక్టుల్లో విఉద్యత్ ఉత్పత్తి కాలేదని చెప్పారు.

# ప్రమాద లోగిళ్లు వర్సిటీ హాస్టళ్లు!

>> హెల్త్ యూనివర్సిటీ, అటవీ శాఖ అధ్వర్యంలో ఫారెస్ట్ యూనివర్సిటీలు కొనసాగుతున్నాయి. వీటిలో ప్రధానంగా విద్యా శాఖ పరిధిలో కొనసాగుతున్న యూనివర్సిటీల్లో వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. యూనివర్సిటీల్లో విద్యను పూర్తి చేసిన తరువాత ఇంకా ఉన్నత విద్య కోసం వారు విదేశాలకు వెళ్లడమే కాకుండా జాతీయస్థాయిలో పోటీ పరీక్షల్లోనూ తమ ప్రతిభను కనబరుస్తున్నారు. అయితే యూనివర్సిటీల్లో చదువుతున్న విద్యార్థులకి అందించాల్సిన సౌకర్యాలను పూర్తిస్థాయిలో అందించడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. విద్యార్థి సంఘాలు సైతం ధర్నాలు చేస్తున్నాయి. 1917లో ఏర్పాటై వందేళ్లకిపైగా చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలోనూ విద్యార్థులకి పూర్తిస్థాయిలో సౌకర్యాలను కల్పించలేకపోతున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో సుమారు 50కి పైగా కోర్సులను అందిస్తున్నారు. పీజీ, డిప్లమా, పీహెచ్‌డీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ ఇతర వృత్తి విద్య కోర్సులను అందిస్తున్నారు. వాటిలో సుమారు 10వేల మంది వరకు విద్యార్థులు ఉంటున్నారు. అన్ని కోర్సులకి.. అన్ని సంవత్సరాల విద్యార్థులు కలిసి సుమారుగా 10వేల మంది వరకు ఉంటారు. యూనివర్సిటీల్లోని విద్యార్థులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య నాణ్యమైన భోజనం పెట్టకపోవడం. విద్యార్థులకి భోజనం పెట్టడం కోసం ప్రతి నెలా విద్యార్థి నుంచి రూ. 3వేల వరకు మెసన బిల్లు రూపంలో వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం విద్యార్థులకి నెలకి రూ. 1600 మంజూరు చేస్తుండగా.. మిగిలిన రూ. 1400 విద్యార్థులే చెల్లించుకోవల్సి వస్తుంది. ప్రతి నెలా రూ. 3000 చెల్లిసున్నప్పటికీ విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించడం లేదని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పలుసందర్భాల్లో ఆందోళనలు చేస్తున్నారు. యూనివర్సిటీలో ఉన్న విద్యార్థులకి భోజనం అందించడానికి సుమారు 13 నుంచి 15 వరకు మెస్‌లు ఉన్నాయి. వాటిలో ఏ మెస్‌కి సంబంధించిన వంట అక్కడే చేస్తుంటారు. విద్యార్థుల నుంచి డబ్బులు తీసుకుంటున్నప్పటికీ నాణ్యమైన భోజనం అందించడం లేదు. ఉస్మానియా యూనివర్సిటీల్లోని హాస్టల్ గదుల కిటికీలకి అద్దాలను సైతం ఏర్పాటు చేయలేదు.

కొన్ని హాస్టల్స్‌కి కొత్తగా భవనాలను సైతం నిర్మించాల్సిన అవసరం ఉంది. యూనివర్సిటీలోని మహిళా హాస్టల్స్‌లోనూ సరిగా సౌకర్యాలు ఉండటం లేదు. భద్రతపై కూడా కొద్దిరోజుల క్రితం విద్యార్థినులు ధర్నా చేశారు. కాకతీయ యూనివర్సిటీలో సుమారు 3వేల మంది విద్యార్థులుంటారు. కొద్ది రోజుల క్రితం ఒక హాస్టల్ గదిలో ఫ్యాన్ ఊడిపడి విద్యార్థిని గాయపడింది. విద్యార్థిని 10 వరకు కుట్లు పడ్డాయి. ఈ ఘటన జరిగిన తరువాత మరోచోట స్లాబ్ పెచ్చులూడిపడ్డాయి. అయితే ఆ సమయంలో విద్యార్థులెవరు అక్కడ లేకపోవడంతో విద్యార్థులెవరూ గాయపడలేదు. ఈ ఏడాది జూన్ నెలలోనే విద్యా సంవత్సరం ప్రారంభం అయిన తరువాత సంగారెడ్డిలోని జేఎన్‌టీయూ అనుబంధ ఇంజనీరింగ్ కాలేజీ హాస్టల్‌లో విద్యార్థులకి వడ్డించే టిఫిన్‌కి చెందిన చట్నీలో ఎలుకపడింది. దీనిపై విద్యార్థులు ఆందోళన చేయడంతో మెస్ నిర్వహకుడిపై చర్యలు తీసుకున్నారు. అది మరువక ముందే జేఎన్‌టీయూ హైదరాబాద్‌లోని యూనివర్సిటీ క్యాంపస్‌లోనూ ఇలాగే టిఫిన్‌కి చెందిన వంటశాలలో వంటపాత్రలపై ఎలుకలు తిరుగుతుండటం వీడియో వైరల్ అయింది. బాసరలోని ట్రిపుల్ ఐటీ రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ నాలెడ్జ్‌లోనూ నాణ్యమైన భోజనం అందించడం లేదని గత ఏడాది క్యాంపస్‌లోని విద్యార్థులందరూ నిరాహారదీక్ష చేశారు. అప్పటి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితోపాటు అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సైతం వెళ్లి విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని.. మెస్ నిర్వహకులను మారుస్తామని హామీ ఇచ్చిన తరువాత ఆందోళనను విరమించారు. కానీ ఇప్పటి వరకు కూడా గతంలో పనిచేసిన మెస్ నిర్వహకులే కొనసాగుతున్నారు. యూనివర్సిటీలో 9వేల మంది విద్యార్థులతోపాటు బ్యాక్‌లాగ్ ఉండే విద్యార్థులు మరో 700 నుంచి 900 వరకు ఉంటారు. వారందరికీ కూడా కేవలం మూడు మెస్‌లు మాత్రమే ఉన్నాయి. ఒక్కో మెస్‌లో 3వేలకిపైగా భోజనం చేయాల్సి ఉంటుంది. భోజనానికి కేవలం గంట సమయం మాత్రమే ఉంటుంది. అంతేకాకుండా మూడు వేల మంది విద్యార్థులకి ఒకే మెస్‌లో భోజనం తయారు చేయడంతో కూడా నాణ్యమైన భోజనాన్ని అందించలేకపోతున్నారని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు విమర్శిస్తున్నాయి. యూనివర్సిటీల్లో చదువుతున్న విద్యార్థులు పూర్తి మెస్ బిల్లులను ప్రభుత్వమే చెల్లించాలని.. అలాగే కనీస సౌకర్యాలను కల్పించి పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యకి దూరం కాకుండా చూడాలని కోరుతున్నారు.

# ఆకర్షణీయ పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పనకు సర్కారు కృషి

## అసెంబ్లీలో పరిశ్రమలు, వాణిజ్యశాఖ పద్దును ప్రవేశపెట్టిన శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** దేశ, విదేశీ పెట్టుబడిదార్ల కోసం ఒక ఆకర్షణీయమైన పెట్టుబడి కేంద్రంగా రూపొందించేందుకు, తగిన పారిశ్రామిక వాతావరణంతో పాటు నాణ్యమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కృసి చేస్తుందని పరిశ్రమలు, వాణిజ్యశాఖ పద్దులో ప్రభుత్వం పేర్కొంది. సోమవారం 2024-25 సంవత్సరానికి సంబంధించి పరిశ్రమల, వాణిజ్యశాఖకు సంబంధించిన పద్దును మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు. ప్రస్తుత ఆర్థిక సంత్సరానికి సంబంధించి రూ.2412.55కోట్లను బడ్జెట్‌లో ప్రతిపాదించారు. టిఎస్ఐఐసి రుణాల చెల్లింపు కోసం రూ.82కోట్లు కేటాయింపులు చేయగా, హస్తకళ అభివృద్ధి, ప్రోత్సాహం, మార్కెటింగ్ కోసం రూ.5.35 కోట్లు, ట్రేడ్ ప్రమోషన్ కోసం రూ.5.34కోట్లు పద్దులో కేటాయింపులు చేశారు. ఖనిజ రంగాన్ని ప్రోత్సాహించడం, నియంత్రణ బాధ్యతలలోపాటు ఖనిజ రంగా సమగ్ర అభివృద్ధికి బాధ్యత ఉందని. అందులో భాగంగా రూ.100కోట్లు రూపాయలు ప్రతిపాదించారు. నేతల ఆర్థిక సహాయం కోసం రూ.15కోట్లు, భీమా పథకం కింద రూ.187కోట్లు పద్దులు కింద కేటయింపు 2024-25 సంవత్సరానికి ప్రభుత్వ రంగం సంస్థల శాఖ నిర్వహణ చార్జీలను భరించేందుకు, నిర్వహణ పద్దు కింద రూ.1.55కోట్లు కేటాయింపులు చేశారు.

**హైదరాబాద్‌ను గ్రేటెస్ట్ సిటీగా అభివృద్ధి చేస్తాం ప్రణాళిక ఉంది: మంత్రి శ్రీధర్‌బాబు**

ప్రస్తుతం గ్రేటర్‌గా ఉన్న హైదరాబాద్‌ను గ్రేటెస్ట్ నగరంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. అందుకు సంబంధించిన ప్రణాళిక ప్రభుత్వం వద్ద ఉందని స్పష్టం చేశారు.

సోమవారం అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ప్రతిబింబమైన మూసీని అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ రూపొందించామనీ, ఐదేళ్ల వ్యవధిలో తగినన్ని నిధులు కేటాయించి లక్ష్యాన్ని చేరుకుంటామని చెప్పారు. హైదరాబాద్ నగరాభివృద్ధికి విపక్ష సభ్యులు నిర్మాణాత్మక సూచనలు ఇస్తే స్వీకరిస్తామనీ, అయితే అభివృద్ధి విషయంలో రాజకీయం చేయడం తగదన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో హైదరాబాద్ నగర అభివృద్ధికి రూ.10 వేల కోట్లు, మూసీ అభివృద్ధికి రూ.1500 కోట్లు ప్రత్యేకంగా కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. మూసీ కార్పొరేషన్ అభివృద్ధికి సాయం చేయాలని అడిగితే కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకుండా వివక్ష ప్రదర్శించిందని ఆరోపించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ నగరాభివృద్ధి జరగలేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. విపక్ష సభ్యులు హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేశామని చెబుతన్న ప్రకటనల్లో ఎంతమాత్రం వాస్తవం లేదని విమర్శించారు. హైదరాబాద్ నగరాభివృద్ధికి గత ప్రభుత్వం ప్రత్యేకంగా ఎలాంటి నిధులు కేటాయించలేదనీ అందుకే అభివృద్ధి కుంటు పడిందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు.

# 'మిస్టర్‌బచ్చన్' టీజర్ లాంచ్ ఈవెంట్

మాస్ మహారాజా రవితేజ, హరీష్‌శంకర్, టీజీ విశ్వప్రసాద్, పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ 'మిస్టర్ బచ్చన్' ఎక్స్‌ప్లోజివ్ టీజర్ లాంచ్. మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్‌శంకర్ మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' పై అంచనాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. షో రీల్ హ్యూజ్‌బజ్ క్రియేట్ చేసింది. మొదటి రెండు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. రిలీజ్ డేట్ సమీపిస్తున్న కొద్దీ మేకర్స్ ప్రమోషన్స్‌లో దూకుడు పెంచారు. 80,90 ఎస్‌లో టిడికె 120 నిమిషాల క్యాసెట్‌ల నాస్టాల్జిక్‌ని గుర్తు చేస్తూ టీజర్ ప్రారంభమవుతుంది. రవితేజ భాగ్యశ్రీ బోర్స్‌ల స్వీట్ అండ్ డిలైట్‌ఫుల్ రొమాంటిక్ సీక్వెన్స్ మెస్మరైజ్ చేస్తుంది. తర్వాత టీజర్ రవితేజఫోకస్ చేస్తూ, అనేక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ తన టీంతో, పవర్‌ఫుల్ వ్యక్తిపై రైడ్‌కి లీడర్షిప్ వహించే ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్‌గా అద్భుతంగా ప్రజెంట్ చేసింది. హరీష్‌శంకర్ నాస్టాల్జిక్ చార్మ్‌గా మలిచారు. జగపతిబాబు పవర్‌ఫుల్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు. రోమాన్స్, యాక్షన్, ఎంటర్‌టైన్మెంట్ బ్లెండ్‌తో మిస్టర్‌బచ్చన్ మెమరబుల్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించడానికి సిద్ధంగా ఉన్నారని టీజర్ సూచిస్తుంది. బ్రహ్మకడలి ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్న ఈ సినిమా జ్వల్ కులకర్ణి ఎడిటింగ్. టిజి విశ్వప్రసాద్ గ్రాండ్‌గా నిర్మించిన 'మిస్టర్ బచ్చన్' ఆగస్ట్ 15న విడుదల కానుంది. టీజర్ లాంచ్ సందర్భంగా ప్రెస్‌మీట్‌లో మిస్టర్‌బచ్చన్ టీం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

**హరీష్‌గారు ఇందులో గెస్ట్ అప్పీరెన్స్ చేశారా? ఇందులో రవితేజని అమితాబ్ ఫ్యాన్‌గా ఎలా చూపించబోతున్నారు?**

చేశాను. అది పోస్టర్‌వరకే పరిమితం. **మిరపకాయ సినిమా కంటే మిస్టర్ బచ్చన్ అద్భుతంగా ఉంటుందా?** ఈ సినిమా టేకింగ్ పరంగా, విజవల్, మ్యూజిక్, హీరో క్యారెక్టరైజేషన్ పరంగా మిరప కాయ్ కంటే మిస్టర్ బచ్చన్ హండ్రెడ్ టైమ్స్ బెటర్‌గా వుంటుంది. **మిస్టర్ బచ్చన్ టైటిల్ పెట్టడానికి కారణం మీరు, రవితేజ అమితాబ్ ఫ్యాన్ కావడమేనా?**



చాలా మందికి ఫ్యాన్స్‌గా వుంటాం, అన్ని పేర్లు పెట్టలేం కదా? కథాపరంగా చిన్న పిట్టకథ వుంటుంది, అందుకు ఈ టైటిల్ పెట్టాం. ఈ టైటిల్ పెట్టింది కూడా రవితేజ.

**హరీష్..రవితేజ మీ కాంబినేషన్ అంటే అంచనాలు వుంటాయి. మీ అంచనాలను అందుకు నేలా ఉంటుందా?** ఆ అంచనాలని అందుకోవడానికి చాలా కష్టపడ్డాం.

**విశ్వప్రసాద్.. ఆగస్ట్ 15కి రావడం ఎలా అనిపిస్తుంది?** ఐదు రోజుల హాలీడేస్‌కి రెండు పెద్ద సినిమాలు వస్తున్నాయి. మరో తమిళ్ సినిమా, చిన్న సినిమా కూడా వస్తున్నాయి. మనథియేటర్ సిస్టం ఈ అన్నీ సినిమా లని సపోర్ట్ చేయగలదు.

# 'ఉషా పరిణయం' ప్రి రిలీజ్

నువ్వేకావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ప్రముఖ దర్శకుడు కె. విజయభాస్కర్ దర్శకత్వంలో తాజాగా మరో లవ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రాబోతోంది. ఉషాపరిణయం అనే బ్యూటిఫుల్ టైటిల్‌తో రూపొందిన ఈ చిత్రానికి లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉపశీర్షిక. కె.విజయ్ భాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రంలో శ్రీ కమల్, తార్వీ ఆకాంక్ష, సూర్య ముఖ్య తారలు. ఆగస్టు 2న చిత్రం ప్రేక్షకుల



ముందు రాబోతోంది. ఈ సందర్భంగా కె. విజయభాస్కర్ మీడియాతో ముచ్చటించారు. ఈ విశేషాలివి. ఈ చిత్రం ప్రి రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా.. సాయిదుర్గతేజ్ మాట్లాడుతూ 'తన్వీ ఆకాంక్షకు అన్నయ్యగా ఈ ఫంక్షన్‌కు వచ్చారు. విజయబాస్కర్ దర్శకత్వంలో నేను ప్రేమ కావాలి అనేసినిమా చేయాల్సింది అదిమిస్ అయ్యింది. ఆది సాయికుమార్ నా రేయ్ చేయాలి. ఆది ప్రేమ కావాలి. నేను రేయ్ చేశాను. అలా మారిపోయింది. కొత్తవాళ్లతో చేస్తున్న ఈ సినిమా థియేటర్‌కు వెళ్లి సినిమా చూస్తే ఇలాంటి కొత్త సినిమాలు మరిన్ని వస్తాయి. విజయభాస్కర్‌కి మంచి విజయం చేకూరాలి అన్నారు. దర్శకుడు విజయ భాస్కర్ మాట్లాడుతూ, సాయిదరియల్ హీరో.. సాయిదుర్గ తేజ్ హీరోగానే కుకుండా సమాజం గురించి ఆలోచిస్తాడు. ఈ చిత్రానికి ధ్రువన్ చాలా మంచి సంగీతం ఇచ్చాడు. సతీష్ ఫొటోగ్రఫీ ఈ సినిమాకు ఎంతో ప్లస్ అయ్యింది. తన్వీ స్వీటెస్ట్‌గర్ల్. కంఫర్టబుల్ హీరోయిన్. సినిమాలో టెక్నిషియన్స్, ఆర్టిస్ట్ ఎంతో ఓన్ చేసుకుని సినిమా చేశారు అన్నారు. హీరో కమల్ మాట్లాడుతూ, అందరి పూర్తి సహకారంతో ఓ మంచి సినిమాను అందిస్తున్నాం. అనుకున్న టైమ్ కంటేముందే షూటింగ్ పూర్తిచేశాను. నేను సాయిదుర్గతేజ్‌కు అభిమానిని. అందరికీ ఈ సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను. హీరోయిన్ తాన్వి ఆకాంక్ష మాట్లాడుతూ, 'సాయి దుర్గతేజ్ అన్న రావడం చాలా సంతోషంగా ఉంది. అన్న అంటే నాకు చాలా గౌరవం. ఈ సినిమా చూస్తున్నంత సేపు అందరూ ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమాకు పని చేసిన అందరికీ ఎంతో థ్యాంక్స్. నాకు నటిగా మంచి గుర్తింపు ఇస్తుందని నమ్మకముంది అన్నారు. కాస్ట్యూమ్ డిజైనర్ శాన్వి మాట్లాడుతూ, సాయి దుర్గతేజ్ వచ్చినందుకు ఎంతో సంతోషంగా వుంది. మీ మదర్ నేను పేరులో యాడ్ చేయడం రియల్లీ గ్రేట్. ఈసినిమా కోసం అందరూ కష్టపడ్డారు. కమల్‌మంచి నటుడు. తప్పకుండా ఆ చిత్రం అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుంది అన్నారు. నటుడు రవి శివతేజ మాట్లాడుతూ, 'విజయ భాస్కర్ ఆర్టిస్ట్ ఎవరైనా సరే పాత్రకు సరిపోతే వాళ్ల నుంచి నటనను రాబట్టుకుంటాడు. దటీజ్ ఆయన గ్రేట్‌నెస్.ఆ కాన్ఫిడెన్స్‌తో అందరు కొత్తవాళ్లతో ఉషాపరిణయం తీశాడు. సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు.ప్రేక్షకులు ఎంటర్‌టైన్ అయ్యే ఎలి మెంట్స్ వున్నాయి.

# క్రేజీ రాంబో టైటిల్ లాంచ్..


షమ్ము హీరోగా హరీష్ మధురెడ్డి దర్శకత్వంలో, ర్యాప్ రాక్ షకీల్ సప్తాశ్వ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ది అల్టిమేట్ మాస్ మసాలా ఎంటర్‌టైనర్ 'క్రేజీ రాంబో' పూజాకార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. ఈ వేడుకలో హీరో అశ్విన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కామెడీ, యాక్షన్, డ్రామా, రొమాన్స్‌తో కూడిన రోలర్-కోస్టర్ రైడ్‌గా ఈ సినిమా ఉండబోతోంది. రాంబో టైటిల్ రోల్‌లో హీరో షమ్ము చాలా ఇంట్రస్టింగ్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు. సినిమా స్క్రీన్‌ప్లే, డైలాగ్‌లు, సంగీతం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించనున్నాయి.

టైటిల్ లాంచ్ ఈవెంట్‌లో హీరో అశ్విన్ బాబు మాట్లాడుతూ, క్రేజీ రాంబో టైటిల్ చాలా ఇంట్రస్టింగ్‌గా ఉంది. సినిమా తప్పకుండా క్రేజీగా ఉంటుందని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అందరికీ ఆల్ ది బెస్ట్. సినిమా తప్పకుండా పెద్ద విజయం సాధించాలి అని కోరారు. హీరో షమ్ము మాట్లాడుతూ, ఇది నామూడోసినిమా. మా అన్నయ్య ప్రొడక్షన్‌లో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. క్రేజీ రాంబో కథ చాలా బావుంటుంది. అందరినీ అలరిస్తుంది అన్నారు. నిర్మాత, సంగీత దర్శకుడు ర్యాప్ రాక్ షకీల్ మాట్లాడుతూ, డైరెక్టర్ మధు కథ చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. మా తమ్ముడు హీరోగా నేనే నిర్మించాలని అనుకున్నాను. చాలా మంచి కంటెంట్. అందరినీ ఎంటర్‌టైన్‌మెంట్ చేసేలా సినిమా ఉంటుంది అన్నారు. ఈ చిత్రానికి ర్యాప్ రాక్ షకీల్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ జైపాల్ రెడ్డి. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలోనే తెలియచేస్తారు. తారాగణం: షమ్ము, బ్యానర్: సప్తాశ్వ ప్రొడక్షన్స్, రచన, దర్శకత్వం: హరీష్ మధురెడ్డి.



# 'లక్కీ భాస్కర్' టైటిల్ ట్రాక్ విడుదల

దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న 'లక్కీ భాస్కర్' చిత్రం నుంచి టైటిల్ ట్రాక్ విడుదల వివిధ భాషలలో సినిమాలు చేస్తూ, దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. తెలుగులోనూ 'మహానటి', 'సీతారామం' వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న ఆయన, ఇప్పుడు 'లక్కీ భాస్కర్' అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని, ప్రముఖ నిర్మాణ సంస్థ సితారఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ స్థాయిలో నిర్మిస్తోంది. 'లక్కీభాస్కర్' సినిమాలో బ్యాంక్ క్యాషియర్‌గా మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో దుల్కర్ సల్మాన్ కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, 'శ్రీమతిగారు' గీతం విశేషంగా ఆకట్టుకొని, సినిమాపై అంచనాలను పెంచాయి. తాజాగా ఈ చిత్రం నుంచి టైటిల్ ట్రాక్ విడుదలైంది. జులై 28న దుల్కర్ సల్మాన్ పుట్టిన రోజు సందర్భంగా 'లక్కీ భాస్కర్' నుంచి టైటిల్ ట్రాక్‌ను చిత్ర బృందం ఆవిష్కరించింది. ఈ పాట మనల్ని 1980-90ల రోజుల్లోకి తీసుకెళ్తోంది. వాయిద్యాలు వినియోగించిన విధానం, ముఖ్యంగా లెజెండరీ సింగర్ ఉషా ఉతుప్ గాత్రం.. ఈ గీతాన్ని ఓ కమ్మటి విందు భోజనంలా మలిచాయి. గీత రచయిత రామజోగయ్యశాస్త్రి మరోసారి తన కలం బలం చూపించారు. 'శబాష్ సోదరా.. కాలరెత్తి తిరగరా.. కరెన్సీదేవి నిను వరించెరా' అంటూ తనదైన సాహిత్యంతో గీతాన్ని మరోస్థాయికి తీసుకెళ్లారు. కథానాయకుడి పాత్రను ఆవిష్కరించడంతో పాటు, శ్రోతలలో స్ఫూర్తి నింపేలా సాహిత్యాన్ని అందించారు. ప్రముఖ సంగీత దర్శకుడు జి.వి.ప్రకాష్‌కుమార్ ఈ పాటకోసం 1980 నాటి ఇండి - రాక్ ప్రస్తుత తరానికి తగ్గట్టుగా స్వరపరిచారు. ఈ గీతం ప్రస్తుత గీతాలకు భిన్నంగా సరికొత్త అనుభూతిని ఇస్తుంది. వయసు, భాషతో సంబంధం లేకుండా సంగీత ప్రియులందరినీ ఆకట్టుకునేలా ఉంది. 1980-90ల కాలంలో, అసాధారణ విజయాన్ని సాధించిన ఒక సాధారణ బ్యాంక్ క్యాషియర్ యొక్క 'లక్కీభాస్కర్' చిత్రంలో చూడబోతున్నాం. దుల్కర్ సల్మాన్ సినీ ప్రయాణంలో మరొక చిరస్మరణీయమైన చిత్రంలా నిలిచేలా దర్శకుడు వెంకీ అట్లూరి ఈ సినిమాని మలుస్తున్నారు.



# 'మారుతి నగర్ సుబ్రమణ్యం' ట్రైలర్

రావు రమేష్ కథానాయకుడిగా నటించిన సినిమా 'మారుతీ నగర్ సుబ్రమణ్యం'. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. క్రియేటివ్ జీనియస్ సుకుమార్ సతీమణి తబితా సుకుమార్ సమర్పణలో పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై రూపొందినచిత్రమిది. బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్యనిర్మాతలు. రావు రమేష్ సరస ఇంద్రజ.. అంకిత్‌కొయ్య, రమ్య పసుపులేటి మరోజంటగా, హర్షవర్ధన్ కీలక పాత్రలో నటించారు. సుకుమార్ సతీమణి తబిత తొలిసారి సమర్పకురాలిగా వ్యవహరించడం 'మారుతి నగర్ సుబ్రమణ్యం'తో మొదలు కావడం విశేషం. కంటెంట్ నచ్చడంతో తెలంగాణ, ఏపీలో ఈ చిత్రాన్ని అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ చెందిన మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి విడుదల చేస్తోంది. ఆగస్టు 23న సినిమాను భారీ ఎత్తున విడుదల చేయనున్నట్లు దర్శక నిర్మాతలు వెల్లడించారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా ట్రైలర్ విడుదల చేశారు. మారుతి నగర్ వాసి సుబ్రమణ్యానికి ఎటకారం ఎక్కువ. ఉదయాన్నే కిటికీ నుంచి వస్తున్న పొగలు చూసిన పొరిగింటి వ్యక్తి 'పొద్దున్నే పూజ మొదలు పెట్టావా? అగరబత్తి పొగలు క్కుతోంది' అని అడిగితే, 'గోల్డ్ ఫ్లాక్ కింగ్ అని కొత్తబ్రాండ్ అగరబత్తి. నీ కూతురు వాడుతుంటే చూసి కొన్నాను' అని చెబుతాడు. టైటిల్ రోల్ రావు రమేష్ చేయగా .. ఆయన భార్యగా ఇంద్రజ కనిపించారు. భర్త సిగరెట్లకు భార్య డబ్బులు ఇస్తోందని 'ఈరోజు నుంచి మీ సిగరెట్ ఖర్చులకు నేను డబ్బులు ఇవ్వను' అని ఇంద్రజ డైలాగ్ చెప్పడంతో అర్థం అవుతుంది. ఆ వెంటనే 'నీకు అదృష్టం ఆవగింజ అంత ఉంటే. దురదృష్టం ఆకాశమంత ఉందిరాబాబు' అని పూర్ణమ్మ చెప్పారు. ఆవిడ రావు రమేష్ అత్తగారి పాత్ర చేశారు. సుబ్రమణ్యం కుమారుడు ఏమో 'మా నాన్న అల్లు అరవింద్' అని గొప్పలు చెప్పి ఓ డబ్బున్న అమ్మాయిని ప్రేమలో పడేశారు. సుబ్రమణ్యం, అతని కుమారుడు ఏం చేశారు? ఈ కుటుంబ కథ ఏమిటి? అనేది ఆగస్టు 23న థియేటర్లలో సినిమా చూసి తెలుసుకోవాలి. కంటెంట్ ఓరియెంటెడ్ ఫిల్మ్ అని 'మారుతి నగర్ సుబ్రమణ్యం' ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది.'అవన్నీ ఒకే' అని డైలాగ్ చెప్పడంలో, నుదుట నామాలు పెట్టి కుర్చీ తీసిన సన్నివేశంలో ఆయన చూపించిన యూటిట్యూడ్ నెవ్వర్ బిఫోర్ ఎవ్వర్ ఆఫ్టర్.




జాన్వీ కపూర్ నయా లుక్



# సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ 'విరాజి'

మహా మూవీ, ఎమ్3 మీడియా పతాకంపై వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రలో ఆద్యంత్ హర్ష దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మించిన చిత్రం 'విరాజి'. ఈ చిత్రం ఆగస్టు 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా జరిగిన ఇంటర్వ్యూలో సినిమా హైలెట్స్ తెలిపారు దర్శకుడు ఆద్యంత్ హర్ష. మా నెగెటివ్ ప్లేస్ నెల్లూరు. తిరుపతిలో బయోటెక్నాలజీ చేశాను. ఫారిన్‌లో ఎంఎస్, పీహెచ్ ఇన్ న్యూరోసైన్స్ చేశాను. ఆ టైమ్‌లో మూవీస్ కథలు రాసుకున్నాను. దర్శకుడిని కావాలన్నది నా కల. నా కుటుంబ సభ్యులు ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. 2019లో ఇండియా తిరిగి వచ్చాక గత యేడాది 'విరాజి' కథ ఒక ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌కి చెప్పాను. ఆయన నిర్మాత మహేంద్ర పరిచయం. నేను ఆయనకు కథ చెప్పినప్పుడు వారికి నచ్చింది. ఇది థియేటర్లో చూడాల్సిన సినిమా కథ హీరోగా ఎవర్ని అనుకుంటున్నావ్ అని అడిగారు. వరుణ్ యూఎస్ నుంచి వచ్చారు కాబట్టి ఆయనకు ఆ స్లాంగ్, బాడీ లాంగ్వేజ్ బాగుంటుందని అనిపించింది. వరుణ్ సందేశ్‌ను కలిసి కథ చెప్పా, ఆయన విని బాగుందన్నారు. అలా 'విరాజి' ప్రి ప్రొడక్షన్ మొదలైంది. ఆరునెలలు ప్రి ప్రొడక్షన్ చేశాం. సినిమా చేశాక 4 నెలలు పోస్ట్ ప్రొడక్షన్ చేశాం. విరాజి అనే టైటిల్ నాకు అనిపించిన మీనింగ్ చీకట్లో ఉన్న వారికి వెలుగు పంచేవాడు. కొందరు శివుడు అని కొందరు చెప్పారు. విరాజి కథచెప్పాలంటే, ఓ పది మంది కొండమీద ఉండే ప్లేస్‌కి వెళ్తారు. అది మూసివేసిన పిచ్చాసుపత్రి అని తెలుస్తుంది. వాళ్లు బయటకు వచ్చి చూస్తే వాళ్ల కారు ఉండదు. మొబైల్ సిగ్నల్స్ ఉండవు. ఆ టైమ్‌లో ఆండీ అనే వ్యక్తి వారి వద్దకు వస్తాడు. అతడు వచ్చాక ఎలాంటి పరిణామాలు ఆసక్తికరంగా సినిమాలో తెరకెక్కించాం. వరుణ్ క్యారెక్టర్ రిచ్ కిడ్. సొసైటీలో పలుకుబడి ఉన్న వారసుడిగా కనిపిస్తాడు. ఎవరికీ భయపడకుండా వుంటాడు. ఏబెనైజర్ పాల్ మ్యూజిక్ చేశారు. మ్యూజిక్‌తో పదిరెట్ల ఇంపాక్ట్ విరాజికి తీసుకొచ్చాడు. ప్రమోదిని, బలగం జయరామ్, రఘుకారుమంచి, వైవా రాఘవేంద్ర, మలయాళీ అమ్మాయి అపర్ణ కీలక పాత్రలో నటించారు. ఈ సినిమా ప్రివ్యూచూసి వరుణ్ సందేశ్ చాలా ఎమోషనల్‌గా అయ్యారు. నాకు లైఫ్ ఇస్తుందని ఆయన ప్రశంసించారు. నా కెరీర్‌లో అలాంటి మంచి పవర్ ఫుల్ సినిమా చేయాలని అనుకుంటున్నారు.



# 'కుబేర' పోస్టర్ రిలీజ్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిల్మ్ మేకర్ శేఖర్ కమ్ముల, సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున క్రేజీ కాంబినేషనల్‌లో మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ కుబేర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మేకర్స్ డిఫరెంట్ పోస్టర్లు, గ్లింప్స్ ద్వారా సినిమాలోని ప్రధాన పాత్రలను పరిచయం చేశారు. శేఖర్ కమ్ముల కుబేర టీం ధనుష్ పుట్టిన రోజును అద్భుతమైన పోస్టర్‌తో సెలబ్రేట్ చేసుకుంది. పోస్టర్ చాలా ఇంట్రస్టింగ్‌గా ఉంది. ఇదివరకూ ఎన్నడూ చేయని క్యారెక్టర్‌లో కనిపిస్తున్నారు ధనుష్. ఇందులో ధనుష్ పెర్ఫార్మెన్స్ నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతోంది. అద్భుతమైన స్టార్ కాస్ట్, టాప్ నాచ్ టెక్నికల్ టీంతో శేఖర్ కమ్ముల కుబేర హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. హై బడ్జెట్ సోషల్ డ్రామా రూపొందుతున్న ఈ చిత్రంలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తుండగా, జిమ్ సర్భ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు నిర్మిస్తున్న కుబేర తమిళం, తెలుగు, హిందీ భాషల్లో మల్టీలాంగ్వేజ్ ప్రాజెక్ట్‌గా రూపొందుతోంది.



# 'విడాముయర్చి' ఫస్ట్ లుక్

యాక్షన్ కింగ్ అర్జున్.. దక్షిణాది ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని విలక్షణ నటుడు. హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, ప్రతినాయకుడిగా ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో ఈయన మెప్పించారు. మరోసారి తనదైన శైలిలో మరో విభిన్నమైన పాత్రతో 'విడాముయర్చి' లో ఆకట్టుకోబోతున్నాయన. అగ్రకథానాయకుడు అజిత్‌కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికతో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'విడాముయర్చి'. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా రీసెంట్‌గానే షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. తాజాగా 'విడాముయర్చి' నుంచి యాక్షన్ కింగ్ అర్జున్ పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.పోస్టర్‌ను గమనిస్తే ఓ రోడ్డుపై స్టైలిష్ లుక్‌ను అర్జున్ నిలబడి ఉన్నారు. బ్యాగ్రౌండ్‌లో అజిత్ షాడోలో కనిపిస్తున్నారు. అసలు అర్జున్ పాత్రకు ఉన్న లింకేటనే ఆసక్తిని పోస్టర్‌తో క్రియేట్ చేశారు మేకర్స్. 'ఎఫర్ట్స్ నెవర్ ఫెయిల్' (కష్టం ఎప్పటికీ వృధాకాదు) అనే అర్థం వచ్చేలా ఉన్న వాక్యం మరింత క్యూరియాసిటీని కలిగిస్తోంది. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో స్టార్స్‌తో భారీ బడ్జెట్ చిత్రాలు, డిఫరెంట్ కంటెంట్ బెస్ట్ సినిమాలను నిర్మిస్తోన్న టాప్‌ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్. ఈ సంస్థ అధినేత సుభాస్కరన్.. 'విడాముయర్చి' సినిమా నిర్మిస్తుండటంతో అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఆద్యంతం ఆకట్టుకునే ఎంటర్‌టైన్మెంట్ చిత్రాలతో పాటు విలక్షణమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడిగా పేరున్న మగిళ్ తిరుమేని అజిత్‌తో భారీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అజిత్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బ్లాక్ బస్టర్ మూవీ 'మంగాత' (తెలుగులో గ్యాంబ్లర్)లో అజిత్‌కుమార్, త్రిష,యాక్షన్ కింగ్ అర్జున్ త్రయం తమదైన నటనతో ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు మరోసారి వీరు ముగ్గురు ఆడియెన్స్ మెప్పించనున్నారు. ఇంకా ఈ చిత్రంలో ఆరవ్, రెజీనా కసాండ్ర, నిఖిల్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. కోలీవుడ్‌మ్యూజికల్ రాక్‌స్టార్ అనిరుద్ ఇప్పటికే చార్ట్ బస్టర్ ఆల్బమ్‌ను సిద్ధం చేశారు. ఓ ప్రకాష్ ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేస్తున్నారు. ఎన్.బి. శ్రీకాంత్ ఎడిటర్‌గా, మిలాన్ ఆర్ట్ డైరెక్టర్‌గా వర్క్ చేస్తున్నారు. ఇంకా ఈ చిత్రానికి సుందర్ స్టంట్స్‌ను కంపోజ్ చేస్తుండగా, అనువర్ధన్ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. సుబ్రమణియన్ నారాయణన్ ఎగ్జిక్యూటివ్‌గా, జె. గిరినాథన్, కె.జయశీలన్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా వర్క్‌చేస్తున్నారు. ఇంకాజి.ఆనంద్ కుమార్ (స్టిల్స్), గోపీ ప్రసన్న (పబ్లిసిటీ డిజైనర్),హరిహరసుతన్ (వి.ఎఫ్.ఎక్స్), సురేష్‌చంద్ర (పి.ఆర్.ఒ-తమిల్),నాయుడు సురేంద్రకుమార్ - ఫణి కందుకూరి (పి.ఆర్.ఒ-తెలుగు), లైకా ప్రొడక్షన్స్ హెడ్: జి.కె.ఎం తమిళ్ కుమరన్ సినిమాలో భాగమై వర్క్ చేస్తున్నారు. అజిత్‌కుమార్ 'విడాముయర్చి' సినిమా శాటిలైట్ హక్కులను సన్ టీవీ సొంతం చేసుకోగా, ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. సోనీ మ్యూజిక్ ద్వారా ఆడియో విడుదల.



# తొలి 'ఫిమేల్' సీ వ్లాగర్'..



**సముద్రంలోకి దిగడం, చేపలు పట్టడం.. అంత సులువు కాదు. మగవాళ్లే చాలా కష్టపడతారు. ఆ అమ్మాయితో ఇదే చెప్పారంతా. కానీ అది భయపెట్టకపోగా మరింత ఆసక్తిని పెంచిందామెలో అందుకే వేటకు బయల్దేరింది. అది ఆకర్షించాక ఆ కష్టన్ని ప్రపంచంతో పంచుకోవడమే కాదు, వ్యాపారవేత్తగానూ మారింది.. 22 ఏళ్ల సుభిక్ష!** పుట్టామా.. పోయామా అన్నట్టు ఉండకూడదు. ప్రపంచానికి మనమేంటో తెలియాలి అంటుంది సుభిక్ష. ఈమెది తమిళనాడులోని పెరియతాళై అనే జాలరి గ్రామం. డిగ్రీ పూర్తి చేసింది. తండ్రి కుమార్‌ని చూసి చేపలు పట్టడంపై ఆసక్తిని పెంచుకుంది. వెంట వస్తానని నాన్నను బతిబాలేది. చిన్నప్పుడు సర్దిచెప్పేవారు. కాస్త పెద్దయ్యాక సరేననేవారు కానీ ఉదయాన్నే చెప్పకుండా వెళ్లిపోయేవారు. ఇలా కాదని ఓ రోజు రాత్రంతా మేల్కొనే కూర్చుందట సుభిక్ష. ఇక వేరే మార్గం లేక తనతోపాటు తీసుకెళ్లారామె తండ్రి. హోరెత్తే సముద్రగాలి, అలల కుదుపులు, అక్కడి వాతావరణానికి చాలామంది ఇబ్బంది పడతారు. కానీ సుభిక్షకు ఆ నీళ్లు, అక్కడి వాతావరణం ఆకర్షించాయి. దీంతో వెళ్లడం కొనసాగించింది. చుట్టుపక్కలవాళ్లు, బంధువులు ఆడపిల్ల చేపల వేటకి ఎందుకు? చదువైందిగా.. పెళ్లి చేసి పంపేయండి అని ఆమె తండ్రికి సలహా ఇచ్చినా.. ఆయన కూతురి ఇష్టాన్ని కాదనలేకపోయారు. అంతేకాదు, నీకు నచ్చింది చేయమని భుజం తట్టారు. అప్పుడే కేవలం వెళ్లి రావడం కాదు, ఈ కష్టాన్ని అందరికీ చూపించాలనుకుంది సుభిక్ష. 'మీనవ పొన్ను సుఖి' పేరుతో ఇన్‌స్టాలో వీడియోలు పంచుకోవడం మొదలుపెట్టింది. పడవ ప్రయాణం, చేపలు పట్టడం.. ఇలా బోలెడు విషయాలను పంచుకుంటుంది. తమిళనాడులో తొలి 'ఫీమేల్ సీ వ్లాగర్' గుర్తింపు తెచ్చుకోవడమే కాదు, రెండు లక్షల మందికిపైగా ఫాలోయర్లనూ సంపాదించుకుంది. ఆ తరవాత తనకు తెలిసిన చేపలతోనే ఏదైనా చేయాలనుకున్న ఆమె 'మీనవ పొన్ను సుభి సీఫుడ్' పేరుతో చేప పచ్చళ్ల వ్యాపారం ప్రారంభించింది. 'తొలిరోజుల్లో ప్రయోగాలు విఫలమయ్యాయి. నష్టమూ వచ్చింది. అయినా ప్రయత్నించా. ప్రస్తుతం 7 రకాల చేపల పచ్చళ్లు అమ్ముతున్నా. అవి తమిళనాడులోనే కాదు బెంగళూరు, ఢిల్లీ సహా అనేక ప్రాంతాలకు వెళుతున్నాయి' అంటోంది 23 ఏళ్ల సుభిక్ష. అమ్మాయిలూ లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి, దాన్ని సాధించడానికి కష్టపడాలి. అలాంటి వారికి నేను ఉదాహరణగా ఉండాలనుకున్నా నంటోన్న సుభిక్ష. సర్ఫింగ్, బైక్ రైడింగ్ వంటివెన్నో చేస్తుంది. విదేశాలకీ తన పచ్చళ్లను పంపాలన్నది ఈ అమ్మాయి కోరిక. ◻

# తరుగులేని విజయం నమోదు



మను బాకర్

**ఇక నీ కలలను పక్కన పెట్టేయ్ అని నా మనసు నాకెన్నిసార్లు చెప్పిందో! అపజయాలంతే.. మన నమ్మకాన్ని నిర్వీర్యం చేస్తాయి. కానీ, వాటి అధిగమిస్తేనే, ఆ దశనుదాటితేనే. విజయతీరాలకు చేరగలుగుతాం అంటోంది భారత స్టార్ షూటర్ మను బాకర్.. తను అక్షరాలా అదే చేసిది. ప్రపంచ యువనికపై తిరుగలేని విజయాన్ని నమోదు చేసుకుంది. దాన్ని తన తల్లిదండ్రుల మద్దతుతో పాటు భగవద్గీత పారాయణమూ ఉపయోగపడిందంటోంది. అదెలాగో, ఆ కథ ఏంటో తెలుసుకుందాం..**

పద్నాలుగేళ్ల టీనేజర్‌గా షూటింగ్ రేంజ్‌లోకి అడుగుపెట్టింది మను బాకర్. పారిస్ ఒలింపిక్స్ వేదికగా సంచలన విజయాన్ని నమోదు చేసుకుంది. ఆమెది హరియాణాలోని ఝజ్జర్ దగ్గరున్న గోరియా గ్రామం. తండ్రి రామ్‌కిషన్, బాకర్ మర్చంట్ నేవీలో పనిచేస్తున్నారు. తల్లి సుమేధ గృహిణి. ఆ రాష్ట్రంలో బాలబాలికల నిష్పత్తిలో తీవ్రమైన వ్యత్యాసం, ఆడపిల్లలపై ఆంక్షలూ ఎక్కువే. అయితే, ఆ రాష్ట్రంలో బాలబాలికల నిష్పత్తిలో తీవ్రమైన వ్యత్యాసం, ఆడపిల్లలపై ఆంక్షలూ ఎక్కువ. అయితే, అవేవీ తమ బిడ్డపై ప్రభావం చూపించకూడదనుకున్నారు ఆమె తల్లిదండ్రులు. కూతురి ఇష్టాలు, లక్ష్యాలకు చేయూతనివ్వాలనుకున్నారు. ఆడపిల్లలకు ఆటలెందుకన్న వారి మాటలు లెక్క చేయక, కష్టసుఖాల్లో కూతురికి అండగా నిలిచారు. షూటింగ్ ప్రపంచకప్ సహా ఎన్నో టోర్నీల్లో అద్భుత ప్రదర్శన చేసి భారీ అంచనాల మధ్య టోక్యో ఒలింపిక్స్ బరిలోకి దిగింది మను బాకర్. అయితే, ఆరంభంలో అదరగొట్టిన ఆమె పిస్టల్ తరవాత మొరాయించడంతో మధ్యలో ఆటను ముగించాల్సి వచ్చింది. ఆ విషయం తనని చాన్నాళ్లు ఒత్తిడికి గురి చేసింది. ఆపై మరెన్నో వివాదాలూ చుట్టుముట్టాయి. ఇవన్నీ ఆమెను తీవ్ర నిరాశలోకి నెట్టేశాయి అంటోంది మను. టోక్యో ఒలింపిక్స్ తరవాత చాన్నాళ్లు మనస్ఫూర్తిగా కూడా నవ్వలేక పోయా. దాన్నుంచి బయట పడేందుకు చాలా సమయం పట్టింది. అయినా ఆట వదిలేయాలనుకోలేదు. ఎలాగైనా తిరిగి సాధించాలనుకున్నా. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునుడికి ఫలితంపై కాకుండా కర్మపై దృష్టిపెట్టమని చెప్పాడు. నేనూ అదే చేశా. ముఖ్యంగా ఒత్తిడిని అదుపు చేసుకోవడానికి భగవద్గీతను చదివా. స్నేహితులతో కలిసి షాపింగ్ చేసేదాన్ని. వయొలిన్ వాయించేదాన్ని.



యోగాపై ఇష్టం పెంచుకున్నా. ఇవన్నీ నా ఒత్తిడిని అదుపు చేసేవే. ఒకవేళ మనం దాన్ని నియంత్రించుకోలేక పోతే ముందుకు సాగలేం. ఈ క్రమంలో మనం కొంత ఓపికతో వేచి ఉంటే చాలు విజయం సాధించగలమని నమ్ముతా. ఆ నమ్మకమే ఈ రోజు నిజమైంది. పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్యం అందుకోవడం కలలా అనిపిస్తోంది. ఈ ఘనత సాధించిన మొదటి మహిళాగానూ గుర్తింపు పొందడం గర్వంగానూ ఉంది. ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవడానికి కృషి చేస్తానంటోంది మను బాకర్. ◻

# కొబ్బరి బొండం దివ్య ఔషధం



వేడి తాపానికి విరుగుడు అనగానే ముందుగా గుర్తొచ్చేది కొబ్బరి నీళ్లు. అంతేనా.. నీరసం, నిస్సత్తువ, తలనొప్పి, వికారం, వేడిచేయడం, అరికాళ్ల మంటలు..ఇలా ఎన్నిటికో దివ్య ఔషధం కొబ్బరిబొండం. ఇందులో ఏమేం సుగుణాలున్నాయో చూద్దాం..

కొబ్బరి నీళ్లలో ప్రొటీన్లు, పీచు, చక్కెర, కాల్షియం, పొటాషియం, మెగ్నీసియం, సోడియం, భాస్వరం ఉన్నందున శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల వెంటనే శక్తి వస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మూత్రపిండాల్లో ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. రాళ్లు ఏర్పడే అవకాశం తగ్గుతుంది. కొబ్బరి నీళ్లలో ఉండే ఖనిజాలు, యాంటాక్సిడెంట్లు శరీరానిన ఆరోగ్యంగా ఉంచుతాయి. కండరాల పనితీరు మెరుగవుతుంది. ఎముకలు, దంతాలు పటిష్టంగా ఉంటాయి. జీర్ణప్రక్రియ సజావుగా ఉంటుంది. డీ హైడ్రేషన్ సమస్య తలెత్తదు. చర్మం పొడిబారదు, నేవళంగా ఉంటుంది. ఊబకాయం రాదు. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయి క్రమబద్ధంగా ఉంటుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. అనినటినీ మించి ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. తియ్యటి కొబ్బరినీళ్లని ఎక్కువమంది అలాగే తాగుతారు. భిన్నమైన రుచి కావాలనుకునేవాళ్లు.. పండ్లరసాలు లేదా నిమ్మరసం కలిపి తాగొచ్చు. ◻

# జుట్టుకు అవిసె గింజలు..

**అధిక బరువును** తగ్గించుకోవడానికి అవిసె గింజల్ని ఆహారంలో భాగం చేసుకుంటారు చాలామంది. ఇందులోని ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు, అత్యధిక ఫైబర్లు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అంతేకాదు.. ఈ ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు చర్మం, కుదుళ్ల ఆరోగ్యానికి మేలు చేసే కొలాజెన్ ఉత్పత్తికీ తోడ్పడతాయి. ఈ క్రమంలో జుట్టు, కుదుళ్ల ఆరోగ్యానికి మేలు చేసే ఈ అవిసె గింజల హెయిర్‌ప్యాక్ ట్రై చేయండి..




**కావాల్సినవి :** అవిసె గింజలు : ఒక కప్పు, నీళ్లు: ఆరు కప్పులు, **కొబ్బరి నూనె:** ఐదు టీస్పూన్లు.

**తయారీ** : ఒక కప్పు అవిసె గింజలకి ఆరు కప్పుల నీరు చేర్చి బాగా మరిగించాలి. నీళ్లు సగానికి రాగానే స్టౌ మీద నుంచి దించి చల్లారనివ్వాలి. చల్లారినప్పుడు ఆ నీరు జెల్‌లా మారడం గమనించవచ్చు. ఇప్పుడు ఒక పల్చటి శుభ్రమైన క్లాత్ తీసుకొని, జెల్ నుంచి అవిసె గింజలను వడగట్టాలి. ఇలా వడగట్టిన జెల్‌కి ఐదు టీస్పూన్‌ల కొబ్బరినూనెను చేర్చాలి.

**ఎలావాడాలి:** హెయిర్ ప్యాక్ వేసుకునే ముందు జుట్టు శుభ్రంగా, పొడిగా ఉండాలి. జట్టుని సన్నని పాయలుగా విడదీస్తూ హెయిర్ ప్యాక్ కోసం తయారు చేసుకున్న జెల్‌ని కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టించాలి. నెమ్మదిగా ముని వేళ్లతో ఒక పది నిమిషాల పాటు కుదుళ్లను మసాజ్ చేసి, గంటపాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోవాలి. ఈ హెయిర్ ప్యాక్ జుట్టు పెరగ దానికి తోడనపడటమే కాకుండా హెయిర్ కండిషన్‌గానూ ఉపయోగపడుతుంది. ◻

# పిల్లలు ఎత్తు పెరగడం లేదా?

తమ పిల్లలు ఎత్తుగా ఉండాలి.. ఎత్తుకు తగ్గ బరువుండాలి. అని తల్లిదండ్రులు కోరుకోవడం సహజం. అయితే కొంతమంది చిన్నారుల్లో పెరుగుదల మందకొడిగా సాగడం, ఒక వయసొచ్చాక ఆగిపోవడం వల్ల సరైన ఎత్తు పెరగక పొట్టిగా కనిపిస్తుంటారు. తల్లిదండ్రుల జీన్స్ ఒక్కటే దీనికి కారణం అనుకుంటే పొరపాటే! ఎందుకంటే పోషకాహార లోపం, శరీరానికి సరైన వ్యాయామం లేకపోవడం, వారుండే వాతావరణం. వంటివీ చిన్నారుల ఎత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలోనే పిల్లలు ఎత్తు పెరగడానికి కొన్ని వ్యాయామాలు దోహదం చేస్తాయంటున్నారు. మరి, ఏంటా వర్కవుట్లు? మనమూ తెలుసుకుందాం..



**స్ట్రెచింగ్ వ్యాయామాలు ...** స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయడానికి సులభంగా ఉండడంతో పాటు, పిల్లలు ఎత్తు పెరగడానికి ఎంతో ప్రభావవంతంగా పని చేస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో నిటారుగా నిల్చొని కిందికి వంగుతూ కాలి వేళ్లను అందుకోవడం, కాళ్లు ముందుకు చాపి కూర్చొని చేతి వేళ్లతో కాళ్లను అందుకోవడం, శరీర పైభాగాన్ని ఇరువైపులా వంచుతూ చేసే వ్యాయామాలు.. ఇలాంట వర్కవుట్లు వెన్నెముకకు ఫ్లెక్సిబులిటీని అందిస్తాయి. అది సులభంగా సాగేలా చేస్తాయి. ఫలితంగా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగడం సులువవుతుంది.

**వేలాడితే మంచిదే!...** పిల్లల ఎత్తు పెరగడానికి చాలామంది నిపుణులు సూచించే వ్యాయామాలివి. బార్ హ్యాంగింగ్స్, హ్యాంగింగ్ రాడ్, పుల్‌అప్స్, చిన్-అప్స్.. వంటి ఎక్సర్‌సైజెస్ వెన్నెముకను సులభంగా సాగేలా చేస్తాయి. తద్వారా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగచ్చు. అలాగే ఈ వ్యాయామాలు వెన్ను, భుజాల కండరాలకు దృఢత్వాన్ని అందించి ఫిట్‌గా మార్చుతాయి.



**యోగాసనాలతో...** కొన్ని రకాల యోగాసనాలు శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాదు.. పిల్లలు ఎత్తు పెరగడానికీ దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు. సూర్య నమస్కారాలు చేయడం వల్ల శరీరమంతటికీ చక్కటి వ్యాయామం అందుతుంది. అలాగే భుజాలు, వీపు, కాళ్లలోని కండరాలను బలంగా మార్చి సులభంగా సాగేలా చేస్తుంది. ఇక చక్రాసనం వల్లభుజాలు, పాదాలపై ఒత్తిడి పడుతుంది. తద్వారా అక్కడి కండరాలు దృఢమవడంతోపాటు సాగుతాయి. ఫలితంగా ఎత్తు పెరిగే ప్రక్రియ వేగవంతమవుతుంది.

**స్కిప్పింగ్-స్విమ్మింగ్...** స్కిప్పింగ్ ఆడడమంటే ఆడపిల్లలకు భలే సరదా. ఎంతో సరదాగా చేసే ఈ వ్యాయామం వారి శరీరానికి దృడత్వాన్ని అందించడమే కాదు.. గుండె ఆరోగ్యాన్ని సైతం మెరుగుపరుస్తుంది. అలాగే ఈ వర్కవుట్‌లో భాగంగా ఎగిరి దూకే క్రమంలో వెన్నెముక, భుజాలు, కాళ్లలోని కండరాలు ఫ్లెక్సిబుల్‌గా మారతాయి. సులభంగా సాగేలా తయారవుతాయి. ఫలితంగా వయసు పెరిగే కొద్దీ ఎత్తు పెరగడం ఈజీ అవుతుంది. ఇక ఈత కొట్టే క్రమంలో కూడా శరీరాన్ని ముందు సాగదీస్తాం. తద్వారా వెన్నెముకకు చక్కటి వ్యాయామం అందుతుంది. ఇది కూడా ఎత్తు పెరిగేందుకు సహాయపడుతుంది.



**ఇవి కూడా!..** ◆. మన శరీరంలో హెచ్‌జిహెచ్ అనే పెరుగుదల ప్రేరేపించే హార్మోన్ ఉంటుంది. ఇది పిల్లల్లో నిద్రపోయినప్పుడు మాత్రమే విడుదలవుతుందట! అందుకే చిన్నారులు ఎంత చక్కగా నిద్రపోతే అంతగా పెరుగుతారంటారు.

◆ విటమిన్ 'డి' సైతం చిన్నారులు ఎత్తు పెరిగేందుకు పేరేపిస్తుందంటున్నారు నిపుణులు. ఇది కండరాలు, ఎముకల సామర్థ్యం పెరిగేలా చేసి.. పరోక్షంగా ఎత్తు పెరగడానికి సహకరిస్తుంది. ఇందుకోసం రోజూ కాసేపు ఎండలో నిలబడడం.. చేపలు పుట్టగొడగులు, గుడ గుడ్లు.. వంటి విటమిన్ 'డి' అధికంగా ఉండే ఆహార పదార్థాలు వారి డైట్‌లో భాగం చేడం మంచిది.

◆ పిల్లలకు అందించే ఆహారంలో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు.. ఇలా అనినన పోషకాలు ఉండేలా చూసుకోవాలి. ఇందుకోసం సీజనల్ పండ్లు అన్ని రకాల కాయకూరలు దుంపలు ఆకుకూరలు వంటివన్నీ వీరి ఆహారంలో చేర్చాలి. ◻

# ఇరుగూ పొరుగూ చూసుకోవాలి..



**మనం ఎప్పుడైనా ఇల్లుమారాలనుకున్నప్పుడు ఇరుగూ పొరుగూ చేసుకోవాలని పెద్దవాళ్లు చెబుతుంటారు కదా!** అందుకు కారణమేదైనా..తాజాగా బోస్టన్‌మెడికల్ సెంటర్ చేసిన పరిశోధనలు మాత్రం ఆ మాటలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మన చుట్టూ ఉండే వాతావరణం పిల్లలు తెలివితేటలపై ప్రభావం చూపిస్తుందట. అందులోనూ చదువుకున్నవాళ్లు మన పక్కింట్లో ఉంటే.. పిల్లల్లో భాషా నైపుణ్యాలతోపాటు కాగ్నిటివ్ సామర్థ్యాలూ ఎరుగుతాయట. ఆ మార్పు వారిలో శిశువుగా ఉన్నప్పటినుంచి మొదలవుతుందట. అందుకోసం పరిశోధకులు బోస్టన్, లాస్ ఏంజెలెస్ ప్రాంతాల్లోని 65 మంది శిశువులపై ప్రయోగం చేశారట. ఇందుకు రకరకాల వాతావరణాల్లో పెరిగే 6 నుంచి 12 నెలల పిల్లల్ని ఎంచుకున్నారు ఎలక్ట్రోఎన్ సెఫలోగ్రఫీ (ఈఈజి) ద్వారా వారి మెదడు పనితీరును క్షుణ్ణంగా పరిక్షించారట. పిల్లల్లో కాగ్నిటివ్ డెవలప్ మెంట్‌ను ముల్లెన్ స్కేల్స్ ఆఫ్ ఎర్లీ లెర్నింగ్ (ఎమ్ఎస్ఇఎల్) విధానంలో .. అంటే రకరకాల ఆటల ద్వారా, అంచనా వేశారు. చుట్టూ చదువుకున్న వ్యక్తులు ఉంటే, ఆ పిల్లల్లో మెదడు పనితీరు మెరుగ్గా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఎందుకంటే వాళ్ల నుంచి చిన్నారులు నేర్చు కునే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులుచెబుతున్నారు. అందుకే మనం నివసించే ప్రదేశాన్ని ఒకటికి రెండు సార్లు ఆలోచించుకుని ఎంచుకోవాలి. ◻

# వాటర్ బాటిల్ శుభ్రత

**ఒకప్పుడు కాలేజీకో, ఆఫీసుకో లేదంటే ఏవైనా ప్రయాణాలు చేసేటప్పుడో నీళ్ల సీసాలు వెంటతీసుకెళ్లేవారు. కానీ, ఇప్పుడు ఇంట్లోనే ఉన్నా.. బాటిల్‌తో తాగేవారే ఎక్కువ.**



అయితే, వీటిని సరిగా శుభ్రం చేయకపోతే మాత్రం వాసనరావడమే కాదు.. అనారోగ్యాలూ చుట్టుముడతాయి మరెలా అంటారా?

✦ గిన్నెలు తోమే లిక్విడ్ సోప్‌తో శుభ్రం చేయొచ్చు. అయితే, అందులోని రసాయనాలు ప్రభావం చూపించకుండా చివర్లో కాస్త ఉప్పు వేసి కడగడం మరిచిపోవద్దు.

✦. రాగి సీసాలను మానరతం సాల్ట్‌తో కగడకూడదు. ఇలా చేసేత అది రసాయన చర్య జరిపి కాపర్ క్లోరైడ్‌ని ఏర్పరుస్తుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. బదులుగా వేడినీళ్లతో శుభ్రం చేయడం మేలు.

✦ వాటర్ బాటిళ్ల వాసన పోయి శుభ్రపడాలంటే.. నిమ్మ, వేప మిశ్రమం బాగా ఉపయోగపడుతుంది. కాస్త వేప పొడి, నిమ్మరసం వేసి నిండా నీళ్లు పోసి అలానే ఓ రెండు మూడు గంటలు ఉంచేయండి. తరవాత తాజా నీళ్లతో శుభ్రం చేస్తే సరి.

✦. నిమ్మ చెడు వాసనకు చెక్ పెడుతుంది. బ్యాక్టీరియానూ దూరం చేయగలదు. అందుకే, గోరువెచ్చని నీళ్లల్లో కాస్త నిమ్మరసం వేసి బాగా కదపాలి. ఆపై మంచినీళ్లతో రెండు మూడుసార్లు చేస్తే సరి. జిడ్డుతో పాటు దుర్వాసనా దూరమవుతుంది. వినెగర్ వేసినా ఫలితం ఉంటుంది.

✦ చెడు వాసన, జిడ్డు, క్రిములు.. వీటిని దూరం చేయడానికి వంట సోడాను మించిన పరిష్కారం లేదంటే నమ్మండి. ఓ చెంచా వంటసోడా వేసి నీళ్లు పోసి ఓ గంట ఉంచాక శుభ్రం చేయండి. ఇలా రోజు విడిచి రోజు చేస్తే మేలు. ఇది సీసాను సులవుగా శుభ్రపరుస్తుంది కూడా. ◻

# జలదాన మహిమ !

ఒకసారి **యమధర్మరాజు** దానధర్మాలు చేసి పేరు తెచ్చుకున్న భగీరధుడుని కలిసాడు. మీరు దాన ధర్మములు చేయడంలో అపరభగీరధుడుగా ఇంత మంచిపేరు తెచ్చుకున్నందుకు సంతోషం. ఈ దానఫలం గురించి ఏమైనా నాకు కూడా కాస్త తెలియజేస్తారా! అడిగాడు సంతోషం. ఈ దానఫలం గరించి ఏమైనా నాకు కూడా కాస్త తెలియజేస్తారా! అడిగాడు సందేహంగా, అందుకు భగీరదుడు వినయపూర్వకంగా నమస్కరించి. 'యమధర్మరాజా! మీకు తెలియని ధర్మం వుండా! దానం అంటే ధనం, ధాన్యరాశులు దానం చేయడం మాత్రమే కాదు. జలదానం కూడా గొప్పది. జలం పవిత్రమైనది జలం దానం చేయడం కూడా పుణ్యప్రదం అని చెప్పాలి. సకల జనులకు జీవనాధారం. ఈ జలమే. పూర్వకాలంలో చెరువులు, తటాకాలు తవ్వించడం ద్వారా వేసవి దాహం తీర్చిన వారు కావడం వలన సమస్త పాపాలు నశించి అనంతపుణ్య ఫలం పొందగలరు. అని యమలోకాధిపతికి భగీరదుడుకి ఈ విషయం తెలియ జేసాడు. జలదానంలో అంతటి ఫలం ఉన్నదా! అని ఆశ్చర్యం వ్యక్తం చేసాడు యమధర్మరాజు. అవును ధర్మరాజూ! మండువేసవిలో చల్లటి నీరు ఇచ్చి దాహం తీర్చిన వారికి కూడా ఈ పుణ్య ఫలం విశేషంగా దక్కుతుంది. అంటూ వివరించాడుభగీరధుడు. అయితే మేముకూడా ఈ విషయంపై పరిశీలించి జలదాన మహిమతో కూడిన పాపపుణ్యములు పరిగణనలోకి తీసుకోగలము. అని యముడు తన లోకానికి తిరిగి వెళ్లి పోయాడు. అందుకే మనం జలమును వృధా చేయరాదు. జలమును సద్వినియోగం చేసుకోవాలి. జలమును గౌరవించాలి. సకల ప్రాణ కోటికి జలమే జీవనాధారం. అని అందరూ గ్రహించాలి.



-ఎల్.ప్రఫుల్ల చంద్ర

ఆధ్యాత్మికం

# అనర్సా మిఠాయి



**ఝార్ఖండ్** రాష్ట్ర ప్రత్యేక మిఠాయి **అనర్సా**. ఇది చేయడానికి ఏమేం కావాలంటే.. బియ్యం కప్పున్నర, గోధుమపిండి అర కప్పు, బెల్లం పొడి కప్పు, పావు కప్పు పాల, 3 చెంచాల వెన్న, చెంచా గసగసాలు, పావు కప్పు నువ్వులు, పావు చెంచా యాలకుల పొడి, వేయించడానికి సరిపడా నూనె అవసరమవుతాయి.



తయారీ చాలా సులువే..నువ్వులు, గసగసాలను కలిపి ఒక పళ్లెంలో పోయాలి. బియ్యం ముందు రోజు రాత్రి నానబెట్టి,ఉదయం ఆ నీళ్లు తీసేసి.. గ్రైండ్ చేయాలి. ఆ బియ్యప్పిండిని ఒక పాత్రలోని తీసుకుని.. గోధుమపిండి, నెయ్యి, యాలకుల పొడి, బెల్లంపొడి, పాలు, వెన్న జతచేసి బాగా కలపాలి. ఈ పిండిని నిమ్మకాయంత భాగాలుగా తీసుకుని, అరచేతులతో బూరెల్లా చేసి.. నువ్వులు,గసగసాల్లో ముంచి తీసి..కాగుతున్న నూనెలో వేయించాలి. బంగారు రంగులోకి మారగానే టిష్యూ పేపర్ మీదకి తీస్తే సరి. ఘుమఘుమలాడే అనర్సా రెడీ. ఈ తియ్యటి స్వీటు ఎంతో శక్తి కూడా. ◻



# మేజర్ లీగ్ క్రికెట్ విజేత వాషింగ్టన్ ఫ్రీడం

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక మేజర్ లీగ్-2024 ఎడిషన్ టైటిల్‌ను వాషింగ్టన్ ఫ్రీడం కైవసం చేసుకుంది. ఫైనల్స్‌లో శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్‌పై 96 పరుగుల తేడాతో వాషింగ్టన్ ఫ్రీడం ఘన విజయం సాధించింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వాషింగ్టన్ ప్లేయర్లు స్టీవ్ స్మిత్ 52 బంతుల్లో 88 పరుగులు, 7 ఫోర్లు, 6 సిక్సర్లను చేసి మెరుపు ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీ స్కోరు చేసింది. గ్లెన్ మ్యాక్స్‌వెల్ 22 బంతుల్లో 40 పరుగులు, ఒక ఫోరు, 4 సిక్సర్లతో ఆఖర్లో చెలరేగి ఆడాడు. సీజన్ ఆద్యాంతం భీకర ఫామ్‌లో ఉండిన ట్రవిస్ హెడ్ ఈ మ్యాచ్‌లో 9 పరుగులకే ఔటయ్యాడు. ఆండ్రిన్ గౌస్ 14 బంతుల్లో 21 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్, ముక్తార్ అహ్మద్ 9 బంతుల్లో 19 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్ చేసి నాటౌట్‌గా ఫర్వాలేదనిపించారు. యూనికార్న్స్ బౌలర్లలో కమిన్స్ 2 వికెట్లు, హసన్ ఖాన్, హరీష్ రోఫ్, డ్రైసస్‌డేల్ తలో వికెట్ పడగొట్టారు. కాగా 208 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన యూనికార్న్స్ మార్కో జన్సెన్ (4-1-28-3), రచిన్ రవీంద్ర (4-0-23-0), ఆండ్రూస్ టై (2-0-12-2), సౌరభ్ నేత్రావల్కర్ (4-0-33-1), మ్యాక్స్‌వెల్ (2-0-14-1) ధాటికి 16 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌట్ అయింది.

## గ్లోబల్ టి 20 టోర్నీలో ఆస్ట్రేలియా ఘన విజయం

**ఢిల్లీ:** గ్లోబల్ టీ 20 కెనడా టోర్నీలో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. ఆస్ట్రేలియా ఆటగాడు మార్కస్ స్టోయినిస్ ఆల్ రౌండ్ షోతో అదరగొట్టాడు. కెనడాలో సోమవారం జరిగిన ఈ టోర్నీలో సర్రే జాగ్వర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న స్టోయినిస్ టోరంటో నేషనల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాట్‌తోను, ఆతర్వాత బంతితో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన జాగ్వర్స్ స్టోయినిస్ హాఫ్ సెంచరీతో 37 బంతుల్లో 57 పరుగులు, 3 ఫోర్లు, 4సిక్సర్లు చేసి రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 161 పరుగులు చేసింది. జాగ్వర్ ఇన్నింగ్స్‌లో కైల్ మేయర్స్ 27 పరుగులు, విరన్‌దీప్ సింగ్ 23 పరుగులతో నాటౌట్‌గా ఓ మోస్తరు స్కోరు చేయగా, సునీల్ నరైన్ 2 పరుగులు, బ్రాండన్ మ ఎక్‌ముల్లెన్ 18 పరుగులు, శ్రేయస్ మొవ్వ 4 పరుగులు, మొహమ్మద్ నబీ 13 పరుగులతో పేలవ ప్రదర్శనతో నిరాశపరిచారు. టోరంటో బౌలర్లలో రోహిద్ ఖాన్, జునైద్ సిద్ధిఖీ తలో 2 వికెట్లు, రొమారియో షెపర్డ్, జతిందర్ పాల్ చెరో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం ఓ మోస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన టోరంటో స్టోయినిస్ (3-1-19-3), సునీల్ నరైన్ (3-0-3-3), మొహమ్మద్ నబీ (2-0-6-2), టెన్ లిస్టర్ (3-0-14-1), హర్మీత్ సింగ్ (2.1-0-18-1) దెబ్బకు 17.1 ఓవర్లలో 81 పరుగులకు ఆటౌట్ అయింది. టోరంటో ఇన్నింగ్స్‌లో ఉన్ముక్త్ చంద్ 21 పరుగులు, డస్సెస్ 15 పరుగులు, కిర్టన్ 11 పరుగులు, రోహిత్ పాడెల్ 10 పరుగులతో రెండంకెల స్కోరు మాత్రమే చేయగలిగారు.

## కొత్తగా ఢిల్లీ ప్రీమియర్ లీగ్

**ఢిల్లీ:** భారత్‌లో త్వరలో మరో కొత్త టోర్నీ ప్రారంభం కాబోతోంది. ఢిల్లీ ప్రీమియర్ లీగ్ పేరిట టోర్నీని ఆరంభించనున్నట్లు ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. అగస్టు ద్వితీయార్థ భాగంలో ఈ లీగ్‌ను మొదలుపెట్టనున్నట్లు పేర్కొంది. మ్యాచ్‌లన్నీ అరుణ్ జైట్లీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపింది. మిగిలిన రాష్ట్రాల కంటే భిన్నంగా ఢిల్లీ తమ ప్రీమియర్ లీగ్‌ను నిర్వహించనుంది. ఈ టోర్నీలో పురుషులతో పాటు, మహిళా జట్లకు కూడా అవకావం ఇవ్వనుంది. మొత్తంగా 40 మ్యాచ్‌ల నిర్వహణకు షెడ్యూల్ ఖరారు చేస్తామని వివరించింది. ఇందులో 33 మెన్, 7 వుమెన్ క్రికెట్ మ్యాచ్‌లు ఉంటాయని వెల్లడించింది. ఇక ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో మొత్తంగా ఆరు జట్లు (మెన్) ఉంటాయని, వీటి కోసం ఫ్రాంచైజీలు 49.65 కోట్ల రూపాయల మేర ఖర్చు చేయవచ్చని పేర్కొంది. ఇందులోని టాప్ 4 బిడ్డర్లు మహిళా జట్లను ఆటోమేటిక్‌గా కైవసం చేసుకుంటాయని వెల్లడించింది, కాగా ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాల క్రికెట్ బోర్డులు సైతం టీ 20 లీగ్‌లు నిర్వహిస్తూ స్థానిక ఆటగాళ్ల ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగానే తమిళనాడు ప్రీమియర్ లీగ్, ఉత్తరప్రదేశ్ టీ 20 లీగ్, ఆంధ్ర ప్రీమియర్ లీగ్, కర్నాటక, పంజాబ్, వెస్ట్‌బెంగాల్, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ ప్రీమియర్ లీగ్‌లు పుట్టుకొచ్చాయి.

# మరో కాంస్య పోరులో ఫైనల్‌కు మనూ జోడీ

### రైఫిల్‌లో షూటర్ రమిత, అర్జున్‌కు నిరాశ

### టెన్నిస్‌లో బోపన్న జోడీ ఔట్

### బ్యాడ్మింటన్‌లో అశ్వనీ పొన్నప్ప జోడీ ఓటమి

### పారిస్ ఒలింపిక్స్‌లో కొనసాగుతున్న పతకాల వేట




**ఢిల్లీ:** పారిస్‌ఒలింపిక్స్‌లో భారత్ పతకాలవేట కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం జరిగిన షూటింగ్ ఈవెంట్‌లో భారత్‌కు మరో పతకం దక్కే ఛాన్స్ అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇప్పటికే భారత్‌కు తొలిసారి మహిళల షూటింగ్ సింగిల్స్‌లో కాంస్య పతకాన్ని అందించిన మనూ భాకర్ తాజాగా మిక్స్‌డ్ జోడీలోనూ మరో పతకానికి చేరువలో నిలిచింది. తాజాగా జరిగిన 10 మీటర్ల పిస్టల్‌మిక్స్‌డ్ టీమ్ క్వాలిఫికేషన్‌లో భారత్ షూటర్స్ మను భాకర్-సరబ్‌జోత్ సింగ్ జోడీ 580 పాయింట్లతో మూడో స్థానాన్ని కైవసం చేసుకుని కాంస్యం బరిలో చోటు దక్కించుకుంది. ఈ మిక్స్‌డ్ ఈవెంట్‌లోనూ మనూ పతకాన్ని సొంతం చేసుకుంటే ఒలింపిక్ చరిత్రలో ఓ అరుదైన రికార్డును సృష్టించినట్లవుతుంది. కాగా క్వాలిఫికేషన్ పోరులో టాప్-4లో నిలిచిన వారే ఈ ఫైనల్ పతక పోరుకు అర్హత సాధించారు.ఇందులో మొదటి రెండు స్థానాల్లోన ఉన్నవారు గోల్డ్ మెడల్ కోసం పోటీలో దిగుతారు. అక్కడ ఓటమిపాలైతే ఆ ప్లేయరు రజతాన్ని అందుకుంటారు. ఇకమూడు, నాలుగు స్థానాల్లో వచ్చిన వారు కాంస్య పోరు కోసం పోటీ పడతారు. ఇందులో భాగంగా ఈ నెల 30న మనూ జోడీ సౌత్ కొరియా ద్వయంతో పోటీ పడనుంది. అయితే ఇదే విభాగంలో మరో భారత్ జోడీ రిథమ్-అర్జున్ చీమా మాత్రం పదో స్థానానికి పరిమితమైంది.

**రమితకు నిరాశ**

మరోవైపు 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మహిళల విభాగంలో పాల్గొన్న భారత్ షూటర్ రమిత జిందాల్‌కు నిరాశ తప్ప లేదు. సోమవారం జరిగిన ఫైనల్ ఈవెంట్‌లో ఆమె ఏడో స్థానానికి పరిమితమై పతకాన్ని కోల్పోయింది.

**బ్యాడ్మింటన్‌లో అశ్వనీ జోడీ ఓటమి**

ఇక బ్యాడ్మింటన్ మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-తనీశా జోడీ కూడా ఓటమి పాలైంది. గ్రూప్ దశలో జపాన్ ద్వయం చేతిలో వరుస గేములు కోల్పోయి ఈ విభాగం నుండి పతకాల పోటీ నుండి నిష్క్రమించింది.

**షూటింగ్‌లో అర్జున్ చేతిలో తృటిలో పతకం మిస్**

పారిస్ ఒలింపిక్స్ షూటింగ్‌లో భారత్‌కు తృటిలో మరో పతకం చేజారింది. పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్స్‌లో భారత్ షూటర్ అర్జున్ బాబుటా నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో పతకానికి 1.1 పాయింట్ దూరంలో అర్జున్ నిలిచిపోయాడు. ఓ దశలో గోల్డ్‌మెడల్ రేసులో ఉన్న అర్జున్ ఒత్తిడిలో తప్పిదాలు చేస్తూ 208.4 పాయింట్లతో నాలుగో స్థానానికి పడిపోయాడు. క్రొయేషియా షూటర్ మిరాన్ మారిసిచ్ 209.3 పాయింట్లతో మూడో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు.

**టెన్నిస్‌లో నిరాశ పరచిన బోపన్న జోడీ**

ఒలింపిక్స్‌లో టెన్నిస్ విభాగంలో భారత్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. పురుషుల డబుల్స్‌లో రోహన్ బోపన్న, శ్రీరామ్ బాలజీ జోడీ మొదటి రౌండ్‌లోనే ఇంటి ముఖం పట్టింది. సోమవారం జరిగిన తొలి రౌండ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన గేల్ మోన్‌ఫిల్స్, ఎడ్వర్డ్ రోజర్-వాసెలిన్ జోడీ చేతిలో 7-5, 6-2 తేడాతో బోపన్న-శ్రీరామ్ జంట ఓటమి పాలైంది. టెన్నిస్ మెన్స్ సింగిల్స్‌లో సుమిత్ నాగల్ తొలి రౌండ్‌లో నిష్క్రమించడంతో అందరి ఆశలు రోహన్ బోపన్న, శ్రీరామ్‌లపై ఉండేవి. ఇప్పుడు వీరిద్దరూ కూడా వరుస సెట్లలో ఓడిపోయి నిరాశపరిచారు. తొలి సెట్‌లో ఫ్రెంచ్ జోడీకి బోపన్న, బాలాజీ గట్టి పోటీని అందించగా, రెండో సెట్‌లో భారత్ జోడీ ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది.

# హాకీ థ్రిలర్

## అర్జెంటీనాతో మ్యాచ్ డ్రా




**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో హాకీలో థ్రిలర్ చోటు చేసుకుంది. సోమవారం అర్జెంటీనాతో జరిగిన మ్యాచ్‌లో 58వ నిముషంలో కెప్టెన్ హన్మన్‌ప్రీత్ సింగ్ గోల్ చేయడంతో ఇండియా డ్రా చేసుకుంది. చివరి వరకూ వెనుకబడి ఉన్న భారత్‌కు కెప్టెన్ తన గోల్‌తో ఆశను రేపాడు. ఆఖరి నిముషంలో ఇండియా స్కోర్ చేయడంతో 1-1 తేడాతో మ్యాచ్‌డ్రా అయింది. పూల్ బీ హాకీ మ్యాచ్‌లో లాస్ట్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి ఇండియా ముందు భారీ ఆశలు ఉంచాడు. మరో రెండు నిముషాల్లో ఆట ముగుస్తుందన్న సమయంలో ఈ అద్భుతం చోటు చేసుకుంది. ఆరంభంలో అర్జెంటీనా తరపున 22వ నిముషంలో లుకాజ్ మార్టినేజ్ గోల్ చేశాడు. మొదటి నుండి రెండు జట్లు తీవ్రంగా గోల్ కోసం పోటీ పడ్డాయి.కానీ ఒదశలో ఇండియావెనుకంజలో ఉండగా, అర్జెంటీనా దూకుడుగా ఆడింది. ఇండియాకు పెనాల్టీ కార్నర్‌లు వస్తున్నా వాటిని గోల్స్‌గా మలచలేకపోయింది, ఇక ఆట 5 నిముషాల్లో ముగుస్తుందన్న సమయంలో ఇండియా గోల్ కీపర్ శ్రీజేశ్ కూడా రంగంలోకి దిగాడు. కాగా ఈ నెల 27వ తేదీన జరిగిన ఓపెనింగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై ఇండియా విజయం సాధించిన విషయం తెలిసిందే. తాజాగా సోమవారం జరిగిన మ్యాచ్ డ్రా అయిన తర్వాత మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా, బెల్జియంతో ఇండియా ఆడనుంది.

**బ్యాడ్మింటన్‌లో క్వార్టర్స్‌కు సాత్విక్-చిరాగ్ జోడీ**

ఒలింపిక్స్‌లో భారత్ బ్యాడ్మింటన్ స్టార్ జోడీ సాత్విక్‌సాయిరాజ్-చిరాగ్ శెట్టి అదరగొట్టారు. పురుషుల డబుల్స్ క్వార్టర్స్‌లో ఈ జంట అడుగు పెట్టింది. తద్వారా ఓ అరుదైన ఘనతను ఈ స్టార్ జోడీ తమ పేరిట లిఖించుకున్నారు. ఇండోనేషియాకు చెందిన అల్ఫియన్-ఫజార్ చేతిలో 21-13, 21-10 తేడాతో ఫ్రెంచ్ ద్వయం లాబర్-కోర్వీ ఓడిపోవడంతో సాత్విక్-చిరాగ్ క్వార్టర్స్ బెర్త్ ఖరారైంది. కాగా సోమవారం నాటి రెండో మ్యాచ్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ జర్మనీ జంట మార్విన్ సీడెల్-మార్క్ లామ్స్‌ఫస్‌తో తలపడాల్సి ఉంది. అయితే మార్క్ మోకాలి గాయం కారణంగా ఈ జర్మనీ ద్వయం పోటీ నుండి తప్పుకుంది. ఈ నేపథ్యంలో మ్యాచ్‌ను రద్దు చేశారు. ఈ క్రమంలో క్వార్టర్ ఫైనల్‌కు భారత్ జోడీ చేరాలంటే ఈ నెల 30వ తేదీన ఇండోనేషియా జంటపై తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**దూసుకుపోతున్న లక్ష్యసేన్**

ఒలింపిక్స్‌లో బ్యాడ్మింటన్ స్టార్ లక్ష్యసేన్ దూసుకుపోతున్నాడు. వరుసగా సోమవారం రెండో గ్రూపు స్టేజి మ్యాచ్‌లో విజయం సాధించాడు. బెల్జియంకు చెందని జూలియన్ కరాగీని వరుస గేమ్‌లలో ఓడించాడు. తొలిసారి ఒలింపిక్స్‌లో ఆడుతున్న లక్ష్యసేన్ గ్రూప్ ఎల్ మ్యాచ్‌లో కరాగీపై గెలుపొందాడు. తొలి సెట్‌లో ప్రత్యర్థి నుండి గట్టి పోటీ ఎదురైంది. ఆఖరిలో పుంజుకున్న లక్ష్య 21-19తో తొలి సెట్‌ను సొంతం చేసుకున్నాడు. అనంతరం రెండో సెట్‌ను 21-14 తేడాతో అలవోకగా సేన్ కైవలం చేసుకున్నాడు. తన తర్వాత మ్యాచ్‌లో జోనాథన్ క్రిస్టీతో తలపడనున్నాడు.


# ఇపిఎఫ్ఒ-టాటా మోటార్స్ వార్..ఢిల్లీ హైకోర్టులో విచారణ

**న్యూఢిల్లీ, జులై 29:** ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ తన ఉద్యోగుల భవిష్య నిధిని ఇపిఎఫ్‌ఒకు బదిలీ చేసే అంశంపై చట్టపరమైన వివాదంలో చిక్కుకుంది. గతంలో కంపెనీ చెల్లించిన ఇపిఎఫ్ఒ పెన్షన్ ఫండ్‌ను తిరిగి సంస్థ అకౌంట్‌లో జమ చేయాలని కోరుతుంది. అయితే సంస్థలోని ఉద్యోగులు, కంపెనీ ఆర్థికస్థితికి సంబంధించి వివరణాత్మక డాక్యుమెంటేషన్ సమర్పించాలని ఇపిఎఫ్ఒ తెలిపింది. దీనిపై ఇరు సంస్థలు కోర్టును ఆశ్రయించాయి. ఢిల్లీ హైకోర్టులో ఆగస్టు 8న విచారణ జరగనుంది. టాటా మోటార్స్ 2019-20, 2020-21, 2021-22 వరుసగా మూడు సంవత్సరాలు నష్టాలను చవిచూసింది. దాంతో యాక్చురియల్ వాల్యుయేషన్ (ఆస్తులు, ఖర్చులను పోల్చి చూసే విశ్లేషణ పత్రం) ద్వారా పెన్షన్ ఫండ్ చెల్లింపులను రద్దు చేయాలని కోరింది. 2019లో కంపెనీ మినహాయింపు పొందిన పెన్షన్ ఫండ్‌ను సరెండర్ చేయడానికి ఇపిఎఫ్ఒకు దరఖాస్తు చేసింది. భవిష్యనిధికి సంబంధించిన కార్పస్ బదిలీకి ఇపిఎఫ్ఒ అంగీకరించింది. కానీ అధికారులు పెన్షన్ స్కీమ్ వివరాలను కోరుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఉద్యోగుల పెన్షన్ కార్పస్‌కు సంబంధించిన పత్రాలు, రికార్డులు, ఇతర సమాచారాన్ని అందించాలని ఇపిఎఫ్ఒ కోరుతోంది. గతంలో కంపెనీ సమర్పించిన నగదు బదిలీని అనుమతించడానికి అనవరమయ్యే నిర్దిష్ట ఖాతాల సమాచారం. అస్పష్టంగా ఉందని పేర్కొంది. ఈ అంశం ఆగస్టు 8న ఢిల్లీ హైకోర్టులో విచారణకు రానుంది.



# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం సరికొత్త రికార్డులకు చేరి చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. బ్యాంకింగ్, ఎల్‌అండ్‌టి షేర్ల అండతో ఉదయం దూసుకెళ్లిన సూచీలు, ఇంట్రాడేలో సరికొత్త జీవనకాల గరిష్టాలను నమోదు చేశాయి. సెన్సెక్స్ 81,908 పాయింట్ల వద్ద, నిఫ్టీ 24,999.75 పాయింట్ల వద్ద ఆల్‌టైమ్ గరిష్టాలకు చేరాయి. గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీరణకు దిగడంతో చివరికి సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 81,679 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,135.91-81,908.43 పాయింట్ల మధ్య కదలాడింది. అంటే ఓ దశలో 600 పాయింట్ల మేర లాభపడింది. చివరికి 23.12 పాయింట్లు పెరిగి 81,355.84 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 1.25 పాయింట్లు పెరిగఇవ 24,836.10 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.74గా ఉంది. ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్ కంపెనీ, భారతీ ఎయిర్‌టెల్, ఐటిసి, టెక్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 81.26 డాలర్లు, బంగారం ఔన్సు 2391 డాలర్లు చొప్పున ట్రేడవుతున్నాయి.




# హెచ్‌డిఎఫ్‌సి కొత్త క్రెడిట్ కార్డ్ రూల్స్..



**ముంబై, జులై 29:** మధ్యతరగతి బడ్జెట్‌పై ప్రభావం చూపే కొన్ని ఆర్థికపరమైన మార్పులు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఎల్‌పిజి సిలిండర్ ధర, క్రెడిట్ కార్డు రూల్స్ వంటివి అందులో ఉన్నాయి. ప్రైవేట్ రంగానికి చెందిన హెచ్‌డిఎఫ్‌సి క్రెడిట్ కార్డు నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. ఇకపై క్రెడ్, చెక్, మోబిక్విక్, ఫ్రీఛార్జ్ వంటి వేదికల ద్వారా అద్దె చెల్లిస్తే ఒకశాతం ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. రూ.15వేలు పైబడి చేసే ఫ్యూయర్ చెల్లింపులకూ ఒక శాతం చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. హెచ్‌డిఎఫ్‌సి టాటా న్యూ ఇన్ఫినిటీ, టాటా న్యూ ప్లస్ క్రెడిట్ కార్డు హోల్డర్లు ఇకపై టాటా న్యూ యుపిఐ ఐడీతో చేసే లావాదేవీలపై 1.5శాతం కాయిన్లను అందుకుంటారు. ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధరలను ప్రతినెలా ఒకటో తేదీన సవరిస్తూ ఉంటారు. గత నెల 19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించారు. అంతర్జాతీయంగా ధరలు తక్కువగా ఉండడంతో మరోసారి తగ్గే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. గూగుల్ మ్యాప్స్ ఫీజు 70శాతం మేర తగ్గించింది. ఈ తగ్గింపు డెవలపర్లకు ప్రయోజనకరంగా ఉంటుంది. సాధారణ పౌరులకు ఈ తగ్గింపు వల్ల ప్రయోజనమేమీ ఉండదు. డాలర్ స్థానంలో రూపాయిలతో చెల్లించే విధానాన్నీ ఆగస్టు 1 నుంచి అమలు చేయబోతోంది. దేశీయంగా ఓలా సంస్థ మ్యాప్స్‌ను ఆవిష్కరించిన వేళ ఈ తగ్గింపు చేపట్టడం విశేషం.

# తయారీ కేంద్రంగా భారత్!

**న్యూఢిల్లీ, జులై 29:** వారానికి 72గంటల పని గురించి చెబుతూ సోషల్ మీడియాలో హాట్ టాఫిక్‌గా నిలిచిన ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. చైనాను భారత్ అధిగమిస్తుందని పలువురు నిపుణులు చెబుతుంటే, తయారీ రంగంలో ఇండియా చైనాని దాటాలంటే అనేక సవాళ్లను ఎదుర్కోవాలని 'ఇఎల్‌సిఐఎ టెక్ సమ్మిట్ 2024'లో పేర్కొన్నారు. ఇండియా సామర్థ్యం మీద సందేహంగా ఉంది. ఇప్పటికే చైనా ప్రపంచ కర్మాగారంగా మారింది. ఇతరదేశాల్లోని సూపర్ మార్కెట్లు, హోమ్ డిపోలలోని దాదాపు 90 శాతం వస్తువులు చైనాలో తయారైనవే ఉన్నాయి. అవన్నీ భారత్ జిడిపికి ఆరు రెట్లు. కాబట్టి ఈ సమయంలో మన దేశం చైనాను అధిగమిస్తుందని చెప్పడమే సాహసమనే చెప్పాలిఅని నారాయణ మూర్తి అన్నారు. ఐటి రంగ ఎగుమతుల్లో భారత్ వృద్ధి సాధిస్తుండగా, తయారీ రంగం మాత్రం దేశీయ సహకారం, ప్రభుత్వ మద్దతు వంటి వాటి మీద ఆధారపడి ఉంది. కాబట్టి ఇక్కడ లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రభుత్వాల పాత్ర చాలా కీలకమని నారాయణ మూర్తి అన్నారు. ఇది మెరుగుపడాలంటే ప్రభుత్వం, పరిశ్రమల మధ్య సమాచారం లోపాలను తగ్గించాలని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యాపార వేత్తలు మార్కెట్ పరిస్థితులను మెరుగ్గా అంచనా వేయాలి.



# అదానీ విల్మార్ నికర లాభం రూ.323కోట్లు

**ముంబై, జులై 29:** అదానీ గ్రూప్ ఎఫ్‌ఎంసిజి కంపెనీ అయిన అదానీ విల్మార్ తన మొదటి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. దీంతో కంపెనీ కార్పొరేట్ ఫలితాలు ఇన్వెస్టర్లలో కొత్త జోష్ నింపాయి. ఎఫ్‌ఎంసిజి రంగంలో వ్యాపారం నిర్వహిస్తున్న అదానీ విల్మార్ తన ఫలితాలతో అందరికీన అబ్బురపరిచింది. జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో ఏకంగా 323 కోట్ల భారీ లాభాన్ని నమోదు చేసింది. అయితే గత యేడాది ఇదే కాలానికి కంపెనీ రూ.38.44 కోట్ల నష్టాన్ని నివేదించిన విషయం విదితమే. వాస్తవానికి అదానీ గ్రూప్ ఈ వ్యాపారాన్ని జాయింట్ వెంచర్ రూపంలో నిర్వహిస్తోంది. ఇది అదానీ ఎంటర్‌ప్రైజెస్, విల్మార్ ఇంటర్నేషనల్ మధ్య కొనసాగుతున్న జాయింట్ వ్యాపారం. దేశంలో అదానీ గ్రూప్ కంపెనీ వంటనూనె విక్రయాలను అదానీ విల్మార్ పేరు కింద నిర్వహిస్తోంది. ఈ బ్రాండ్ కింద సన్‌ఫ్లవర్ ఆయిల్, సోయాబీన్ నూనె, ఆవాల నూనెను మార్కెట్లో విక్రయిస్తోంది. ప్రస్తుతం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.13,750.04 కోట్లుగా నిలిచింది. ఇది గత యేడాది ఇదే సమయంలో రూ.12,378.83 కోట్లుగా ఉన్నాయి. కంపెనీ ఎడిబుల్ ఆయిల్ ధరల్లో స్థిరత్వం కారణంగా ఎబిటా అత్యధికంగా యేడాదికి 375 శాతం పెరిగి రూ.619 కోట్లుగా నమోదైంది. ఇక అమ్మకాల విషయానికి వస్తే అదానీవిల్మార్ వంటనూనెల విక్రయం యేడాది ప్రాతిపదికన 12శాతం బలమైన వాల్యూమ్ వృద్ధిని నమోదు చేసింది. జూన్ త్రైమాసికంలో ఒక మిలియన్ మెట్రిక్ టన్నుల వంటనూనె విక్రయాలను అధిగమించింది. ఆహార అండ్ ఎఫ్‌ఎంసిజి విక్రయాలు రూ.1500 కోట్లను దాటాయి. కంపెనీ సానుకూల ఆర్థిక ఫలితాలను ప్రకటించడంతో ఇంట్రాడేలో అదానీవిల్మార్ కంపెనీషేర్ల ధర ఎన్‌ఎస్‌ఇలో 5.95శాతం పెరిగిరూ.344.45 వద్ద కొనసాగుతోంది. ఇదే క్రమంలో అదానీకి చెందిన అదానీ టోటర్ గ్యాస్, ఎసిసి సిమెంట్స్ షేర్లు కూడా ఫలితాలకు ముందు లాభాల్లో ట్రేడింగ్ కొనసాగించాయి.




# వాణిజ్యం

## ఆర్‌ఎన్‌ఎఫ్ఐ సర్వీసెస్ లిస్టింగ్ భేష్

**ముంబై, జులై 29:** ఆర్‌ఎన్‌ఎఫ్ఐ సర్వీసెస్ కంపెనీ షేర్లు 90శాతం ప్రీమియంతో సోమవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చాయి. ఎస్‌ఎమ్ఇ కేటగిరీలో వచ్చిన కంపెనీ ఐపిఒ ఏకంగా రూ.199.50 ధర వద్ద లిస్టింగ్ చేయబడింది. గ్రేమార్కెట్లో ప్రీమియం ధరకు అనుగుణంగా బలమైన అరంగేట్రం జరపడంతో బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లు సంతోషంలో ఉన్నారు. ఈ క్రమంలో వాస్తవ గరిష్ట ధర బ్యాండ్ ఇష్యూ ధరను గమనిస్తే రూ.105గా ఉంది. ఆర్‌ఎన్‌ఎఫ్ఐ సర్వీసెస్ లిమిటెడ్ ఐపిఒ ఇష్యూ రిటైల్ ఇన్వెస్టర్ల కోసం జులై 22న ప్రారంభమై జులై 24 బెట్టింగ్ వేసేందుకు అందుబాటులో ఉంది. కంపెనీ షేర్లు బిఎస్ఇ ఎన్‌ఎమ్ఇ కేటగిరీలో సోమవారం పేలుటు లిస్టింగ్ తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగారు. దీంతో షేర్లు ప్రాఫిట్ బుకింగ్ వల్ల 5శాతం లోయర్ సర్క్యూట్‌కు చేరాయి. ఈ క్రమంలో కొద్దిసేపటికే షేర్ ధర తగ్గి రూ.189.55 వద్దకు పడిపోయింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.70.81 కోట్లను మార్కెట్ నుంచి విజయవంతంగా సమీకరించింది. ఈ క్రమంలో లాట్ పరిమాణాన్ని 1200 షేర్లుగా నిర్ణయించగా ఇన్వెస్టర్లు ఇందులో పాల్గొనేందుకు కనీసం రూ.1,26,000 పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. కంపెనీ ఐపిఒ 221.49 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ విభాగం 142.62 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత విభాగంలో 140.66 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఈ క్రమంలో పెద్ద యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.20.03 కోట్లను సమీకరించింది. 2015లో స్థాపించబడిన కంపెనీ ఫైనాన్షియల్ టెక్నాలజీ వ్యాపారంలో ఉంది. భారతదేశం అంతటా బ్యాంకింగ్, డిజిటల్ అండ్ గవర్నమెంట్-టు-సిటిజన్(జిఇసి) సేవలను అందించడంపై దృష్టిపెడుతుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.